సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 7 ఫిబ్రవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 107
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.దశమి రా.11.09, రోహిణి రా.8.36, వర్జ్యం మ.1.01 నుంచి 2.32 వరకు తిరిగి రా.1.57 నుంచి 3.29 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి మ.12.37 నుంచి 1.22 వరకు

## మా విధానాలలో స్ఫూర్తి
# నేషన్ ఫస్ట్

### కాంగ్రెస్ ది ఫ్యామిలీ ఫస్ట్ విధానం

- కాంగ్రెస్ ది ఫ్యామిలీ ఫస్ట్ విధానం
- ప్రజల మధ్య చిచ్చు పెట్టే లా కాంగ్రెస్ ప్రయత్నం
- రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై మాట్లాడిన ప్రధాని మోడీ
- సబ్కా సాథ్, సబ్కా వికాస్ గురించి కాంగ్రెస్ అర్థం చేసుకోలేదని ఎద్దేవా
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటుతనాన్ని తొలగించాలన్న అంబేద్కర్
- గత ప్రభుత్వాలు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదని విమర్శలు
- స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం జరుగుతోంది



6లో

## ఏజెంట్లు, అక్రమ వలసదారుల లెక్కలు తేలుస్తాం

- బహిష్కరణ ప్రక్రియ కొత్తదేమీ కాదని కేంద్రం విస్పష్ట ప్రకటన
- అధికారిక పత్రాలు, వీసాలు.. లేకుండా అసలు వాళ్లు అమెరికాకు ఎలా వెళ్లారని ఆరా
- లోక్ సభలో విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ వెల్లడి



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- ఆర్థిక మానిటరీ పాలసీ నిర్ణయాలు వెలువడనున్న క్రమంలో ఇన్వెస్టర్ల అప్రమత్తత
- 213 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 92 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## బీసీ కులగణన సర్వే
# చారిత్రాత్మకం




- కాంగ్రెస్ హైకమాండుకు మంత్రి కొండా సురేఖ లేఖ
- సీఎం, పీసీసీ చీఫ్ నేతృత్వంలో సర్వే విజయవంతం
- జాతీయ నేతల సహకారం మరువలేనిదని సురేఖ వ్యాఖ్యలు

వివరాలు-3లో

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు
# 34%

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కేపాసిటీ బిల్డింగ్ 2025కు ఆమోదం తెలపగా.. పట్టాదార్ పాస్ పుస్తకం చట్ట సవరణకు ప్రతిపాదనపై కేబినెట్ లో చర్చ కొనసాగింది. గాజువాక రెవెన్యూ పరిధిలో భూములు, నిర్మాణాల క్రమబద్దీ కరణపై కేబినెట్ ప్రతిపాదన చేసింది.

- ఏపీ సీఆర్డీఏ టెండర్లపై నిబంధనల సవరణ
- తిరుపతి జిల్లాలోని చెన్నై బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ నిర్వాసితులకు నష్టపరిహారం
- పోలవరం నిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం చెల్లింపు
- ఏపీ కేబినెట్ నిర్ణయాలు



2లో

## ఈసారి విభిన్నంగా పరీక్షా పే చర్చ

- సరికొత్త ఐడియా చేసిన ప్రధాని మోడీ
- త్వరలో ఎగ్జామ్స్ ఉండటంతో వినూత్నంగా నిర్వహించాలని యోచన
- ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొననున్న అతిథులు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హస్తినకు రేవంత్



3లో

- సోనియా, ఖర్గేలతో సమావేశం
- మంత్రివర్గ విస్తరణపై చర్చ
- కుల గణన, ఎస్.సి. వర్గీకరణపై వివరణ
- పలువురు కేంద్ర మంత్రులతో భేటీ
- రాష్ట్రానికి రావాలసిన నిధులపై చర్చకు ఛాన్స్

## బిఆర్ఎస్ చేయలేనిది మేము
# చేసి చూపించాం

- ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతల విమర్శలు
- ప్రతి దానిపై తప్పుడు ప్రచారం : మంత్రి సీతక్క

తెలంగాణ రాజకీ యాలు క్రమంగా వేడె క్కుతున్నాయి. ఈ క్రమం లోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అన వసరమని అన్నారు. కాం గ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, %బాజ% వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు.



3లో

## పర్యాటకంతో
# అభివృద్ధి పథం

- రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పర్యాటక శాఖ అధికారులకు రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దిశా నిర్దేశం
- క్లియరెన్స్‌లో అగ్ర స్థానం రావడం శాఖ పనితీరుకు నిదర్శనమని అధికారులను అభినందించిన మంత్రి



7లో

## అంతా ఇంతే!




అందుకే 11 సీట్లు వచ్చాయి సార్

## రాష్ట్ర మంత్రులకు
# ర్యాంకులు



2లో

- చంద్రబాబు, పవన్, లోకేష్‌ను క్రాస్ చేసిన ఫరూఖ్
- ఎనిమిదో స్థానంలో నారా లోకేష్, పదో స్థానంలో పవన్ కల్యాణ్
- మంత్రి వర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి?
- సమీక్షలతో పాటు, ఫైళ్ల క్లియరెన్స్ విషయంలోనూ చొరవ చూపాలని సూచన

## బీసీ గణనపై నిరసనల
# వెల్లువ




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ గణన పై నిరసనలు వెలుగుతున్నాయి. బీసీల జనాభా తగ్గించి ఓసిల జనాభా పెంచి చూపించారని బీసీ సంఘాలు, మేధావులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేలో 61 శాతం తేలగా పదేళ్ల తర్వాత. 46.3 శాతమే చూపడం ఏమిటి అని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

- బీసీ గణన సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి
- బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు ఉండరు
- బస్సు యాత్ర నిర్వహిస్తాం బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్
- బీసీలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించబోం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

వివరాలు-6లో

## రాష్ట్రాలపై యుజిసి
# అతిక్రమణలు

- పాలనా అనుభవం ఉన్న వారికి అవకాశం ఇస్తే మెరుగైన ఫలితాలు
- ఒత్తిడి నివారించడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికేనా కొత్త సవరణలు
- రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తిగా పక్కన పెట్టేయటం రాజ్యాంగ విరుద్ధమన్న పలువురు సీఎంలు
- సవరణలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం, అధికారాల అతిక్రమణలని ఆగ్రహం

యునివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తాజాగా ఉపకులపతుల(వైస్ ఛాన్సలర్స్ ) నియామకానికి సంబంధించిన నిబంధనలను సవరించింది . ఇంతకుముందు ఉన్న 2010 నిబంధనల ప్రకారం ప్రొఫెసర్ గా పది సంవత్సరాలు అనుభవం ఉన్న విద్యావేత్తలు మాత్రమే ఈ పదవికి అర్హులు. కానీ, ఇప్పుడు తీసుకువచ్చిన సవరణ ఇతర రంగాల్లో పది సంవత్సరాలు అనుభవం ఉన్న వారిని కూడా ఈ వీసిగా నియమించే అధికారం ఉంది.




6లో



# మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**ముస్లిం మైనారిటీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభలో మంత్రి గొట్టిపాటి**

అమరావతి : ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ తో కలిసి మంత్రి గొట్టిపాటి గురువారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లిం, మైనారిటీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ ద్వంద విధానాలతో మైనారిటీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యను అయినా పరిష్కరించడానికి ఎల్ల వేళలా తాను సిద్ధంగా ఉంటానని అసోసియేషన్ ఉద్యోగులకు మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాలతో పాటు వివిధ రకాల సమస్యలను కొందరు అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి... వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి గొట్టిపాటితో పాటు మరో మంత్రి ఫరూక్ ను ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో

# బీసీలకు 34 శాతం

- ఏపీ సీఆర్డీఏ టెండర్లపై నిబంధనల సవరణ
- తిరుపతి జిల్లాలోని చెన్నై బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ నిర్వాసితులకు నష్టపరిహారం
- పోలవరం నిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం చెల్లింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కేపాసిటీ బిల్డింగ్ 2025కు ఆమోదం తెలపగా.. పట్టాదార్ పాస్ పుస్తకం చట్ట సవరణకు ప్రతిపాదనపై కేబినెట్ లో చర్చ కొనసాగింది. గాజువాక రెవెన్యూ పరిధిలో భూములు, నిర్మాణాల క్రమబద్ధీ కరణపై కేబినెట్ ప్రతిపాదన చేసింది. వెలగపూడిలో సిఎం క్యాంప్ కార్యాలయంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ లో పలు నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు.. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకోవడంతో పాటు అందులో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదనపై కేబినెట్ లో ప్రధానంగా చర్చ జరిగింది. అలాగే, ప్రాజెక్టులు మినహా ఏపీ సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపు కోసం నిబంధనల సవరణకు ఏపీ కేబినెట్ ప్రతిపాదన చేసింది. దీంతో పాటు టీటీడీలోని పోటులో పని చేసే వర్కర్లను సూపర్ వైజర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ మంత్రివర్గంలో చర్చ జరిగింది. వీరిని సీనియర్ అసిస్టెంట్ కేడర్కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనలు చేశారు. ఇక, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో డాక్యు మెంట్ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదనపై ఏపీ కేబినెట్ చర్చించింది. ఇక, తిరుపతి జిల్లాలోని చెన్నై %-% బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారంగా ఎకరానికి 8 లక్షల రూపాయల చొప్పున ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ లో ప్రతిపాదనలు చేసింది. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామం, కోట మండలంలోని కొత్తపట్నం గ్రామ పరిధిలో పరిహారం పెంపు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, భారత్ లో తయారైన విదేశీ మద్యం, బీర్, ఎఫ్ఎల్ స్పిరిట్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణకు ప్రతిపాదన చేసింది ఏపీ కేబినెట్.

**సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక విధానంలో మార్పులు**

ఎమ్ఎస్ఎఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇండస్ట్రీలిస్టులకు అనేక ప్రోత్సహకాలు ఇచ్చారు. అయితే ఈసారి దాంట్లో స్వల్ప మార్పులు చేస్తూ కేబినెట్ ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రా మికవేత్తలను ప్రోత్సహించేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. పోలవరం నిర్వాసితులకు సంబం ధించి గత టీడీపీ ప్రభుత్వంలో, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రెండు సార్లు నగుదును రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఓ వైపు పోలవరం నిర్మాణం జరుగుతుండగానే.. మరోవైపు పోలవరం నిర్వాసితులకు రిహబిలిటేషన్ చేసే విధంగా కేబినెట్‌లో చర్చించారు. సాధ్యమైనంత త్వరగా అక్కడి నిర్వాశితులకు నష్టపరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది.

**పవన్‌కు అస్వస్థత**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు అస్వస్థత కారణంగా నేటి కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారు.. ఇదే విషయాన్ని ముందుగానే సమాచారాన్ని అందించారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల

# దరఖాస్తు గడువు పెంపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కావు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు**

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్వివి, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో అమ్మ రాజశేఖర్




విశాఖ: నగరంలోని అన్న క్యాంటీన్‌లో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. డ్యాన్స్ మాస్టర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్, జబర్దస్త్ నటుడు ముక్కు అవినాష్, తల చిత్రం ద్వారా హీరోగా పరిచయం కానున్న రాగిణి రాజ్, చిత్ర బృందం సభ్యులు అన్న క్యాంటీన్‌లో భోజనం చేశారు. గురువారం మధ్యాహ్నం స్థానికులతో పాటు క్యూలో నిల్చుని భోజనం చేసిన వీరంతా అక్కడే కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ.. విశాఖ వాసులతో కలిసి అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం తాను జీవితంలో మర్చిపోలేనన్నారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని నటుడు రాగిణి రాజ్ అన్నారు.

## ఏపీ క్రీడాకారులుకు ప్రోత్సాహకాలు

అమరావతి : రాష్ట్ర క్రీడాకారుల్కు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. క్రీడా శాఖ మంత్రి రాంపప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ ర్వినాయుడు విజ్ఞప్తితో క్రీడాకారుల్కు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. గత వైఎస్సార్సీపీ హయాంలో 11.68 కోట్ల రూపాయలు క్రీడా ప్రోత్సహకాలు పెండింగ్‌లో పెట్టడంతో 224 మంది క్రీడాకారులు ఇబ్బంది పడ్డారని రవినాయుడు తెలిపారు. క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రవినాయుడు ఇటీవల సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

# రాష్ట్ర మంత్రులకు ర్యాంకులు

- చంద్రబాబు, పవన్, లోకేష్‌ను క్రాస్ చేసిన ఫరూఖ్
- ఎనిమిదో స్థానంలో నారా లోకేష్, పదో స్థానంలో పవన్ కల్యాణ్
- మంత్రి వర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి?
- సమీక్షలతో పాటు, ఫైళ్ల క్లియరెన్స్ విషయంలోనూ చొరవ చూపాలని సూచన



అమరావతి : ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టడంతో ఎవరైనా ఏపీ సీఎం చంద్రబాబు తరువాతే అంటారు రాజకీయ విశ్లేషకులు. అలా ఎందుకు అంటారో.. చెప్పేందుకు గురువారం ఒక సందర్భం వచ్చేసింది. ఏపీ కేబినెట్ సమావేశం గురువారం జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ఎన్నో కీలక నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. అయితే ఇక్కడే మంత్రుల పనితీరును కూడ సమీక్షించి ర్యాంక్స్ కేటాయించారట సీఎం చంద్రబాబు. ఏపీ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సీఎం చంద్రబాబు పలు అంశాలను లేవనెత్తి సుదీర్ఘంగా చర్చించారు. అయితే ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. వైరల్ ఫీవర్ కారణంగా పవన్ సమావేశానికి గైర్హాజరు అవుతున్నట్లు నిన్ననే డిప్యూటీ సీఎం కార్యాలయం ప్రకటించింది. మిగిలిన మంత్రులందరూ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రుల పనితీరు గురించి సీఎం చంద్రబాబు సమీక్షించారు. ప్రధానంగా ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రుల పనితీరు ఏ విధంగా ఉందో చంద్రబాబు వివరించారు. మంత్రుల పనితీరును ప్రకటించిన చంద్రబాబు.. ఉన్నది ఉన్నట్లుగా కుండబద్దలు కొట్టారని చెప్పవచ్చు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో తాను ఆరో స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే పాఠశాల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎనిమిదో స్థానంలో, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ అటవీ శాఖ మంత్రి హోదా లో గల పవన్ కళ్యాణ్ పదో స్థానంలో ఉన్నట్లు చంద్రబాబు ప్రకటించారు. మొత్తం కేబినెట్ లో ఫైళ్ల క్లియరెన్స్ కు సంబంధించి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మహమ్మద్ ఫరూఖ్ మొదటి స్థానంలో ఉండగా, చివరి స్థానంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ ను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఓవైపు శాఖల సమీక్షలతో పాటు, ఫైళ్ల క్లియరెన్స్ విషయంలోనూ మంత్రులు తగిన చొరవ చూపాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం వచ్చే మూడు నెలలపాటు మంత్రులు ప్రజల్లోనే ఉండాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సీఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్న జిల్లాలలో ఆయా జిల్లాల మంత్రులు బాధ్యతగా పనిచేయాలని చంద్రబాబు అన్నారు.

# అమరావతి టెండర్ ప్రక్రియ ఈసీ ఓకే

- నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకి
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఏపీ సీఆర్డీఏ లేఖ
- సీఆర్డీఏ లేఖకు కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం
- కానీ, ఎన్నికలు పూర్తి అయ్యాక మాత్రమే టెండర్లను ఫైనలైజ్ చేయాలని స్పష్టం

అమరావతిః రాజధాని అమరావతి నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది ఏపీ సీఆర్డీఏ.. అయితే, సీఆర్డీఏ రాసిన లేఖకు కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం ఇచ్చింది.. టెండర్ ప్రక్రియకు ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించింది.. అయితే ఎన్నికలు పూర్తి అయ్యాక మాత్రమే టెండర్లను ఫైనలైజ్ చేయాలని స్పష్టం చేసింది.. కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈసీకి సీఆర్డీఏ లేఖ రాసిన విషయం విదితమే కాగా.. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తర్వాత మాత్రమే రాజధాని టెండర్లను ఫైనలైజ్ చేయాలన్న కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం ఇచ్చింది.. దీంతో రాజధాని నిర్మాణ పనులు కొన్ని రోజులు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.. ఈ నెలలోనే రాజధాని నిర్మాణ పనులు మొదలు పెట్టాలని భావించింది ఏపీ ప్రభుత్వం.. కానీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో అమరావతి రాజధాని పనులు నిలిచిపోగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మళ్లీ ఆ పనులను వేగవంతం చేసింది.. ఇప్పటికే పలు దఫాలుగా సమావేశం నిర్వహించిన.. కొన్ని పనులు చేపట్టింది.. ప్రాధాన్యతా క్రమంలో రాజధాని ప్రాంతంలో పనులు వేగవంతం చేసింది.. అయితే, రాజధాని పనులకు ఎమ్మెల్సీ కోడ్ అడ్డంకిగా మారిపోయింది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ స్థానంతో పాటు కృష్ణా గుంటూరు జిల్లాలకు సంబంధించి రెండు గ్రేడ్యుయేట్ స్థానాలకు.. విశాఖ -విజయనగరం శ్రీకాకుళం ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న పోలింగ్ జరగనుంది.. అయితే, రాజధాని పనులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారిపోవడంతో.. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది సీఆర్డీఏ. కేవలం గ్రేడ్యుయేట్ ఎన్నికలే కాబట్టి ఎన్నికల నియమావళి సడలించాలని సీఈసీని లేఖ ద్వారా కోరారు సీఆర్డీఏ అధికారులు. త్వరలోనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ రుణం మంజూరు కాబోతున్నాయి.. అయితే, పనుల ప్రాధాన్యత దృష్ట్యా ఇబ్బంది లేకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది సీఆర్డీఏ.. వివిధ జోన్ల పరిధిలో 14 వేల కోట్ల విలువైన పనులు చేపట్టాం.. ఎల్పీఎస్ లే ఔట్లలో రోడ్లు.. మంచినీటి సరఫరా.. డ్రైన్లు.. విద్యుత్ ప్లాంటేషన్.. ఇలా కొన్ని పనులు మొదలు పెట్టాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది.. ఈ నేపథ్యంలో.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారిన నేపథ్యంలో.. ఈసీకి సీఆర్డీఏ లేఖ రాయగా.. టెండర్ ప్రక్రియకు ఎలాంటి అభ్యంతరం లేదు.. కానీ, ఎన్నికలు పూర్తి అయ్యాక మాత్రమే టెండర్లను ఫైనలైజ్ చేయాలని స్పష్టం చేసింది కేంద్ర ఎన్నికల సంఘం.

# ఏపీకి 17.31 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపు

- అన్ని రాష్ట్రాల వ్యవసాయ కమీషనర్ల సమావేశంలో నిర్ణయం
- సమావేశానికి హాజరైన వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ స్థాయిలో ఖరీఫ్, 2025 పంటల జోనల్ కాన్ఫరెన్స్ అన్ని రాష్ట్రాల వ్యవసాయ కమీషనర్లతో, భారత ప్రభుత్వం తరువున జాయింట్ సెక్రటరీ (ఐ.ఎన్.ఎమ్) మరియు ఎరువుల శాఖ ఉన్నతాధికారులు వివిధ రాష్ట్రాలకు అవసరమైన ఎరువులపై సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం నందు అన్ని రాష్ట్రాలకు ఆయా రాష్ట్రాల యొక్క ఖరీఫ్ పంటల విస్తీర్ణం, పండించే పంటలు, భూసార పరిస్థితులను అనుసరించి (ఎన్.పి.కె మరియు సూక్ష్మపోషకాల లభ్య పరిస్థితులు) మరియు గత 5 సంవత్సరాల వివిధ ఎరువుల వినియోగాన్ని పరిగణలోకి తీసుకొని వివిధ రాష్ట్రాలకు రసాయనిక ఎరువులైన యూరియా, డి.ఎ.పి, ఎమ్.ఓ.పి (పోటాష్ ), ఎస్.ఎస్.పి (సూపర్ ఫాస్ఫేట్) మరియు కాంప్లెక్స్ ఎరువులను ఆయా రాష్ట్రాల కమీషనర్లతో చర్చించి ఎరువుల శాఖ, భారత ప్రభుత్వం వారి సూచనల మేరకు కేటాయించడం జరిగినది. ఈ సమావేశంలో ఎరువుల వాడకాన్ని తగ్గించే దిశగా రాష్ట్రాలు రైతులను చైతన్య పరిచి సేంద్రియ వ్యవసాయన్ని ప్రోత్సహించవలెనని మరియు సేంద్రియ ఎరువుల, నానో ఎరువులు వాడకాన్ని పెంపొందించవలెనని రాష్ట్రాలను కోరారు. 2025 సంవత్సరం ఖరీఫ్ సీజన్ కి గాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరి 15.26 లక్షల హెక్టార్లు, వేరుశనగ 4.94 లక్షల హెక్టార్లు, ప్రత్తి 5.36 లక్షల హెక్టార్లు, కంది 3.65 లక్షల హెక్టార్లు, మినుము 0.37 లక్షల హెక్టార్లు, పెసర 0.09 లక్షల హెక్టార్లు, జొన్న 0.10 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 1.46 లక్షల హెక్టార్లు, నువ్వులు 0.11 లక్షల హెక్టార్లు. రాగి 0.24 లక్షల హెక్టార్లు, మిరప 2.46 లక్షల హెక్టార్లు, కూరగాయలు 0.45 లక్షల హెక్టార్లు మరియు ఇతర వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలు కలుపుకొని మొత్తం 55.25 లక్షల హెక్టార్లుగా అంచనా వేయడమైనది. మన రాష్ట్రంలో 71 శాతం నేలలలో నత్రజని లభ్యత తక్కువగాను, 17.56 శాతం నేలలలో లభ్య భాస్వరం తక్కువగాను మరియు 13 శాతం నేలలలో పొటాష్ లభ్యత తక్కువగాను ఉన్నవి. సూక్ష్మపోషకాలైన జింక్ 38 శాతం నేలలలోను, ఐరన్ 31 శాతం నేలలలోను, బోరాన్ 21 శాతం నేలలలోను, మాంగనీస్ 13 శాతం నేలలలోను లభ్యత తక్కువగా ఉన్నవి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కింజరావు అచ్చెన్నాయుడు సలహా మరియు చొరవతో ఖరీఫ్ 2025కి రాష్ట్ర ఎరువుల అవసరాలను ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్. ఢిల్లీ రావు కేంద్ర ప్రభూత్వ అధికారులకు తెలియజేసారు. మన రాష్ట్రం యొక్క పంటల విస్తీర్ణం పోషకాల లభ్యత మరియు గత 5 సంవత్సరాల ఎరువుల వినియోగాన్ని బట్టి వ్యవసాయ శాఖ మరియు ఎరువుల శాఖ భారతదేశ ప్రభుత్వం వారు మన రాష్ట్రానికి యూరియా 6.50 లక్షల మెట్రిక్ టన్నులు. డి.ఎ.పి. 2.60 లక్షల మెట్రిక్ టన్నులు. ఎమ్.ఓ.పి. (పోటాష్ ) 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 6.30 లక్షల మెట్రిక్ టన్నులు. ఎస్.ఎస్.పి. (సూపర్ ఫాస్ఫేట్) 0.94 లక్ష మెట్రిక్ టన్నులు, ఇతర ఎరువులు 0.27 లక్షల మెట్రిక్ టన్నులు. (మొత్తం 17.31 లక్షల మెట్రిక్ టన్నులు) కేటాయించబడినదని డైరెక్టర్ వ్యవసాయ శాఖ, శ్రీ ఎస్.డిల్లీ రావు గారు తెలిపారు. నానో యూరియా మరియు నానో డి.ఎ.పి.లను యూరియా, డి.ఎ.పి ఎరువుల స్థానంలో వాడేలగా తగు చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వం రాష్ట్రానికి సూచించడమైనది. బాస్వరం ఎరువులను సూపర్ ఫాస్ఫేట్ రూపం లో వాడటం వల్ల నేలకు కావాల్సిన ఇతర పోషకాలైన గంధకం మరియు కాల్షియమ్ కూడా అందుబాటులోకి రావడమే కాకుండా నేల స్వభావము కూడా మారి మొక్కల ఎదుగుదలకు తోడ్పడుతుంది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ . ఢిల్లీ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతిపాదించిన రసాయన ఎరువులను భారత ప్రభుత్వం ఆమోదించడం చాల సంతోషంగా ఉందని, రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని యూని అదనంగా కేటాయించడం జరిగింది. అలాగే డి.ఎ.పి. కి బదులుగా అందులో ఉన్న మూలకాలు లబ్యమయ్యే ఇతర ఎరువులైన కాంప్లెక్స్ వాడటంవలన నత్రజని, బాస్పరం మరియు పొటాషియం పోషకాలు ఏకకాలంలో మొక్కకు అందించడమే కాకుండా మొక్క ఎదుగుదలకు, పంట దిగుబడి మరియు నాణ్యతకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయని అని డైరెక్టర్ తెలిపారు.

## ధరల పర్యవేక్షణపై

# మంత్రుల కమిటీ భేటీ


అమరావతి : ధరల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ ఏపీ సచివాలయంలో సమావేశమైంది.. రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణపై జరిగిన ఈ మంత్రుల కమిటీ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. ముఖ్యంగా, మార్కెట్ ధరలపై నిత్యం పర్యవేక్షణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు, మిల్లెట్ల ప్రోత్సాహం దిశగా చర్యలపై చర్చించారు.. ప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని సమీక్షించిన మంత్రులు, అధికారులు. డిసెంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 4.34 శాతం కాగా, జాతీయ సగటు 5.22 శాతం కంటే తక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు.. 154 మండల కేంద్రాల్లోని సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తోంది ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్‌లో 69 నిత్యవసర సరుకులు ధరలను పర్యవేక్షించాలని నిర్ణయం తీసుకున్నారు వీటిలో ధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, మసాలాలు ఉండనున్నాయి.. గత ఏడాదితో పోల్చితే కందిపప్పు (13%), గ్రౌండ్‌నట్ ఆయిల్ (4%), మిర్చి (27%) ధరలు తగ్గినట్టు తెలిపారు.. అయితే, మిషన్ మిల్లెట్ వంటి పథకాల ద్వారా జొన్నలు, రాగిలను ప్రోత్సహించేందుకు మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకుంది.. మిడ్-డే మీల్స్, సంక్షేమ పథకాలలో మిల్లెట్లు చేర్చడం.. అదే విధంగా మిల్లెట్ వాడకాన్ని ప్రోత్సహించడంపై చర్చ సాగింది.. రైతులకు ధరల సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు మంత్రి.. రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులు అధికంగా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరగడానికి కారణం కావడంతో ధరల అదుపుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది మంత్రుల కమిటీ.

# నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి పి-4 మోడల్

అమరావతి, ఫిబ్రవరి 6 : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి 'పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్' (పి-4) ఒక కీలకమైన సాధనమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ పేర్కొన్నారు. సచివాలయం నుంచి గురువారం సాయంత్రం ఆయన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధిని సాధించగలదని అన్నారు. పి -4 ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ, ఇది వనరుల సద్వినియోగానికి, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని, ప్రజల భాగస్వామ్యం, జవాబుదారీతనం పెంచుతుందని తెలిపారు. పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, ఇతర సామాజిక సేవలలో మెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి వంటి లక్ష్యాలను పి -4 ద్వారా సాధించవచ్చని అన్నారు.

జిల్లా కలెక్టర్లు వారి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక జిల్లా అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, వారు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి విజన్ యాక్షన్ ప్లాన్ తయారీ, అమలులో పని చేస్తారని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో నోడల్ అధికారికి సహాయంగా ఆరుగురు సభ్యుల బృందం ఉంటుందని, ఈ బృందంలో గ్రామ సచివాలయాల నుండి ఐదుగురు, స్కిల్ డెవలప్మెంట్ నుంచి ఒక యువ నిపుణుడు ఉంటారనీ చెప్పారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయా అధికారులకు తెలిపారు.

# ఎట్టకేలకు పోలీస్ స్టేషన్‌కు ఆర్జీవీ



అమరావతి : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు డెరెక్టర్ రాంగోపాల్ వర్మ మార్ఫింగ్ చేశాడని టీడీపీ మండల కార్యదర్శి రామలింగం ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి నోటీసులు పంపారు. అయి తే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్ట్ను ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇవ్వగా ఈనెల 7న విచారణకు హాజర య్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. ఎట్టకేలకు రామ్‌గోపాల్ వర్మ రేపు ఒంగోలు పోలీసుల ఎదుట హాజరుకానున్నారు. విచారణాధికారి సీఐ శ్రీకాంత్‌కు రేపు విచారణకు వస్తున్నట్లు ఆర్జీవీ సమాచారం ఇచ్చారు.

# బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం

- కాంగ్రెస్ హైకమాండుకు మంత్రి కొండా సురేఖ లేఖ
- సీఎం, పీసీసీ చీఫ్ నేతృత్వంలో సర్వే విజయవంతం
- జాతీయ నేతల సహకారం మరువలేనిది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ బిడ్డగా తాను ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆమె గురువారం కాంగ్రెసు హైకమాండు లేఖలు రాశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఎల్ఓపీ రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీలకు వేర్వేరుగా లేఖలు రాశారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణన కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని వివరించారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా శ్రమించారని చెప్పారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న మేరకు ఈ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని చిత్తశుద్ధితో, శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లకి కులాల లెక్కకు ఒక రూపం దొరికిందని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో బీసీలకు మరిన్ని ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆమె చెప్పారు.




# ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గురువారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి. రెండు రోజుల పాటు హస్తినలో ఉండనున్నారు. సీఎంతోపాటు మరి కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఢిల్లీకి వెళ్తున్నారు. ఈసారి కచ్చితంగా కేబినెట్ విస్తరణ ఖాయమనే ప్రచారం ఆ పార్టీ నేతల్లో బలంగా ఉంది. అందుకే ఈసారి ఎమ్మెల్యేలు అటు వైపు ఫోకస్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడికానున్నాయి. ఈ క్రమంలో పార్టీ హైకమాండ్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి పిలుపు వచ్చింది. గురువారం సాయంత్రం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి హస్తినకు ముఖ్యమంత్రి వెళ్ళనున్నారు. శుక్ర, శనివారాల్లో అక్కడే ఉండనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. గురువారం రాత్రికి పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొంటారు. అసెంబ్లీ తీర్మానం చేసిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై పార్టీ పెద్దలతో కలిసి చర్చించనున్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి షమీమ్ అక్తర్ కమిటీ రిపోర్టు తెలంగాణ ప్రభుత్వానికి అందజేసింది. దాన్ని ప్రభుత్వం ఆమోదించింది. దీనిపై అధిష్ఠానానికి వివరాలు వెల్లడించనున్నారు. రిపోర్టు నేపథ్యంలో ఏ విధంగా ముందుకెళ్లాలని అనేదానిపై పార్టీ పెద్దలతో చర్చించనున్నారు.

శుక్రవారం ఉదయం అగ్రనేత రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలతో సమావేశం కానున్నారు సీఎం రేవంత్. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి అధిష్టానానికి వివరించనున్నారు. వారిచ్చిన సలహాలు, సూచనల మేరకు తదుపరి అడుగులు వేయనున్నారు. అదే సమయంలో పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ, పార్టీ పదవులపై చర్చించే అవకాశమున్నట్లు గాంధీభవన్ వర్గాల మాట. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారి విస్తరణ జరగడం ఖాయమని చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి కొలిక్కి రావడం ఖాయమని అంటున్నారు. ప్రస్తుతం నేతలంతా ఢిల్లీలో ఉండడమే దీనికి కారణంగా చెబుతున్నారు.



## విద్యుత్ వినియోగంలో
# తెలంగాణ సరికొత్త రికార్డు

**గురువారం 15,752 మెగావాట్ల గరిష్ట డిమాండ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఇంకా సమ్మర్ సీజన్ మొదలుకాలేదు. కానీ అప్పుడే కరెంట్ వినియోగం భారీగా పెరిగిపోయింది. గతేడాది పీక్ సమ్మర్‌లో ఉన్న డిమాండ్ ఈసారి జనవరిలోనే కనిపించింది. దీంతో వేసవిలో విద్యుత్ వినియోగం మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు అధికారులు. అందుకు తగ్గట్టుగా ముందుస్తు ఏర్పాట్లపై ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం నమోదైంది. ఇవాళ 15,752 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో అత్యధిక విద్యుత్ వినియోగం 2024 మార్చి 8న 15,623 మెగావాట్లుగా నమోదైంది. అయితే ఈ సారి మాత్రం ఒక నెల ముందుగానే పీక్ డిమాండ్‌కు చేరడంతో సమ్మర్‌లో విద్యుత్ వినియోగం ఎలా ఉండబోతున్నదనేది ఉత్కంఠ రేపుతోంది. అయితే రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 17,000 మెగావాట్ల కంటే ఎక్కువ డిమాండ్‌ను తట్టుకునేలా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాయని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గడిచిన 13 నెలల వ్యవధిలో రూ.1,000 కోట్ల ఆదా జరిగినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటి నుంచే వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కూడా విపరీతంగా పెరుగుతుంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. తెలంగాణ విద్యుత్ సంస్థలు ఈరోజు (ఫిబ్రవరి 6) 15,752 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను చేరుకున్నాయి. గతంలో ఈ స్థాయిలో విద్యుత్ వినియోగం జరగలేదు. చివరగా గతేడాది మార్చి 8వ తేదీన తెలంగాణ విద్యుత్ సంస్థలు 15,623 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను చేరుకున్నాయి. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉండటం చూస్తే.. వేసవి ప్రారంభం నాటికి ఇది మరింతగా పెరుగుతుందని భావిస్తున్నారు. అయితే వ్యవసాయం, పరిశ్రమలు, గృహవసరాలు సహా అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం, నమ్మదగిన రీతిలో సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇక, 17,000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడిన దానిని తీర్చేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయి. సహజంగానే వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. డిమాండ్‌కు తగ్గ సప్లై చేయటానికి డిస్కంలు కసరత్తులు చేస్తుంటాయి. ఈసారి సమ్మర్ స్టార్ట్ కాకముందే ఈ కసరత్తును విద్యుత్ రంగ సంస్థలు ప్రారంభించాయి. గత ఏడాది మార్చిలో అత్యధికంగా 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడితే ఈసారి వేసవి రాకముందు జనవరిలోనే 15,205 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఎండలు పూర్తిగా మొదలు కాకముందే ఈ రకమైన డిమాండ్ ఉంటే పిక్ సమ్మర్‌లో ఊహించని స్థాయిలో డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. అయితే కేవలం గృహ వినియోగం వల్లనే ఇంత డిమాండ్ పెరగలేదు. దీనికి పలు కారణాలు ఉన్నాయి. ఈసారి వర్షాలు బాగా పడి రికార్డ్ స్థాయిలో పంట దిగుబడి సాధించింది తెలంగాణ రాష్ట్రం. అందుకు వ్యవసాయ విద్యుత్ వినియోగం డిమాండ్ చాలా పెరిగింది. దాంతో పాటు పారిశ్రామిక గృహ వినియోగంలో కూడా భారీగా వృద్ధిరేటు కనపడింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ జనవరిలో పదివేల మెగావాట్ల విద్యుత్ రిమాండ్ ఏర్పడితే ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే 5000 మెగాపట్ల డిమాండ్ ఉంది. మొత్తం కలిపి 15 వేల మెగాపట్ల డిమాండ్ ఏర్పడింది. ఏడాది పీక్ సమ్మర్‌కి కనీసంగా 17000 నుంచి 18 వేల మెగావాట్ల పైచిలుకు డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

**ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి...**

యాసంగితో పాటు రానున్న ఎండాకాలంలో డిమాండ్‌కు తగ్గట్టుగా క్వాలిటీ కరెంట్ సప్లై చేయడంపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దృష్టి సారించాయి. విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ రంగ సంస్థలు ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూలు నిర్వహిస్తున్నాయి. విద్యుత్ శాఖ మంత్రి అయిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా సప్లై ఏ విధంగా ఉందనే అంశంపై మానిటర్ చేస్తున్నారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిస్తున్నారు.

**జనవరి 31న రికార్డు స్థాయిలో 15,205 మెగావాట్లు వినియోగం...**

గతేడాది జనవరిలో పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా ఈ సంవత్సరం జనవరి 31న రికార్డు స్థాయిలో 15,205 మెగావాట్లు నమోదైంది. ఇది గతేడాది పీక్ సమ్మర్‌లో ఉన్న డిమాండ్ కన్నా ఎక్కువ. పోయిన ఏడాది మార్చి మూడున అత్యధికంగా 15,623 మెగా డిమాండ్ ఏర్పడింది. డిమాండ్ ఎంత పెరిగిన దానికి తగ్గట్టుగా సరఫరా అందించేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ తాకిడిని తట్టుకోవడానికి సీనియర్ ఇంజనీర్లను ప్రతి జిల్లాకు నోడల్ అధికారులు నియమించి, విద్యుత్ కంట్రోల్ రూమ్ 1912 బలోపేతం చేసి ఎప్పుడు ప్రజల్లోకి అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు.

## తెలంగాణ బీసీల్లో ముదిరాజ్‌లే టాప్

- 26 లక్షలకుపైగా జనాభాతో అగ్రస్థానం
- తాజా కులగణనలో వెల్లడైన ప్రధాన కులాల గణాంకాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని బలహీనవర్గాల జాబితాలో మొదటి నుంచి అంచనా వేస్తున్న విధంగానే ముదిరాజ్‌లదే అగ్రస్థానమని వెల్లడైంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల మందికి పైగా ముదిరాజ్ కులస్తులు ఉన్నారని కులగణన సర్వేలో స్పష్టమైంది. ఆ తర్వాతి స్థానంలో యాదవులున్నారని, వీరి జనాభా 20 లక్షల కంటే ఎక్కువ ఉందని తెలిసినట్టు సమాచారం. అలాగే తెలంగాణలో గౌడ కులస్తుల జనాభా కూడా గణనీయంగా ఉందని, వారు 16 లక్షలకు పైగా ఉన్నట్టు సర్వేలో వెల్లడైంది. ఆ తర్వాత నాలుగో స్థానంలో మున్నూరుకాపులు ఉండగా, వారి జనాభా 13.70 లక్షలకు పైగా ఉన్నట్టు తేలింది. 5వ స్థానంలో 12 లక్షలకు పైగా జనాభాతో పద్మశాలీలున్నారని తాజా సర్వేలో వెల్లడైనట్టు తెలిసింది. తెలంగాణలో మొత్తం 1.60 కోట్ల మంది బీసీలున్నారని తాజా సర్వేలో తేలగా, ఈ ఐదు కులాలు కలిపి మొత్తం బీసీ జనాభాలో సగం మంది కంటే ఎక్కువ ఉన్నారని సర్వే వెల్లడించింది.

# పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

- స్టూడెంట్స్ సూసైడ్స్‌పై సర్కారుకు ఎంపీ డీకే. అరుణ సూటి ప్రశ్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో రెండ్రోజులుగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. షాద్ నగర్ లో పాఠశాలపై నుంచి దూకిన నీరజ్, ఇవాళ బాలానగర్ గురుకులంలో ఉరిసుకొని పదవ తరగతి విద్యార్థిని ఆరాధ్య సూసైడ్ చేసుకుందన్నారు. ఈ వరుస ఘటనలపై ఎంపీ డీకే. అరుణ ఆందోళన వ్యక్తం చేశారు. బాలానగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆరాధ్య ఆత్మహత్యపై డీకే. అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఈ ఘటనపై ఆరా తీశారు. వరుస ఘటనలు ఎంపీడీకే అరుణ అనుమానాలు తలెత్తుతున్నాయని, జిల్లా ఎస్పీ జానకితో ఫోన్లో మాట్లాడి విద్యార్థుల సుసైడ్స్, వివరాలపై ఆరా తీశారు. అసలు ప్రభుత్వ వసతి గృహాలలో ఏం జరుగుతోందన్నారు. స్టూ డెంట్స్ ఆత్మహత్యలకు గల కారణాలు నిగ్గు తేలేలా సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మరణాలు ఈ ప్రభుత్వానికి పట్టవా..? సరైన నిఘా, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అసమర్థత పాలనలో హాస్టల్లో మృత్యు ఘోష వినిపిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణకు నిరసనగా 14న రాష్ట్ర బంద్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ కు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయడానికి నిరసనగా ఈనెల ఫిబ్రవరి 14 వ తేదీన తెలంగాణా రాష్ట్ర బంధు పాటించాలని మలహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి ఎల్ రాజు రాజు తెలంగాణ లోని మాలల కు పిలుపు నిచ్చారు. నేడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడారు. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎస్సీ ల వర్గీకరణ జస్టిస్ షామీర్ అక్తర్ నివేదికను ఏమోధించే ముందు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి రాజ్యాంగ నిబంధనలు పాటించలేదని, జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆర్టికల్ 338 ప్రకారం సంప్రదించకుండా ఏక పక్షంగా ఎస్సీ వర్గీకరణ కు పులుగున్నారు అని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేయడం లో భాగంగా భారత దేశం ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కుట్రలు పన్ని, సామాజిక డ్రామా రాజకీయ కుట్రలకు పాలుపడి మాదిగ కులస్థుల కు అత్యధికముగా రిజర్వేషన్ 9 శాతం కేటాయించి.. మాల కులస్తులను తక్కువ జనాభా గా చూపి మాలలను అణిచివేయడానికి సిద్ధం అయ్యారన్నారు. ఎస్సీ ల జాబితా ల మాదిగ. మాల కులాలకు ఉప కులాలు లేవని 59 పై కులాలు ఎస్సీ జాబితా లో స్వతంత్ర గా ఉన్నాయన్నారు.జస్టిస్ షమీర్ అక్తర్ ఇచ్చిన నివేదిక అంతా మాదిగ పక్షం వైపు ఉందని.. సమ న్యాయం లేదన్నారు. 57 కులాలకు రిజర్వేషన్ లు కేటాయించకుండా మాదిగ. మాల ఉప కులాలు గా వర్గీకరణ చేసి మిగతా 57 కులాలకు కేటాంపు లో..నివేదిక లో అన్యాయం చేసారన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల్లో మాలలను అడ్డుకోవడానికి రోస్టర్ పాయింట్ కేటాయించారన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయి లో మాదిగ లకు అవకాశాలు కల్పించి 58 కులాలకు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ద్రోహం చేసారని ఆరోపణలు చేసారు.

కాంగ్రెస్. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శ చేసారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం కాలరాచిందని. రాజ్యాంగం నిబంధనలను అవమానం చేసినందున.. ఈ నివేదిక ను అమలు ను నిలుపుదల చేయాలని కోరుతూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్. రాజు గారు తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. మాల కులాల ఓటు తో గెలిచిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. అదే మాలల ను నమ్మించి మోసం. దగా. ద్రోహం చేసారని ప్రకటించారు. మాలల బౌషత్ ను దెబ్బతీసి బానిసలుగా మార్చుకోవడానికి మనువాద పాలకులు. పార్టీ లు పునుకున్నరన్నారు. జరిగిన అన్యాయం పైన తెలంగాణ లోని యావత్ మాల జాతి రేవంత్ రెడ్డి సర్కార్ పైన తిరుగుబాటు కు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు లేదంటే బానిసత్వం తప్పదన్నారు. మాలలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ను. రేవంత్ రెడ్డి ని తెలంగాణ లో బొంద పెట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ మీడియం సమావేశం లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు మాట్లాడుతూ కోల్పోయిన హక్కులను సాధించికోవడానికి యావత్ మాల జాతి పోరాటం చేయాలని ఈ నెల 14 న నిర్వహించే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని.. పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని.. సీఎం రేవంత్ రెడ్డి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి. రాష్ట్ర మంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని. వారిని అడ్డుకొని నిరసన తెలపాలని పిలుపు ఇచ్చారు. మాల మంత్రులు. మ్మెల్యే లు సీఎం రేవంత్ రెడ్డి కి పాలేరు లు గా మారిపోయారని.. సొంత జాతి కి వెన్నుపోటు పొడిచారాని.వర్గీకరణ ను అడ్డుకుంటామని నమ్మించి మోసం చేసిన మాల ప్రజా ప్రతిని దులను నిలదీయాలని పిలుపు ఇచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందర్ రావు. అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి నరేష్. దళిత బహుజన పార్టీ డి బి పి నగర నాయకులు చిపర్తి సుబ్బారావు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుంగా. జయరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఓబీసీ జాతీయ సెమినార్లు - జనగణనలో కులగణన

- బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య


తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు ఓ బి సి జాతీయ సెమినార్లలో పలువు ఎంపిలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిల్లీ ఏపి భవన్‌లో జరిగిన జాతీయ ఓబిసి సెమినార్ కు ముఖ్యాతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు (ఏపి) బోను దుర్గా నరేష్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుండి 9 మంది ఎంపీలు ఆర్ కృష్ణయ్య, మల్లు రవి, ఈటల రాజేందర్, బీద మస్తాన్ రావు, పార్థసారథి నాగరాజు అంబిక లక్ష్మీనారాయణ పుట్ట మహేష్ యాదవ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. వీడుతోపాటు 36 కుల సంఘాలు, 28 బిసి సంఘాలు, 18 ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు..అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటీవల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి.

ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి. మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదు. సమావేశంలో క్రింది తర్మానాలను ఆమోదించింది. పార్లమెంట్‌లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. బిసి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలి. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బిసిల విద్య - ఉద్యోగ రిజర్వేషన్లపై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బిసిలకు పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలి. కేంద్రంలో బిసిలకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. హై కోర్టు - సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ ఎస్టీ బీసీ - రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 2 లక్షల కోట్లతో బి సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి.

రాష్ట్రంలో బి సి కార్పోరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన 5 లక్షల 77 వేల మందికి వెంటనే రుణాల మంజూరు చేయాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన 119 బి సి రెసిడెన్షియల్ పాటశాలలు వెంటనే మంజూరు చేయాలి. ఇంజినీరింగ్ /మెడిసిన్ / ఫార్మసి / ఎంబిఏ, పిజి, / డిగ్రీ కోర్సులు చదివే బీసీ ఈ బీసీ -మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో బోన దుర్గ నరేష్, కర్రి వేణుమాధవ్, భీమవరపు హేమ సురేష్, భీమవరపు సురేష్ యుగంధర్, గణేష్ భవాని,లాల్ కృష్ణ, కాక, షణ్ముఖం, నీలా వెంకటేష్, విక్రం, చింతా, రఘుపతి, శ్రీను, అశోక్, జ్యోతి, జయంతి, సుగుణ, మణికంత, రాజు, శారద తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేయలేనిది మేము చేసి చూపించాం

- ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతల విమర్శలు
- ప్రతి దానిపై తప్పుడు ప్రచారం : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, %ూజ% వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. దీంతో పాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, ఎస్సీ వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు.

**అనేక మంది ఆసక్తి :** ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని సీతక్క తెలిపారు.

# ప్రజలు ఉప ఎన్నికలు కోరుతున్నారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. అదే అంశంపై న్యాయం నిపుణులతో చర్చిస్తామని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరుతానని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలోని యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వైస్ ఛాన్సలర్ ఎంపికలో నిపుణులు ఉండేలా పారదర్శకంగా ఉండాలని సూచించామని అన్నారు. తమ అభిప్రాయాలు యూజీసీకి సైతం చెప్పామన్నారు. మరో మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలిసి సిరిసిల్లతో ముగుస్తున్న ఎన్ హెచ్-365బిను రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి కట్టి కోరుట్ల వరకు పొడిగించాలని కోరామని కేటీఆర్ చెప్పారు.

# అశాస్త్రీయంగా బీసీ కుల గణన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యంగా బీసీ కులగణన సర్వే పూర్తిగా అశాస్త్రీయంగా కనబడుతోందని, 134 బీసీ కులాలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలతో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతమని తక్కువగా చూపిస్తూ, వారి హక్కులను హరించేందుకు కుట్ర చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా 4.10 కోట్ల మంది కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.54 కోట్లు మాత్రమేనని చూపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.51 కోట్లు.2014లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.68 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా ఎలా తగ్గింది..? సమాధానం చెప్పాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం అధికారికంగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పేర్కొన్న బీసీల జనాభా 51.1 శాతం కాగా, ఇప్పుడు 46.25 శాతంగా ప్రకటించడం బీసీలను మోసం చేయడమే. దీన్ని బట్టే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తున్నట్లు కనపడుతోంది.దేశంలో ఎక్కడా లేనివిధంగా 10 శాతం మైనారిటీలను బీసీల్లో కలిపి బీసీ-ముస్లింలు అంటూ రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తోందన్నారు. బీసీలను గంపగుత్తగా మోసం చేసే కుట్ర తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓసీ జనాభా పెరిగిందని చూపించి, బీసీల జనాభా తగ్గించడానికి కారణం ఏమిటి..? బీసీల జనాభాను మాత్రమే తగ్గించి ముస్లిం మైనారిటీల్లో కలపడంలో ఆంతర్యం ఏంటి..? బిహార్‌లో బీసీ జనాభా 63 శాతంగా ఉంది. తెలంగాణలో అంతకంటే ఎక్కువ బీసీలు ఉన్నప్పటికీ, బీసీల సంఖ్యను తక్కువగా చూపించడం అన్యాయం. తెలంగాణ రాష్ట్రంలో 1.17 కోట్ల కుటుంబాలు ఉన్నాయని గతంలో వెల్లడించారు.

## విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- టిపిటియఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్
- పలు ఉపాధ్యాయ సంఘాల మద్దతు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉమ్మడి కరీం నగర్, మెదక్, నిజామా బాద్, అదిలాబాద్ ఉపా ధ్యాయ నియోజక వర్గం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేయబోతున్న టిపీటీఫ్ అభ్యర్థి వై. అశోక్ కుమార్ కంది మండల పర్యటనలో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ సందర్భంగా టిపి టియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమ శేఖర్ మాట్లాడుతూ వై.అశోక్ కుమార్ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ టి పి టి ఎఫ్ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమం కొరకు నిరంతరం ఉద్యమాలు నిర్మించి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకులుగా పేరు ప్రఖ్యాతలు గడించారని, నిజాయితీకి నిబద్ధతకు నిస్వార్ధతకు మారు పేరుగా నిలిచిన అశోక్ కుమార్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా సరైన అభ్యర్థి అన్నారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికల్లో అశోక్ కుమార్ గారిని మొదటి ప్రాధాన్యతా ఓట్లతో గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్తిస్తున్నమని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమమే నా లక్ష్యమని నన్ను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే నిరంతరం ఉపాధ్యాయుల వైపు నిలబడి విద్యారంగ సంక్షేమానికి పాటు పడతానని ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా నిలిచి రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయుటకు, ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కార్పొరేట్ మరియు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల యజమానులు ధన బలంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారని, ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఎన్నుకుని ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను అభ్యర్తిస్తున్నానని అన్నారు. టీఎస్ యుటిఎఫ్, ఎస్సీ ఎస్టీ యూఎస్, టీజీజెఎల్ఏ, బి టి ఎఫ్ మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ ఉపాధ్యాయ సంఘాలతో పాటు కేజీవిభి ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తో పోటీ చేస్తున్న నన్ను ఉపాధ్యాయ లోకం ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపీటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమ శేఖర్, కంది మండల శాఖ అధ్యక్షులు సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, ఉపాధ్యక్షులు వసీం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న భద్రాచలం అమ్మాయి "గొంగడి త్రిష" భారత అండర్19 టి20 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో ఆల్రౌండర్గా ఇటీవల స్కాట్లాండ్తో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండ్ ప్రతిభతో 59 బంతుల్లో 110 పరుగులు చేయడమే కాకుండా మూడు వికెట్లను కూడా పడగొట్టి భారత్కు తిరుగులేని విజయం తీసుకురావడంతో పాటు తర్వాత మ్యాచీల్లో కూడా తన సత్తా చాటి భరతమాత చేతికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించి సగర్వ పుత్రికగా జట్టులో సుస్థిర స్థానంతో పాటు భారతీయుల, ముఖ్యంగా తెలుగు ప్రజల మన్ననలు పొందగలగడం హర్షదాయకం.

అదే విధంగా వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన "దీప్తి జివాంజీ" అనేక ఛీత్కారాలు, హేళనలు, ఒడుదుడుకులను అధిగమిస్తూ సెప్టెంబర్-2024లో నిర్వహించిన ప్యారిస్ పారాలింపిక్స్లో 400 మీ పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం గెలిచి తన సత్తా చాటడం, ఇటీవల భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం పొందడం చూసాం. ఈ విధంగా క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య వేళ్ల మీద లెక్కించే విధంగా ఉంటున్నది.

భరతమాత ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యల్లో సామాజిక, లింగ, ఆర్థిక, పెంపక అసమానత కూడా ఉండడం విచారకరం. ఆడ బిడ్డ పుట్టిన క్షణం నుంచి పెంపకం, విద్యాభ్యాసం, ఆదరణ, లైంగిక వేధింపుల సమస్యలు, అవకాశాల కల్పన, ప్రోత్సాహం, సామాజిక గుర్తింపుల్లో తల్లితండ్రులు, పౌర సమాజ అసమానతల వివక్షలో నలిగి వంటింటికి, పిల్లల్ని కనే యంత్రంగా మాత్రమే వినియోగించబడుతున్నది.

భారత దేశవ్యాప్తంగా లింగ వివక్ష సర్వత్రా వ్యాపించింది. బాలికలను మహిళా లోకాన్ని క్రీడల వైపుకు ఆకర్షించడానికి ప్రతి ఏట 05 ఫిబ్రవరి రోజున "జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం (నేషనల్ గర్ల్ అండ్ వూమెన్ స్పోర్ట్స్ డే)" నిర్వహించడం 1987 నుంచి ప్రారంభం అయ్యింది. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న బాలికలు, మహిళలను

## మహిళాలకు క్రీడా స్వేచ్ఛ ఇవ్వాల్సిందే

ప్రోత్సహించడం, క్రీడా నైపుణ్యాలను సరైన శిక్షణల ద్వారా పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అనంతమైన శక్తియుక్తులను బహిర్గత పరచడం లాంటి అంశాలను చర్చించడం, అవగాహన పర్చడం జరుగుతుంది. క్రీడలతో ఆత్మ గౌరవం, విశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక - మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు లాంటివి ఒనగూడుతాయి.

పాఠశాల దశలోనే బాలికలను క్రీడల పట్ల ఆకర్షించడం, వారు చూపుతున్న ఆసక్తిని బట్టి క్రీడల్లో కోచింగ్ ఇస్తూ, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతూనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ క్రీడాకారిణిల స్థాయికి తీసుకురావడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి. క్రీడాకారిణిలు ఆట స్థలంలో నేర్చుకున్న క్రీడాస్ఫూర్తి తమ జీవిత కాలంలో కూడా నిలదొక్కుకోవడానికి, విజేతలుగా నిలవడానికి దోహదపడతాయని గమనించాలి.

క్రీడారంగంలో చేరిన బాలికలు, మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు, వివక్షపూరిత ప్రవర్తనకు గురికావడం, కుటుంబాల అభ్యంతరాలు, బాడీ షేమింగ్ దురాచారం, నిధుల కేటాయింపులో వివక్ష, కవరేజ్ చేయడంలో తేడాలు, స్పాన్సరర్స్ దొరక్క పోవడం, దాదాపు 65 శాతం వరకు లైంగిక వేధింపులు, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, క్రీడాభివృద్ధి వసతుల లేమి లాంటి ప్రతిబంధకాల నడుమ స్త్రీ సమాజం క్రీడల్లో చూపాల్సింతగా ప్రతిభను ప్రదర్శించడం లేదు.

భారత క్రీడా క్షేత్రంలో తమ సత్తాను చాటుతూ అంతర్జాతీయ మైదానాల్లో మెరిసి పతకాలతో మురిసిన మహిళామణులు ఎందరో ఉన్నారు. మేరీ కోమ్(బాక్సర్), కరణం మల్లేశ్వరీ(వెయిట్ లిఫ్టింగ్-రాజీవ్ గాంధీ ఖేల్ రత్నా), పి వి సింధూ (బ్యాడ్మింటన్), దూటీ చంద్(అథ్లీట్), సానియా మిర్జా (టెన్నీస్), సైనా నెహవాల్(బ్యాడ్మింటన్), సాక్షి మల్లిక్(కుస్తీ), మీరాభాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), మను బాకర్(షూటర్), పి టి ఉషా (రన్నర్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్), మిథాలీరాజ్(క్రికెట్), హిమా దాస్(అథ్లెట్) లాంటి ఎందరో క్రీడాకారిణిలు తమ సత్తాను చాటి ప్రపంచ స్థాయి క్రీడల్లో పతకాలు పొందారు.

ఆసక్తి, క్రీడా నైపుణ్యాలు మెండుగా ఉన్న ఎందరో మహిళలు, బాలికలు ప్రోత్సాహం కరువై ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నారు. నేటి ఆధునిక సమాజంలో తల్లితండ్రులు, పౌర సమాజం బాలికలను, మహిళలను క్రీడా క్షేత్రంలోకి దించుతూ, తగు సౌకర్యాలను కల్పిస్తూ, మరో పివి సింధు లేదా కరణం మల్లేశ్వరీల వారసులను తయారు చేయడానికి కృషి చేయాలని కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# డిల్లీ పీఠం ఎవరిది ?




■ ఎగ్జిట్ పోల్స్ లో శాస్త్రీయ లోపాలు బోలెడు ■ ఆయా పార్టీలకు అనుకూలంగా జరుగుతున్న సర్వేలు గతం నుంచి గుణ పాఠాలు నేర్వని సర్వే సంస్థలు ■ అధికార పార్టీలను ఊహల ఊయలూగేందుకే ఉపయుక్తం ■ నిజమైన ప్రజాభిప్రాయాన్ని వెలువరించలేని దుస్థితి

డా. యం. సురేష్ బాబు
9989988912

ఎగ్జిట్ పోల్స్ ఇప్పుడు ఎన్నికల సరళిలో ప్రధాన భాగంగా మారాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే ముందు ప్రజల ఓటింగ్ ప్రవర్తనపై ఒక ఊహాత్మక అంచనాను ఇవ్వడం ..(తాము శాస్త్రీయంగా నిర్వహించిన సర్వే ఫలితాలను బట్టి )వీటి లక్ష్యం. అయితే, ఇవి కొన్ని సార్లు సరైన ధోరణిని చూపించినా, గతంలో వాటి ఫలితాలు మిశ్రమ ఫలితాలను ఇచ్చిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ప్రస్తుత ఎగ్జిట్ పోల్స్ ఫలితాల ఆధారంగా ఎవరు గెలుస్తున్నారో తెలుసుకోవడానికి, మునుపటి ఎన్నికల ఫలితాలను పరిశీలించడం ముఖ్యం.

ఎగ్జిట్ పోల్స్ అనేవి ఓటర్లు పోలింగ్ బూత్ నుంచి బయటకు వచ్చేటప్పుడు వారిని సర్వే చేయడం ద్వారా సేకరిస్తారు. వివిధ ప్రాంతాలు, వర్గాలు, సామాజిక-ఆర్థిక స్థాయిలను ప్రాతినిధ్యం వహించేలా నమూనాలను తయారు చేస్తారు.సీఎస్ డీఎస్ -లోక్నీతి, యాక్సిస్ మై ఇండియా, టుడేస్ చాణక్య వంటి సంస్థలు తమ ఖచ్చితత్వంతో గుర్తింపు పొందాయి. అయినప్పటికీ, శాంప్లింగ్ రేషియో లోపాలు, రహస్య ఓటర్ల ప్రభావం, ఇతర సామాజిక కారణాల వల్ల నిజమైన ధోరణి (ప్రజాభిప్రాయం) బయటపడకపోవడం వంటి సమస్యలు ఎగ్జిట్ పోల్స్ లో కనిపిస్తాయి.

ఉదాహరణకు, 2004 లోక్సభ ఎన్నికలలో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ ఎన్. డీ.ఏ. విజయం సాధిస్తుందని ఊహించాయి. కానీ వాస్తవ ఫలితం ఏమైందంటే,యూపీఏ అద్భుత విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ తప్పిదానికి ప్రధాన కారణం గ్రామీణ ప్రజల అసంతృప్తిని తక్కువగా అంచనా వేయటమే, అలాగే మౌన ఓటర్ల ప్రభావాన్ని గుర్తించలేకపోకపోవటం కూడా మరో కారణం కావచ్చు.తాజా ఎగ్జిట్ పోల్స్ విశ్లేషణలో, విభిన్న ఫలితాలు కనిపిస్తున్నాయి. కొన్ని సంస్థలు పాలకపక్షం ఆధిక్యంలో ఉందని చెబుతుంటే, మరికొన్ని తీవ్ర పోటీగా ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ఈ విభిన్నత మీడియా చర్చల్లోనూ ప్రతిబింబిస్తుంది. కొన్ని టీవీ చానెల్స్ బలమైన నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా పాలకపక్షానికి మద్దతు ఉందని చెబుతుంటే, మరికొన్ని యాంటీ ఇన్కంబెన్సీ, నిరుద్యోగ సమస్యలు, రైతుల సమస్యలు వంటి అంశాలు ప్రజల ఓటింగ్ తీర్మానాలపై ప్రభావం చూపాయని అంటున్నాయి.

2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి విభిన్న అంచనాలు వచ్చాయి. కొన్ని సంస్థలు హంగ్ అసెంబ్లీని ఊహించాయి, కానీ బీజేపీ అప్రతిహత విజయం సాధించింది. ఇది ఎగ్జిట్ పోల్స్ కొన్ని సందర్భాల్లో వాస్తవాన్ని అందుకోవడంలో ఎందుకు విఫలమవుతాయో చూపిస్తుంది. గతంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను పరిశీలిస్తే కొన్ని ప్రధాన ధోరణులు కనిపిస్తాయి:

నగర-గ్రామ విభజన: ఎగ్జిట్ పోల్స్ ఎక్కువగా నగర ఓటర్లను కవరేజీ చేయడం వల్ల, గ్రామీణ ఓటర్ల అభిప్రాయాలు సరైన స్థాయిలో ప్రతిబింబించవు. మౌన ఓటర్ల ప్రభావం: కొన్ని వర్గాల ప్రజలు తమ నిజమైన ఓటింగ్ అభిప్రాయాలను అసలు బయటపెట్టరు. దీనికి భయం కారణం కావచ్చు.

2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలలో డొనాల్డ్ ట్రంప్ విజయం అంచనాలను తారుమారు చేసింది, ఎందుకంటే అనేక మంది తన మద్దతును గోప్యంగా ఉంచారు.

పాలకపక్షానికి అధిక అంచనాలు: పాలకపక్షం పథకాల ప్రభావం ఓటర్లపై ఉంటుందని భావించి ఎక్కువ సీట్లు ఊహించడం ఒక సాధారణ పొరపాటు. కానీ 2015 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఊహించని స్థాయిలో విజయం సాధించింది.

చిన్న తేడాలు, పెద్ద ప్రభావం: ఎగ్జిట్ పోల్స్ లో చిన్న లోపం కూడా తుది ఫలితాల్లో పెద్ద తేడాను తీసుకురావచ్చు. ముఖ్యంగా గట్టి పోటీ ఉన్న సందర్భాల్లో. ఇప్పుడు ఎవరు గెలుస్తున్నారు?

ప్రస్తుతం ఉన్న ఎగ్జిట్ పోల్స్ లో ఒక నిర్దిష్ట ధోరణి కనిపిస్తే, అది సులభంగా అంచనా వేసుకోవచ్చు. కానీ విభిన్న అంచనాలు కనిపిస్తే, మరింత జాగ్రత్తగా పరిశీలించాలి. అధిక ఓటింగ్ శాతం ఉన్న ప్రాంతాల్లో యాంటీ ఇన్కంబెన్సీ ప్రభావం ఉండే అవకాశం ఉంది.అక్కడ బీజేపీ గెలుస్తుంది. అలాగే తక్కువ ఓటింగ్ శాతం ఉంటే సాధారణంగా పాత ప్రభుత్వమే అంటే ఆప్ ప్రభుత్వమే గెలుస్తుంది.

మొత్తానికి, మీడియా చర్చల్లో పలు వాదనలు వినిపిస్తున్నప్పటికీ, ఎగ్జిట్ పోల్స్ కేవలం ధోరణులను మాత్రమే సూచిస్తాయి, కానీ తుది తీర్పును ఇవ్వవు. ప్రజాస్వామ్యం అనుకోని ఆశ్చర్యాలతో నిండినది. కాబట్టి, ఎగ్జిట్ పోల్స్ ఒక ఊహ మాత్రమే. నిజమైన గెలుపుదారుల నిర్ణయం ఈవీఎంలలో ఉంచబడిన ఓట్లలో ఉంది. తనకు బలం లేదని తెలిసినా అనవసరంగా పోటీ చేసింది.ఇది ఆప్ ఓటు బ్యాంక్ ను చీల్చి బీజేపీ గెలుపుకు బాటలు వేసినట్లు కనిపిస్తుంది. గతంలో ఎంఐఎం కూడా ఇలాంటి సైంధవుడి పాత్ర పోషించి బీజేపి గెలుపుకు కారణం అయింది. రాహుల్ గాంధీ శల్య సారధ్యం కాంగ్రెస్ కూటమికి చేటు చేశాలా ఉంది.బలమైన బీజేపీ అధికార పార్టీని ఢీ కొట్టాలీ అంటే విపక్షాలు అహంకారం వీడి ఐక్యంగా ఓట్లు చీలకుండా చూసుకోవాలి. కానీ ఆ విజ్ఞత విపక్ష ఇండియా కూటమి ఉన్నట్లు కనపడటం లేదు.

# వికసిత భారత్ లక్ష్యంగా సాగిన కేంద్ర బడ్జెట్

■ జిడి పీలో4'4 శాతం ఆర్థిక లోటు పరిమితం అవుతుందని అంచనా. ■ వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఆర్థిక సర్వే అంచనాలు ■ అంతర్జాతీయ పరిణామాలను తట్టుకొని నిలబడాలి మన ఆర్థిక వ్యవస్థ ■ మౌలిక సదుపాయాల కల్పన' ఉద్యోగాల కల్పన' లకు పెద్దపీట ■ జనరంజక పథకాలకు కనిపించని ప్రాధాన్యత



నేదునూరి కనకయ్య
9440245771

కేంద్రఆర్థికమంత్రినిర్మలాసీతారామన్2025-2026 ఆర్థిక సం"రానికి రూ" 50.65 లక్షల కోట్ల అంచనాలతో లోకసభకు భారీ బడ్జెట్ ను సమర్పించారు. గతంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు భిన్నంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఆర్థిక వ్యవస్థలో సామాజిక న్యాయం' సమ్మిళితాభివృద్ధి' వృద్ధి అభివృద్ధిదిశగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో నెమ్మదించిన ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పునరుతేజాన్ని కలిగించ టానికి అనేక ప్రతిపాదనలు చేశారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అగ్రశ్రేణి స్థాయికి చేర్చడానికి సమ్మిళిత సమగ్రాభివృద్ధి పై బడ్జెట్ దృష్టి పెట్టింది. సమాజంలో ప్రధానంగా నాలుగు వర్గాల సంక్షేమం పై బడ్జెట్ దృష్టి పెట్టింది. పేదలు 'మహిళలు' అన్నదాతలు యువత. వీరు పురోగమిస్తేదేశంపురోగమిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10 వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను 10 యేళ్ల కాలంలో 5.వ స్థానానికి చేరుకునేందుకు కృషి జరిగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు' వనరులు అందాయని వనరుల కేటాయింపు కంటే ఎక్కువగా ఫలితాల సాధన పై దృష్టి పెట్టడం వల్ల గత10 ఏళ్ళ లో 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి లభించింది. రక్షణ రంగానికి సముచిత కేటాయింపులు రైతులకు 6పథకాలు.దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే కొన్ని ఔషధాలకు సుంకల మినహాయింపు. కొత్తగా 75 వేలమెడికల్ సీట్లు. కిసాన్ క్రెడిట్ కార్డ్స్ 'విద్యా రంగములో కృత్రిమ మేధ వినియోగం' బీమా రంగములో విదేశీ పెట్టుబడులు పరిమి తి పెంపు వృద్ధులకు వచ్చే బాంక్ వడ్డీ పై పన్ను మినహాయింపు బ్యాటరీల ప్రోత్సాహం మున్నగు ప్రతిపాదనలు చేశారు. సాంకేతిక విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే బడ్జెట్ లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

పౌరులకు మెరుగైన ఉపాధి అవకాశాలు. స్థిరమైన 'సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా బడ్జెట్ లక్ష్యాల సాధనకు కేటాయింపులు చేశారు.

దీర్ఘకాలిక లక్ష్యాలైన ఆర్థిక సంఘటితత్త్వం ఉపాధి కల్పన వృద్ధిరేటును ఊత మిచ్చేందుకు వీలుగా డిమాండును పెంచేందుకు భిన్నమైన నిర్ణయాలు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్ ను స్థూలంగా పరిశీలిస్తే అంతర్జాతీయ పరిణామాలను తట్టుకొని మన ఆర్థిక వ్యవస్థ నిలబడేలా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గ్రామీణ వ్యవసాయదారులకు మేలుచేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి స్వావలంబన దోహదపడే ప్రతిపాదనలు చేసింది. ఉన్నంతలో ఈబడ్జెట్ వ్యవసాయ రంగానికి భరోసా నిచ్చిందఅని చెప్పవచ్చు. గత 4ఏళ్లలో కనిష్ఠ స్థాయికి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 6.4 శాతం వృద్ధి రేటు మాత్రమే సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. డాలర్ తో పోల్చుకుంటే రూపాయి విలువ క్షీణత వల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటుపై ప్రభావం పడింది. జి'డి'పి అంచనా కుదించబడినందున ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేసే విధానాలకు ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చింది.

మౌలిక సదుపాయాల కల్పన' ఉద్యోగాల కల్పన' వ్యాపార సౌలభ్యత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆర్థిక వ్యవస్థను పునర్జీవింప చేస్తుందని పన్నుల సంస్కరణలు ప్రోత్సాహకాలు ఆర్థిక అభివృద్ధికి కీలకంగా ఉన్నందున వాటిలో సంస్కరణలు ఉంటాయని జి'డి'పి పెరగాలంటే ప్రజల వినియోగం పెరగాలి .ప్రజల వినియోగం పెరగాలంటే చేతుల్లో డబ్బులు ఉండాలి. గత ఏడాది పట్టణ వినియోగం తగ్గడం వల్ల దాని ప్రభావం జి'డి'పి పై పడింది. పట్టణం వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో చర్యలు చేపట్టింది.బడ్జెట్ లో జనరంజక నిర్ణయాలు పథకాలు ప్రకటించలేదు. ద్రవ్యలోటు తగ్గింపుకు ప్రాధాన్యమిచ్చారు. వ్యవసాయ' పారిశ్రామిక ' సేవా రంగాల్లో వృధి' అభివృధి వ్యూహాలతో స్థూల ఆర్థిక వ్యవస్థ మెరుగుపరిచే దిశగా ఆర్థిక క్రమశిక్షణ 'వృదికి లెంకపెట్టిన బడ్జెట్ గా పర్కోవచ్చు. దేశంలో వైద్య కళాశాలల్లో 75వేల సీట్లు పెంచడం హర్షణీయం. 2025_2026 బడ్జెట్లో రూ" 26'889.69కోట్లు కేటాయించారు. సక్షమ్ అంగన్వాడి పోషణ్ 2.0కింద అత్యధికంగా రూపాయలు 21 '960 ఖర్చు చేస్తారు పౌష్టికార లోపాన్ని అధిగమించి చిన్నారుల సంరక్షణ బలోపేతం చేసేందుకు నిధులు వినియోగిస్తారు. లిపిల్లలకు పౌష్టికాహారంబి బడ్జెట్లి 8కోట్ల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి కోటిమంది గర్భిణులకు బాలింతలకు 20 లక్షల మంది కిషోర ప్రాయ బాలికలకు ఈ పథకం కింద ప్రయోజనం లభిస్తుంది. వెనుకబడినప్రాంతాల్లో పోషకాహార పరంగా సహాయపడుతుంది. లిప్రధానమంత్రి జన జాతి లిఆదివాసి న్యాయమహాలి *అభియాన్* లికింద 120 కోట్లు కార్పస్ ఫండ్ గా కేటాయించారు.

*లిమిషన్ వాత్సల్యలి వాత్సల్య మిషన్ కురూ"1500 కోట్లు కేటాయించారు. నాణ్యమైన విద్యను అందించి ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుపాలన్న విద్య' వైద్య రంగాల్లో ఉన్నతప్రమణాలు నెలకొల్పాలంటే విద్య 'వైద్య రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది.NEP జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం దేశ జి'డి'పిలో కనీసం 6% కేటాయించాలి. కానీ గత దశాబ్ద కాలంగా 4'1 శాతం మాత్రమే కేటాయింపులు జరిగాయి .క్షేత్ర స్థాయిలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఈ బడ్జెట్లో రాబోయే 5 ఏళ్లలో ప్రభుత్వ స్కూల్లో 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్లు ఏర్పాటు చేయడం హర్షణీయం. వచ్చే ఐదేళ్లలో అన్ని ప్రభుత్వ మాధ్యమిక' ప్రాథమిక పాఠశాలలకు బ్రాడ్ బాండ్ కనెక్షన్ ఇచ్చి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగానికి చేరువ చేయడం. లిజ్ఞాన భారత మిషన్ ఏర్పాటులి ద్వారా ఐ'ఐ'టీ ఐ 'ఐ'ఎస్ అభ్యసించే విద్యార్థులకు 10వేల కోట్ల ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల ఉన్నత విద్యను ప్రోత్సహించేటువంటి చర్యగా పేర్కొనవచ్చు.

*లివ్యవసాయంబి అనుబంధ రంగాలు బడ్జెట్* వ్యవసాయ రంగం సహకార రంగానికి ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృధి కొరకు వ్యవసాయ అనుబంధ రంగాలకు గత ఏడాదితో పోలిస్తే కేటాయింపులు పెరిగాయి. చేపల ఉత్పత్తి పాల ఉత్పాదకత' ఆహార శుద్ధి పరిశ్రమలు 'వ్యవసాయ రంగాన్ని అభివృధి పరిచేందుకు ప్రైవేట్ 'పబ్లిక్ పెట్టుబడుల ఆహ్వానం నూనె గింజల ఉత్పత్తి 'ఉత్పాదకత పెంచడం వంట నూనెల్లో ఆత్మనిర్బరత సాధనకు వ్యూహాల రూప కల్పన వేరు శనగ' నువ్వులు 'ఆవాలు సోయా 'సన్ ఫ్లవర్ పంటల ప్రోత్సాహం. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి రైతులకు ఇచ్చే కిసాన్ క్రెడిట్ లిమిట్ మూడు నుంచి ఐదు లక్షలకు పెంచడం పప్పు ధాన్యాల పంటలపై ప్రత్యేక దృష్టి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన వాణిజ్య పంట అయిన కాటన్ కోసం ప్రత్యేక బోర్డ్ ఏర్పాటు తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చర్యలు వ్యవసాయంగ అభివృద్ధికి దోహదపడతాయి. రైతాంగం ఉపయోగించే వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ తగ్గించి రాయితీలు ఇస్తే రైతాంగానికి మరింత మేలు చేకూరుతుంది. యువతలో ఉన్న సామార్థ్యాన్ని వెలికితీయడం, కోసం మేక్ ఫర్ ఇండియా మేక్ ఫర్ ది వరల్డ్ తయారీకి అవసరమైన నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయడం . గ్లోబల్ నిపుణుల భాగస్వామ్యంతో 5 నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫుల్ స్కిలింగ్ కేంద్రాల ఏర్పాటు..

*ఆదాయపు పన్ను మినహాయింపు* మధ్యతరగతి ఆదాయ వర్గాల వారు 12 లక్షల వరక ఆదాయ పన్ను చెల్లించనవసరం లేదు. దీనివల్ల కోటి మందికి పైగా ప్రజలు పన్ను కట్టవలసిన అవసరం లేదు ప్రజల చేతుల్లో తగినంత డబ్బు ఉంటుంది కాబట్టి ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయి.అభివృద్ధి దోహదపడుతుంది. లిమౌలిక సదుపాయాల అభివృధిలి రైల్వేల అభివృద్ధికి 2.65లక్షల కోట్ల కొత్త రైల్వేల నిర్మాణానికి మౌలిక వసతుల అభివృధి సరుకు ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయి. మెట్రో నమా భారత్ 'రైళ్ళను పెద్ద నగరాలకు విస్తరించడం. వందే భారత్ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అప్ గ్రేడ్ చేయడం వల్ల ప్రయాణికులకు సౌకర్యం వంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

*రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు పథకం* 50 ఏళ్ళ పాటు వడ్డీ లేని రుణం అందిస్తారు ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.

*పి'ఎం ఆవాస యోజన* కు 80వేల కోట్లు కేటయించడం వల్ల ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక ఆస్తుల కల్పన కు ఊతం ఇస్తుంది. బడ్జెట్ సుస్థిర సమ్మిళిత అభివృధి కై స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం సృష్టించి శీఘ్రతర ఆర్థికాభివృదితో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి ఆదాయ సృష్టికి దోహద పడుతుంది. స్థానిక సంస్థలకు నష్టం కలుగకుండా కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ. పెట్రోల్ డీజిల్ వల్ల వెలువడే కాలుష్య కట్టడియే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు చోదక శక్తిగా విద్యుత్తును ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ వాహనాల తయారీని విస్తృత పరిచింది.

భారత రవాణా వ్యవస్థను ఎలక్ట్రానిక్ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు.వైద్య మందుల పరికరాలు ఔసధ పరిశ్రమకు ఇస్తున్న పన్ను మినహాయింపు పరిశోధనను ప్రోత్సహించడం. నానో యూరియ విజయవంతం కావడం వల్ల నానో డి'ఎ'పివినియోగాన్ని ప్రోత్సాహిస్తారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో గ్రామీణ సమృద్ధి పురోగమన కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కలిపించి వలసలను నివారించడం దారిద్ర్య రహిత భారతాన్ని సృష్టించడానికి గ్రామాలను నిర్మించాలి ఆర్థిక మంత్రి ప్రకటించిన గ్రామీణాభివృద్ధి పథకం ఆ లక్ష్యం సాధిస్తుంది.

ఈ బడ్జెట్లో సూక్ష్మ 'చిన్న మధ్య తరహా పరిశ్రమలవ్యాపారాన్ని కొనసాగించడానికి ఉన్న నిబంధనలను సరళీకరించడంతో ఈ రంగానికి మంచి ప్రోత్సాహాలు అందించారు .మధ్యతరగతి ప్రజలకి ఈ రంగం యొక్క అభివృద్ధి లాభాలను చేకూర్చుతుంది వృద్ధి ఫలాలు అసంఘటితరంగాలకు అందించే ఏర్పాటు బడ్జెట్లో చోటుచేసుకుంది. వృద్ధి వ్యూహం తీరు మారింది గత ప్రభుత్వాలు పెట్టుబడి వ్యయంపై ఎక్కువ ఆధారపడి బడ్జెట్ రూపొందిస్తే ఈ బడ్జెట్లో ప్రభుత్వం ప్రైవేటు పెట్టబడును ప్రోత్సహిస్తూ ఎగుమతులనుపెంచడం పై వినియోగంపై దృష్టి పెట్టడం వినియోగం ఉత్పత్తి ఉత్పాదకత ఆదాయాలు పెంపు కొనుగోలు శక్తిని పెంచి ప్రజల జీవన ప్రమాణాల పెంపు కొరకు సరికొత్త శ్రమ సాంద్రత ఆర్థిక విధానాలకు నాంది పలకడం శుభ సూచకం. విద్యుత్తు ఉత్పత్తిలో ఎదు-రవుతున్న సమస్యలను అధిగమించడానికి ప్రత్యామ్నాయ సోలార్ విద్యుత్తు ఉత్పత్తులపై బడ్జెట్లో ప్రస్తావన లేదు. అన్న దాత సంరక్షణ యోజన రైతు ఉత్పత్తి సంఘాలకు వడ్డీ రాయితీలను నిధులు భారీగా పెంచారు. పరిశోధనలకు రూ" లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు వల్ల స్టార్టప్ పరిశోధనలు ఆవిష్కరణలు పెంచేందుకు వీలుగా పబ్లిక్ ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాలని బడ్జెట్లో నిర్ణయం తీసుకొని 50 యేళ్ల పాటు వడ్డీ లేని రుణాలు అందించేందుకు రూ" లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం వల్ల పరిశోధన అభివృద్ధి వేగవంతమై ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. దీర్ఘకాలిక దృష్టి తో రూపొందించిన బడ్జెట్ గుణాత్మక మార్పులతోభారత్ 2047 నాటికివికసిత భారత్ లక్ష్య సాధన దిశగా శీఘ్రతర వృద్ధితో అభివృద్ధి

# ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో ఉన్నతం విద్య అధోగతి

కంచే చేను మేస్తే అన్నట్లు ఉంది నియంత్రణ మండలి పరిస్థితి. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు గుర్తింపు ఇచ్చే సమయంలో యూజీసీ కొన్ని కఠిన నిర్ణయాలు తూచా తప్పకుండా పాటించాలి, లేనిచో ఇంకోసారి ఆ విశ్వవిద్యాలయాలకు గుర్తింపు రద్దు చేస్తారు. కానీ ఇలాంటి ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఇప్పుడు ప్రో వైస్ ఛాన్సలర్, ఛాన్సలర్, బోర్డు మెంబర్ లు అందరు గతంలో యూజీసీ లోను / ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత పదవులు వెలగబెట్టిన వారే. ప్రైవేటు విశ్వవిద్యాలయాల వెబ్సైట్ పరిశీలిస్తే ప్రతి ప్రైవేటు విశ్వవిద్యాలయంలో యూజీసీ, ఏఐసిటిఈ, న్యాక్, ఎన్బీఏ లో డైరెక్టర్లు, సలహాదారులు, పేరెన్నిక కలిగిన విశ్వవిద్యాలయాలలో ఉపకులపతిగా పనిచేసినవారు ఉంటున్నారు. వీరందరూ రిటైర్ అయిన తరువాత తమ కుటుంబంతో గడుపుతుంటారు తప్ప అక్కడకు వెళ్ళేది కేవలం రెండు నెలలకు ఒకసారి. వీరంతా మా బలమని ఈ విశ్వవిద్యాలయాలు విర్రవీగు తుంటాయి. వారికైతే ప్రభుత్వ మరియు యూజీసీ వివిధ విభాగాలలో పనిచేసిన అనుభవం ఉంది కాబట్టి నందిని పంది గా సులభంగా మార్చవచ్చు. కంచె చేను మేస్తే కాపు ఏమి చేయగలరు. పేరున్న కొన్ని విశ్వవిద్యాలయాలు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నారు. వీటికి దాదాపు ఒక్క హైదరాబాద్ నగరంలో సుమారు 25000 నుంచి 30000 మంది దాకా విద్యార్థులు హాజరవుతున్నారు. ఒకవైపు ప్రైవేటు విద్యను, సాంకేతిక విద్యను కట్టడి చేసాము, ప్రభుత్వ విద్య బలోపేతం చేసాము అని చెబుతున్న ప్రభుత్వం ఇప్పుడు ఏమి చేయలేని అచేతన స్థితిలో ఉంది. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో ఉన్న కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వరుసగా రెండుసార్లు న్యాక్ ఏ ౦౦ రేటింగ్తో గుర్తింపు పొందింది. 2024-2029 కాలానికి తిరిగి గుర్తింపు కోసం విశ్వవిద్యాలయం దరఖాస్తు చేసుకుంది, న్యాక్ తనిఖీ జనవరి 29 నుంచి 31, 2024 వరకు జరగాల్సి ఉంది. అనుకూలమైన రేటింగ్ను పొందడానికి కెఎల్ యు అధికారులు న్యాక్ ప్రతినిధుల మధ్య చర్చలు తనిఖీకి రెండు వారాల ముందు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. రెండు వారాల ముందే న్యాక్ కమిటీ సభ్యులు విజయవాడ ప్రయాణించారు, విమాన టిక్కెట్లు కేఎల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. రూ. 1.80 కోట్ల ఒప్పందం తో లంచం చర్చలు ముగిశాయి. న్యాక్ సమన్వయకర్త, తనిఖీ కమిటీకి అనుకూలమైన నివేదికను రూపొందించడానికి 1.30 కోట్లు చెల్లించారు. బృంద సభ్యునికి రూ. 3 లక్షలు, ల్యాప్టాప్ల సమన్వయకర్త పేరొందిన జవహర్లాల్ యూనివర్సిటీలో అధ్యాపకుడు ఢిల్లీ నివాసంలో రూ. 10 లక్షలు అడ్వాన్స్ ఇవ్వడం వంటివి ఉన్నాయి. తనిఖీ సమయంలో, కేఎల్ యూనివర్సిటీ ప్రతినిధులు 3.65 లేదా అంతకంటే ఎక్కువ రేటింగ్ను స్పష్టంగా అభ్యర్థించారు, ఇది విశ్వవిద్యాలయం ఏ౦౦ గ్రేడ్ను పొందేలా చూసుకుంది. మరిన్ని ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలు విద్యకు సంబంధం లేని బ్రోకర్లను కన్సల్టెన్సీలు ఆశ్రయించి అక్రిడేషన్ పొందుతున్నారు.గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో నియామకాలు లేకపోవడం, గవర్నమెంట్ యూనివర్సిటీల్లో కీలక విభాగాలు మూసివేతకు గురికావడం, రీసర్చ్ గ్రాంట్లు లేకపోవడం, అధికారంలో ఉన్న పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు, డొనేషన్ ఇచ్చిన ప్రైవేటు విశ్వ విద్యాలయాలకు కోట్లు గుమ్మరిస్తున్నారు. మేజర్, మైనర్ ప్రాజెక్టులు, సెమినార్ గ్రాంట్లు అన్నీ ఒక వర్గానికే చేరుతున్నాయి. డబ్బు ఇస్తే ఏదైనా సాధ్యపడుతుంది. పరిశోధన అటకెక్కింది, రీసెర్చ్ కామన్ఎంట్రన్స్ టెస్టులు సక్రమంగా నిర్వహించరు. ఉపకులపతుల నియామకాల్లో కాలయాపన, విశ్వవిద్యాలయాలలో చేరే సంఖ్య నామమాత్రంగా ఉంటుంది. ఏమాత్రం వసతులు లేని ఇరుకు గదుల్లో ఉన్న ప్రయివేటు యూనివర్సిటీలలో పట్టుమని పది ఎకరాల స్థలం ఉండదు కానీ వేలల్లో విద్యార్థులు ఉంటున్నారు. జనవరి నుంచి సామాజిక మాధ్యమాల ద్వారా కోట్లు ఖర్చు చేసి ప్రకటనలు ఇచ్చి విద్యార్థుల దగ్గర నుంచి లక్షలు వసూలు చేస్తున్నారు. ఫీజు నియంత్రణ ఉండదు, క్లాస్ నియంత్రణ ఉండదు. డబ్బు కడితే ఎప్పుడు కావాలన్నా, ఏ కోర్సు చేరాలన్నా సీటు దొరుకుతుంది. ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసే చాలా మంది అధ్యాపకులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో సీటు రాక దాదాపు ఐదు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రయివేటు యూనివర్సిటీలలో పీహెచ్డీ చేరుతున్నారు. అక్కడ వసతులు ఉండదు, రీసర్చ్ సూపర్వైజర్లు తరచూ మారుతుంటారు, ఎందులో పీహెచ్డీ చేశారో తెలియదు. సన్ రైజ్, బెస్ట్, జైపూర్ నేషనల్ యూనివర్సిటీ, శ్రీ సాయి, సత్యసాయి, జంబనియా, టైబ్రేవాలా, శ్రీ వెంకటేశ్వర గజ్రోల, శిక్ష ఓ అనుసంధాన్, మగధ, బుందేల్ ఖండ్, గోండ్వానా, జంబర్వాల్ ఇలా చాలా విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఎకరం భూమి ఉండదు కానీ అగ్రికల్చర్ యూనివర్సిటీ నడుపుతున్నారు. ఒక్క చెట్టు ఉండదు కానీ హార్టికల్చర్ యూనివర్సిటీ, ఏరో స్పెస్ టెక్నాలజీ, ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కోర్సులు నడిపిస్తున్నారు. వ్యవస్థలో కుక్క తోక ఆడించాలి కానీ తోక కుక్కను ఆడిస్తోంది. ఇబ్బడి ముబ్బడిగా అటానమస్ ఇచ్చి అకడమిక్స్ ను నీరుగార్చారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించడం లేదు కేవలం న్యాక్, ఎన్బీఏ క్రైటీరియా పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పట్టించుకోకపోతే రాబోయే రెండు మూడు సంవత్సరాలలో శాశ్వతంగా మూసివేసే ప్రమాదముంది. ఇటువంటి అనైతిక పద్ధతులతో మన ఉన్నత విద్యా వ్యవస్థ యొక్క సమగ్రతను దెబ్బతీస్తాయి. ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి విద్యా నైపుణ్యం ప్రమాణాలు నిలబెట్టడానికి త్వరిత నిర్ణయాత్మక చర్య అవసరం.

డా. యం. సురేష్ బాబు 9989988912

# వరుసగా రెండో రోజూ నష్టాల్లో సూచీలు

## సెన్సెక్స్ 213 పాయింట్లు, నిఫ్టీ 73 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ.. మన మార్కెట్లు నష్టాల్లో ముగియడం గమనార్హం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.
సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,271.28) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.60గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్టెల్, టైటాన్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారీ ఐస్క్రీమ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన లాట్టే




వుణే : అంతర్జాతీయ విస్తరణ ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచే అతిపెద్ద అత్యాధునిక ఐస్క్రీమ్ తయారీ కేంద్రాన్ని మహారాష్ట్రలోని వుణేలో ప్రారంభించడం గర్వంగా ఉందని లాట్టే ప్రకటించింది. లాట్టే గ్రూప్ ఛైర్మన్ డొంగే బిన్షిన్ తో కలిసి ఈ కేంద్రాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత్లో రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి షియోన్గ్ హో లీ , రాష్ట్ర ప్రభుత్వాధికారులు, కొరియా ప్రభుత్వాధికారులు, స్థానిక కొరియా అసోసియేషన్, సమూహ సభ్యులు, లాట్టే ఇండియా వ్యాపార ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. 60,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఈ కేంద్రం భారతీయ మార్కెట్పై లాట్టే నిబద్ధత, ఆవిష్కరణలపై వ్యూహాత్మక దృష్టి, సుస్థిర వృద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా లాట్టే గ్రూప్ ఛైర్మన్ మాట్లాడుతూ, ఉత్కృష్టత, ఆవిష్కరణలపై నిబద్ధతతో సదా మా ప్రయాణం సాగింది.

## జీసిసి మార్కెట్లో ఎడ్జ్ను కొనుగోలు చేసిన ఫినోమ్




గ్లోబల్ ఏఐ దిగ్గజం ఫినోమ్, బెంగళూరుకు చెందిన టాలెంట్ మొబిలిటీ మరియు రిసోర్స్ మేనేజ్మెంట్ సంస్థ ఎడ్జ్ను స్వాధీనం చేసుకుంది. ఈ కొనుగోలు ద్వారా ప్రొఫెషనల్ సర్వీసెస్ మరియు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ కోసం ఫినోమ్ యొక్క వర్క్ఫోర్స్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలు మరింత బలపడనున్నాయి. ఈ కొనుగోలు భారతదేశంలో ఫినోమ్ విస్తరణకు కీలకమైంది. సంస్థ వచ్చే రెండేళ్లలో హైదరాబాద్, విశాఖ, బెంగళూరులోని తమ కార్యాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా మరిన్ని కార్యాలయాలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఎడ్జ్ ఆంటాలజీలు మరియు ఆటోమేషన్ ఫ్రేమ్వర్క్ ద్వారా కంపెనీలు రిసోర్స్ మేనేజ్మెంట్ను మెరుగుపరచుకోవడంతో పాటు, తక్కువ సమయంలో సరైన ఉద్యోగులను ఖాళీగా ఉన్న స్థానాల్లో భర్తీ చేసుకోవచ్చు. కంపెనీలకు ఇది వ్యయపరంగా సమర్థతను పెంచడంతో పాటు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ మార్కెట్లో శక్తివంతమైన పరిష్కారాలను అందించగలుగుతుంది. ఫినోమ్ యొక్క ఏఐ మరియు టాలెంట్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలు సంస్థలకు పెద్ద ప్రయోజనం కలిగిస్తాయి, అని ఎవరెస్ట్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శరత్ హరి పేర్కొన్నారు. ఈ కొనుగోలు ఫినోమ్ యొక్క వ్యూహాత్మక ముందడుగును సూచిస్తుంది. ఫినోమ్ సీఈఓ మరియు సహ వ్యవస్థాపకులు మహే బాయిరెడ్డి వ్యాఖ్యానిస్తూ, ఏఐ మరియు ఆటోమేషన్ ద్వారా హెచ్ఆర్ టీమ్లు విస్తృత స్థాయిలో అద్భుతమైన అనుభవాలను అందించగలుగుతాయి. ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీలు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు మెరుగైన పరిష్కారాలను అందించేందుకు ఈ కొనుగోలు కీలకంగా మారింది అని తెలిపారు.

## హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్కు ఎన్ హెచ్ఏఐ నుండి 67.16 కోట్ల ప్రాజెక్టు

హైదరాబాద్: ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టింగ్ సేవలలో ప్రముఖ సంస్థ అయిన హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్ఎంపిఎల్) (బిఎస్ఇ: 532467) కు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ) నుండి ఒక కీలక ప్రాజెక్ట్ లభించింది. కంపెనీకి హులికుంటే ఫీ ప్లాజా వద్ద (సిహెచ్. 12.300) వినియోగదారుల రుసుము వసూలు సంస్థగా వ్యవహరించే అధికారం ఈ-టెండర్ ద్వారా పోటీ ధరపద్ధతిలో ఎల్ఓఏ (లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్) రూపంలో లభించింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 67.16 కోట్లు. ఇది కర్ణాటకలోని దోబస్పేట్ నుండి దొడబళ్ళావురం బైపాస్ వరకు (ఎన్ హెచ్ 648, పాత ఎన్ హెచ్-207) నాలుగు లేన్ల రహదారి విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించినది. ఇటీవల, సంస్థ తన బోర్డు స్వేర్ పోర్ట్ షిప్యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ను హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్తో విలీనం చేయడానికి సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ విలీనం ద్వారా వ్యాపార సామర్థ్యాలను సమీకరించడం, మరియు అన్ని ప్రయోజనదారులకు మెరుగైన లాభదాయకత అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా, సంస్థ మౌలిక వనరుల ఇపిసి కాంట్రాక్టింగ్ విభాగంలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఇపిసి కాంట్రాక్టులను దృష్టిలో ఉంచుకుని, ప్రొఫెషనల్ సేవలను అందించేందుకు హెచ్ఎంపిఎల్ సిద్ధంగా ఉంది. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా మౌలిక వనరుల రంగంలో మరింత పురోగమించేందుకు ఈ ప్రాజెక్ట్ కీలకమైన మైలురాయి కానుంది.

## ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ ప్రారంభం

ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ ఈ రోజు తన కొత్త ఫండ్ ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ (వ్యాపార చక్రాల ఆధారిత పెట్టుబడి థీమ్ను అనుసరించి ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్) ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన ప్రశంసలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తుంది, ఆర్థిక వ్యవస్థలోని వ్యాపార చక్రాల యొక్క వివిధ దశలలో వివిధ రంగాలు మరియు స్టాక్ల మధ్య డైనమిక్ కేటాయింపుల ద్వారా వ్యాపార చక్రాలను స్వారీ చేయడంపై దృష్టి పెడుతుంది. ఇది ఆర్థిక, వ్యాపారం మరియు కంపెనీ జీవితచక్రాలపై దృష్టి సారించే సంపూర్ణ పెట్టుబడి విధానాన్ని అవలంబిస్తుంది. లాంచ్లో , ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ ఫండ్ మేనేజర్ ఆదిత్య ఖేమానీ మాట్లాడుతూ ప్రతి వ్యాపార చక్రం ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఇన్వెస్కో వద్ద, గ్రా వృద్ధి, ద్రవ్యోల్బణం మరియు క్రెడిట్ సైకిల్స్ వంటి స్థూల ధోరణులు రంగాలు, థీమ్లు మరియు స్టాక్లను గణనీయంగా ప్రభావితం చేస్తాయని మేము అర్థం చేసుకున్నాము. దాని స్టాక్ పనితీరును నడపడంలో కంపెనీ జీవితచక్రాన్ని గుర్తించడం కూడా అంతే ముఖ్యమైనది. అందువల్ల, ఆర్థిక మరియు మార్కెట్ చక్రాలను అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, విజయానికి సిద్ధంగా ఉన్న అవకాశాలను గుర్తించడానికి కంపెనీ జీవితచక్రం యొక్క ప్రస్తుత దశను కూడా అధ్యయనం చేయడం వివేకంఅన్నారు.

## ఊబకాయం ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరికి నిర్లక్ష్యం




గుండెకవాటాల వ్యాధులు (సీవీడీ) ప్రపంచవ్యాప్తంగా, మన దేశంలోనూ మరణాలకు ప్రధాన కారణం అవుతున్నాయి. వీటికి ప్రధాన కారణం ఊబకాయం. అది మనదేశంలో తీవ్రంగా ఉంది. నోవోనార్డిస్క్ తాజాగా 2వేల మంది ఊబకాయులు, 300 మంది వైద్యులతో ఒక పరిశోధన చేసింది. దేశంలో ఊబకాయం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, అవగాహన లేమి, దాని నియంత్రణ వ్యూహాలపై చర్చించారు. దేశంలో పెరుగుతున్న గుండెకవాటాల వ్యాధి సమస్యలకు ఇది ఉపయోగపడుతుంది.
దేశంలోని ఊబకాయుల్లో మూడోవంతు మంది తమది సాధారణ బరువే అనుకుంటారు. ఊబకాయం తీవ్రతపై చాలామందికి అవగాహన లేదని, దానివల్ల వారి గుండెఆరోగ్యంపై ప్రభావం పడుతోందని వైద్యులు అంటున్నారు.
దీనిపై కిమ్స్ ఆస్పత్రి గుండెవైద్య నివుణుడు డాక్టర్ రాజేంద్రకుమార్ జైన్ మాట్లాడుతూ, ఊబకాయానికి, గుండెఆరోగ్యానికి మధ్య సంబంధాన్ని కాదనలేం.
అధికబరువు వల్ల గుండెపై ఒత్తిడి పెరిగి.. గుండెపోటు, స్ట్రోక్, గుండెకవాటాల వ్యాధి ముప్పు పెరుగుతుంది. బరువు తగ్గించడం, త్వరగాచికిత్స చేయడంతోనే ఈ పరిణామాలను నివారించడంలో కీలకం అని చెప్పారు.

## 70,000 మంది మహిళలు బాలికలకు ఎంజి సేవా సామాజిక సాధికారత



భారతదేశ ఆటోమోటివ్ రంగంలో ప్రముఖ పేరున్న జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, దాని ప్రధాన చొరవ 'ఎంజి సేవా' ద్వారా సామాజిక మార్పును నడిపిస్తోంది. కంపెనీ మొదటి కారును విడుదల చేయడానికి ముందే ప్రారంభించబడిన ఎంజి సేవా సాంప్రదాయ సరిహద్దులను అధిగమించే సామాజిక అభ్యున్నతి దార్శనికతను కలిగి ఉంది. దాని ప్రధాన భాగంలో,ఎంజి సేవా విద్య మరియు పరిశుభ్రత ప్రాప్యతలో అంతరాలను తగ్గించడంపై దృష్టి పెడుతుంది, ముఖ్యంగా బాలికా విద్య మరియు మహిళా సాధికారతపై దృష్టి పెడుతుంది. 2024 లో మాత్రమే, ఈ చొరవ 1.2 లక్షలకు పైగా లబ్ధిదారుల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపింది, వారిలో 70,000 మందికి పైగా మహిళలు. అధునాతన అభ్యాస అవకాశాలను పొందడం, ప్రారంభ అక్షరాస్యతను పెంపొందించడం మరియు తల్లుల విద్యకు మద్దతు ఇవ్వడం ద్వారా, ఎంజి సేవా యువతులు మరియు వారి కుటుంబాలలో ఆకాంక్షలను పెంపొందిస్తుంది మరియు సామర్థ్యాన్ని అన్లాక్ చేస్తుంది. ఈ కార్యక్రమం యొక్క సమగ్ర అభివృద్ధి విధానం విద్యకు మించి విస్తరించి, వ్యక్తిగత వృద్ధి, సమాజ ఆరోగ్యం మరియు సమ్మిళితత్వం యొక్క కీలకమైన అంశాలను పరిష్కరిస్తుంది. కేంద్రీకృత జోమాట్లాడుతూ క్యాలు ప్రత్యేకమైన అవసరాలున్న పిల్లలకు సమ్మిళిత అవకాశాలను సృష్టిస్తాయి, వారి విద్యా ప్రయాణాలలో మరియు అంతకు మించి అభివృద్ధి చెందడానికి మరియు విజయం సాధించడానికి వారికి సాధికారత కల్పిస్తాయి. ఈ చొరవపై సిఈఓఎమెరిటస్ రాజీవ్ చాబా మాట్లాడుతూ జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాలో కమ్యూనిటీ ఒక ప్రధాన బ్రాండ్ స్తంభం, మరియు ప్రజల పట్ల మా సంరక్షణ మా కస్టమర్లు మరియు ఉద్యోగులకు మించి ఉంటుంది. మా స్వచ్ఛంద సమాజ సేవా కార్యక్రమం, సేవా, మా మొదటి కారును ప్రారంభించటానికి ముందే రూపొందించబడింది. మహిళా సాధికారత మరియు బాలికల విద్య రంగాలలో సానుకూల ప్రభావాన్ని సృష్టించే లక్ష్యంతో, సేవా కింద, గత సంవత్సరంలో దేశవ్యాప్తంగా 70,000 మందికి పైగా మహిళలకు మద్దతు ఇచ్చాము. మా దృష్టి సరళమైనది కానీ శక్తివంతమైనది - 'మేము అమ్మే కార్ల మాదిరిగానే మహిళలకు మద్దతు ఇవ్వడం'. అర్థవంతమైన మార్పును నడిపించడానికి మరియు అందరికీ ప్రకాశవంతమైన, మరింత సమానమైన భవిష్యత్తుకు దోహదపడటానికి మేము ప్రయత్నిస్తామన్నారు.

## ఏఐ మెంటర్తో గ్రేట్ లెర్నింగ్ కొత్త లెర్నింగ్

బెంగళూరు, , 2025: ప్రొఫెషనల్ లెర్నింగ్ మరియు అప్స్కిల్లింగ్లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న గ్రేట్ లెర్నింగ్, ఏఐ మెంటర్ మరియు ఏఐ టీచర్లను ప్రారంభించడంతో దాని వృద్ధి యొక్క తదుపరి దశను చార్ట్ చేయడానికి ని ఉపయోగించుకుంటోంది. ఈ పురోగతి ఏఐ ఆవిష్కరణలు మొత్తం డిజిటల్ లెర్నింగ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి, అధిక-నాణ్యత విద్యను వ్యక్తిగతీకరించిన, ప్రాప్యత చేయగల, సరసమైన మరియు ప్రపంచవ్యాప్తంగా అభ్యాసకులకు స్కేలబుల్గా చేస్తాయి.ఏఐ మెంటర్తో, ప్రతి అభ్యాసకుడు ప్రతి దశలోనూ వారి అభ్యాస ప్రయాణంలో వారికి మద్దతు ఇవ్వడానికి వారి స్వంత వ్యక్తిగత లెర్నింగ్ కోచ్ను పొందుతారు. ఇది 24/7 సందేహ నివృత్తితో మరియు ప్రాజెక్టులపై పనిచేసేటప్పుడు దశలవారీ మార్గదర్శకత్వంతో నిరంతరాయ అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. కోడింగ్ చేస్తున్నప్పుడు ఒక అభ్యాసకుడు చిక్కుకుపోతే, ఏఐమెంటర్ రియల్-టైమ్ కోడింగ్ మద్దతును అందిస్తుంది, తద్వారా వారు నేరుగా సమాధానాన్ని వెల్లడించకుండా సరైన పరిష్కారం వైపు మళ్లించబడతారు. ఇది -ఆధారిత మాక్ ఇంటర్వ్యూల ద్వారా వారిని ఉద్యోగానికి సిద్ధంగా ఉంచుతుంది, వాస్తవ ప్రపంచ ఉద్యోగ ఇంటర్వ్యూ దృశ్యాలను అనుకరించడానికి, ఇది అభ్యాసకులు ఇంటర్వ్యూలను ఛేదించడానికి వారి విశ్వాసాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

## పాలసీ బజార్ భాగస్వామ్యంతో పి.ఎన్.బి. మెట్లైఫ్ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్


గురుగ్రాం : పి.ఎన్.బి. మెట్లైఫ్, భారత దేశంలోని అగ్రశ్రేణి బీమా కంపెనీల్లో ఒకటి. ప్రస్తుతం పాలసీబజార్ భాగస్వామ్యంతో కలిసి పి.ఎన్.బి. మెట్లైఫ్ ఆవిష్కరిస్తోంది స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్. ఇది ఒక యూనిట్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పెన్షన్ ప్లాన్. తమ రాబోయే సంవత్సరాలను బంగారుమయం చేసుకోవాలని భావించే వ్యక్తులకు సహాయకారిగా ఇది రూపొందించబడింది ఈ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ అనేది 40 నుంచి 50 సంవత్సరాల నడుమ ఉండే వ్యక్తుల కోసం రూపొందించినది మరియు ముందస్తు పదవీ విరమణ ప్రణాళికకు అనువైన విధానం కూడా అందుబాటులో ఉంటుంది. మెచ్యూరిటీ అయిన వెంటనే వినియోగదారులు తక్షణ యాన్యుటీ తీసుకునే వెసులుబాటు ఉంది లేదా కొన్ని సంవత్సరాలపాటు వాయిదా వేసుకునే సదుపాయం ఉంది. దీనికి అదనంగా మెచ్యూరిటీ మొత్తంలో 60% వరకు పన్ను-రహిత ఏకమొత్తంగా ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ రెండు ఫండ్స్తో కలిసి వస్తుంది. అవి : పెన్షన్ మిడ్ క్యాప్ ఫండ్ మరియు పెన్షన్ బాండ్ ఫండ్. ఈ రెండు ఫండ్స్ ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 14, 2025 వరకు ఎన్.ఎ.వి.10 చొప్పున అందుబాటులో ఉంటాయి. కొత్త పథకం ఆవిష్కరణ సందర్భంగా పి.ఎన్.బి. మెట్లైఫ్ ఎం.డి. సి.ఇ.ఒ. సమీర్ బన్సల్ మాట్లాడుతూ, భారత దేశంలో పెద్ద వయసున్నవారి సంఖ్య పెరుగుతోంది. 2050 నాటికి వీరి జనాభా శాతం దాదావు రెట్టింపు అవుతుందని అంచనా. ఈ జనాభా మార్పు పరిణామం, ఆయుర్దాయం పెరగడం కలిపి ప్రతి ఒక్కరూ జీవితంలో వీలైనంత త్వరగా పదవీ విరమణ ప్రణాళిక రూపొందించుకోవాల్సిన ముఖ్య అవసరాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ కోసం పాలసీబజార్తో భాగస్వామ్యం అవడం ద్వారా, మేము పదవీవిరమణ సమయ ప్రణాళికలు మరింత మంది ప్రజలకు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా డిజిటల్ ప్లాట్ఫాంలలో చురుగ్గా ఉంటూ పదవీ విరమణ ప్రణాళికలకు సరైన ఆర్థిక మార్గనిర్దేశం కోసం వెతుకుతున్న వారికి అనువుగా రూపొందించాం. కలిసికట్టుగా జీవితాన్ని ముందుకు తీసుకెళదాం అనే మా ముఖ్య ఉద్దేశాన్ని ఇది సమ్మిళితం చేస్తుంది. సురక్షితమైన మరియు సంతృప్తికరమైన భవిష్యత్తు కోసం సమష్టి సహకారంతో మరియు నమ్మకంతో ప్రణాళిక చేసుకునే అవకాశాలను బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు.

## తొలి టీవీఎస్ డీలర్షిప్ను ప్రారంభించిన ఎంఎస్ఏ గ్రూప్




హైదరాబాద్: 1915లో కార్యకలాపాలను ప్రారంభించిన, ఆటోమోటివ్ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిన ఎం ఎస్ఏ గ్రూప్, హైదరాబాద్లో తమ తొలి టీవీఎస్ డీలర్షిప్ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ అత్యాధునిక 3 సౌకర్యం (అమ్మకాలు, సేవ మరియు విడిభాగాలు) ప్రస్తుత మరియు భవిష్యత్ టీవీఎస్ కస్టమర్లకు సౌకర్యవంతమైన మరియు మెరుగైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.
భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన టీవీఎస్ మోటర్ కంపెనీ, హైదరాబాద్లో తమ అధీకృత ప్రధాన డీలర్షిప్గా ఎం ఎస్ఏ టీవీఎస్ను స్వాగతించడానికి సంతోషిస్తుంది. ప్రపంచ స్థాయి ఉత్పత్తులు మరియు కస్టమర్ సేవలను అందించడంలో టీవీఎస్ నిబద్ధతను కొత్త షోరూమ్ ప్రతిబింబిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రాంక్ జోషి (జనరల్ మేనేజర్ - సేల్స్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - షోరూమ్ ప్రారంభోత్సవం చేయగా, విశాల్ విక్రమ్ సింగ్ (ఏరియా సేల్స్ మేనేజర్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - అత్యాధునిక వరాప్ ప్రారంభోత్సవం, వరుణ్ గుప్తా (ఏరియా సర్వీసెస్ మేనేజర్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - పార్ట్స్ కౌంటర్ ప్రారంభోత్సవం చేశారు.

## మార్పును ప్రేరేపించేలా గాంత్ పే ధ్యాన్





ముంబై : భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్న నేపథ్యంలో క్యాన్సర్ సంరక్షణకు అడ్డంకులను అధిగమించడం చాలా ముఖ్యం. ఎందుకంటే చాలా కేసులను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. 75% మంది భారతీయ మహి ళలు స్క్రీనింగ్లను చేయించుకోకపోవడం లేదా నిర్లక్ష్యం చేయడం చేస్తున్నారని, 60% మంది స్నేహితులు, కుటుంబ సభ్యులతో రొమ్ము క్యాన్సర్ గురించి చర్చించడంలో అసౌకర్యంగా భావిస్తున్నారని ఒక సర్వే తెలిపింది. 'గాంత్ పే ధ్యాన్' (గడ్డలపై దృష్టి పెట్టండి) ప్రచారం ద్వారా, మహిళలు ఈ విధమైన స్క్రీనింగ్ లను చేయించుకోవడాన్ని, దాని గురించి చర్చించడాన్ని టాటా ట్రస్ట్స్ ప్రోత్సహిస్తోంది. తాము చేసే ఆహారంలో గడ్డలను (ముద్దగా మారడం, ఉండలు) నివారించడానికి వారు చేసే శ్రద్ధను వారి రొమ్ముల ముద్దలను తనిఖీ చేయడానికి కూడా విస్తరించాలని ఇది సూచిస్తుం ది. సాధారణ వంటగది పనిని స్వీయపరిశీలన, సాధికారత చర్యగా మారుస్తోంది. ఈ భారీ స్థాయి ప్రచారం ఇటీవల 'గాంత్ పే ధ్యాన్' వంట పుస్తకం ఆవిష్కరణతో ముగిసింది. ఇది 'మార్పును ప్రేరేపించడం, ఒకసారి ఒక వంటకం' అనే ప్రత్యేక ఉద్దేశ్యంతో వంటకాల తయారీలను కలిగి ఉన్న మొట్టమొదటి ప్రయ త్నం. ఇది ఆన్లైన్లో అందుబాటులో ఉంది. ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ వంటల పుస్తకం సహజంగా ముద్దలు కట్టేందుకు దారితీసే వంటకాలతో రూపొందించబడింది. ఈ వంటకాలను మాస్టర్ చెఫ్లు పిప్ర ఖన్నా, శాంతా శర్మా, అలాగే చెఫ్లు అనన్య బెనర్జీ, శైలజా ఏచూరి, ప్రియా గుప్తా, వరప్రసాద్ కార్త్యేని, లేబా అఫ్షలతో సహా ప్రచార కర్తలుగా మారిన నివుణులైన భారతీయ చెఫ్ల నుండి సేకరించారు.
ఈ వంటల పుస్తకాన్ని ప్రముఖ పోషకాహార నివుణురాలు రుజుతా దివేకర్, ప్రముఖ రొమ్ము క్యాన్సర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేంద్ర బద్వే సమీక్షించారు. టాటా ట్రస్ట్స్ నుండి శిల్పి ఘోష్ నిర్వహించిన పాడ్కాస్ట్లో రొమ్ము క్యాన్సర్, మహిళల శ్రేయస్సు పోషకాహారం అనే అంశాలను అన్వేషించారు. ఈ వంటల పుస్తకం గత సంవత్సరం ట్రస్ట్స్ ప్రారం భించిన చెఫ్ సంజీవ్ కపూర్ నటించిన 'సామాజిక ప్రయోగం' చిత్రం 'గాంత్ పే ధ్యాన్' యొక్క పొడిగింపు. ఇది దేశవ్యాప్తంగా యువతలో, ఈ రంగంలో పని చేసే నివుణులలో గణనీయమైన ఆసక్తిని రేకెత్తించింది.

## ఈటిఓ మోటర్స్తో చేతులు కలిపిన ఫ్లిక్స్బస్




హైదరాబాద్ : ప్రపంచ ట్రావెల్-టెక్ లీడర్ అయిన ఫ్లిక్స్బస్ ఇండియా , భారతదేశంలో తమ మొదటి ఎలక్ట్రిక్ బస్సు మార్గాన్ని ప్రారంభించడంతో తమ తొలి వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకుంది, ఇది 2 ఉద్గారాలను తగ్గించడం మరియు పర్యావరణ అనుకూల ప్రయాణ అవకాశాలను ప్రోత్సహించడం అనే దాని నిబద్ధతలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. ఈటిఓ మోటర్స్ భాగస్వామ్యంతో ఫ్లిక్స్బస్ ఇండియా చేపట్టిన ఈవీ బస్సు కార్యకలాపాలను హైదరాబాద్లోని ఐటీసీ కాకతీయ హోటల్లో తెలంగాణ ప్రభుత్వ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని జర్మన్ రాయబార కార్యాలయంలో డిజిటల్ మరియు రవాణా కౌన్సెలర్ శ్రీ అలెగ్జాండర్ రెక్; థండర్ ప్లస్ సీఈఓ మరియు ఈటిఓ గ్రూప్ గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ రాజీవ్ వైఎస్ఆర్ మరియు ఫ్లిక్స్బస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సూర్య ఖురానా కూడా హాజరయ్యారు.
ఈ ప్రారంభోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఫ్లిక్స్బస్ మరియు ఈటిఓ మోటర్స్ కలిసి సాంకేతిక ఆధారిత ప్రత్యామ్నాయంతో తెలంగాణ మరియు దక్షిణ భారత దేశంలోని ప్రజల సుదూర పర్యావరణ అనుకూల ప్రయాణ అవసరాలను తీరుస్తాయి. రెండు కంపెనీలకు మేము అభినందనలు తెలియజేస్తున్నాము మరియు దేశవ్యాప్తంగా ఈ-బస్సుల స్వీకరణను వేగవంతం చేయడంలో వారు సహాయపడతారని ఆశిస్తున్నాము అని అన్నారు.

## లవ్డ్ బై డివోటీస్ను ప్రారంభించిన మేక్ మైట్రిప్




గురుగ్రామ్ : భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసింది, యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్ మైట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుక్కింగ్స్ 3 ఆర్థిక సంవత్సరం 25లో 10% భాగస్వామం కలిగి ఉన్నాయి. ప్లాట్ ఫాంలో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46% పెరిగాయి, ఇది విశ్రాంత ప్రయాణాని కంటే విలక్షణంగా ఉండే ఎంతో అర్థవంతమైన మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన ప్రయాణాల కోసం ప్రయాణికులలో పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. తమ అవసరాలకు తగిన విధంగా సదుపాయాలతో ఉన్న సరైన బసను కనుగొనడం వారికి ప్రాధాన్యతగా మారింది. బసను గుర్తించడం సులభతరం చేయడానికి, మేక్ మై ట్రిప్ లవ్డ్ బై డివోటీస్ ను పరిచయం చేసింది, దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450+ హోటల్స్ మరియు హోమ్ స్టేస్ యొక్క కలక్షన్ ఉంది. ఆధ్యాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణికులు సౌకర్యం, సౌకర్యం మరియు పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుంది. ఈ పురోగతి గురించి, అంకిత్ ఖన్నా, ఛీఫ్ ప్రోడక్ట్ ఆఫీసర్-హోటల్, గ్రోత్ ఎమర్జింగ్ బిజినెసెస్ మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, రైలు మరియు ఎయిర్ ల కనక్టివిటీతో భారతదేశపు ఆధ్యాత్మిక గమ్యస్థానాలను చేరుకోవడం ఇంతకు ముందు కంటే సులభమైంది. నిజమైన ప్రయాణికుల అభిప్రాయాలు, టెక్నాలజీని వినియోగించి అభివృద్ధి చేయబడిన ఇది ప్రయాణికులు సరైన బసను కనుగొనడంలో సహాయపడుతుంది. లక్ష్యం సాధారణం- ప్రణాళికా ఒత్తిడ్ని తొలగించడం. అందువలన భక్తులు నిజంగా ఏది ప్రాధాన్యత గల తమ విశ్వాసం మరియు అనుభవం పైన దృష్టి కేంద్రీకరిస్తారు. అని అన్నారు.

### పశ్చిమ బెంగాల్లో అంబుజా నియోటియా గ్రూప్

## రూ.15,000 కోట్లకు పైగా పెట్టుబడి



కోల్కతా 5: తూర్పు భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ అంబుజా నియోటియా గ్రూప్, రాబోయే ఐదు సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్లో ఛ15,000 కోట్లకు పైగా ప్రతిష్టాత్మక పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. ఈ పెట్టుబడులు ఆరోగ్య సంరక్షణ, ఆతిథ్యం, పర్యాటకం, నివాస మరియు వాణిజ్య రియల్ ఎస్టేట్ మరియు దాని రకమైన మొట్టమొదటి గోల్ఫ్-నేపథ్య టౌన్షిప్లో విస్తరించి, రాష్ట్ర ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధికి గ్రూప్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. కోల్కతాలో జరిగిన 8వ బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్లో మాట్లాడుతూ, అంబుజా నియోటియా గ్రూప్ ఛైర్మన్ హర్షవర్ధన్ నియోటియా, వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించినందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు దాని నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, పెరుగుతున్న మౌలిక సదుపాయాలు మరియు ఆసియా మార్కెట్లకు సామీప్యతతో సహా బెంగాల్ యొక్క వ్యూహాత్మక ప్రయోజనాలను హైలైట్ చేశారు. గౌరవనీయ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నుండి చురుకైన పాలన మరియు మద్దతును కూడా ఆయన గుర్తించారు, ఇది ఈ ప్రాంతంలో పెట్టుబడి అవకాశాలను ఉత్ప్రేరకపరచడంలో సహాయపడింది.

## ఐపీవో కోసం అట్లాంటా ఎలక్ట్రికల్స్ సెబీకి డీఆర్హెచ్పీ

2024 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి పరిమాణంపరంగా పవర్, ఆటో, ఇన్వర్టర్ డ్యూటీ ట్రాన్స్ఫార్మర్ల తయారీకి సంబంధించి భారత్లోనే అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటైన (మూలం: క్రిసిల్ రిపోర్ట్) అట్లాంటా ఎలక్ట్రికల్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం మార్కెట్ల నియంత్రణ సెబీకి పత్రాలను దాఖలు చేసింది. భారత్లో 200 మెగా వోల్ట్-యాంప్ (ఎంవీయే) మరియు 220 కిలోవోల్టు వరకు సామర్థ్యాలుండే ట్రాన్స్ఫార్మర్లను తయారు చేస్తున్న అతి కొద్ది సంస్థల్లో అట్లాంటా ఎలక్ట్రికల్స్ కూడా ఒకటి దీని ప్రకారం రూ. 400 కోట్ల వరకు షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 38,10,895 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. అర్హత కలిగిన ఉద్యోగులకు కూడా షేర్లలో కొంత భాగం రిజర్వ్ చేయబడుతుంది. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 2గా ఉంటుంది. కృపేష్భాయ్ నరహరిభాయ్ పటేల్, నిరాళ్ కృపేష్భాయ్ పటేల్, అమిష్ కృపేష్భాయ్ పటేల్, తన్మయ్ సురేంద్రభాయ్ పటేల్, నరహరిభాయ్ ఎస్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, పటేల్ ఫ్యామిలీ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్, నిరాళ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, అమిష్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, తన్మయ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్ మరియు అట్లాంటా యూహెచ్వీ ట్రాన్స్ఫార్మర్స్ ఎల్ఎల్పీ ఈ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నాయి.

### మూడోత్రైమాసికంలో కన్సాలిడేటెడ్

## ఆదాయం రూ. 4,807 కోట్లు




భారతదేశంలోని ప్రముఖ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఈ మూడోత్రైమాసికం లో రూ. 5,023 కోట్లు మరియు గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ. 3,974 కోట్లుగా ఉన్న ఏకీకృత మొత్తం ఆదాయాన్ని రూ. 4,807 కోట్లుగా నివేదించింది. మూడోత్రైమాసికం లో లావాదేవీ ఛార్జీల నుండి ఏకీకృత ఆదాయం రూ. 3,445 కోట్లుగా ఉంది, నగదు మార్కెట్ మరియు ఉత్పన్నాల విభాగంలో వాల్యూమ్లలో తగ్గుదల కారణంగా 4% వరుస తగ్గుదల. ఏకీకృత ప్రాతిపదికన, మూడోత్రైమాసికం లో మొత్తం వ్యయం 17% తగ్గి రూ. 1,084 కోట్లకు చేరుకుంది. డిసెంబర్ 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలలకు, ఏకీకృత మొత్తం ఆదాయం సంవత్సరానికి 30% పెరిగి రూ. 14,780 కోట్లకు చేరుకుంది మరియు 25 మూడోత్రైమాసికంకి నికర లాభం రూ. 9,538 కోట్లు. 25 మూడోత్రైమాసికంలో ఒక్కో షేరుకు ఆదాయం (వార్షికం కానిది) 924లో రూ. 23.51 నుండి రూ. 38.54కి పెరిగింది, బోనస్ ఈక్విటీ షేర్ల జారీని పరిగణనలోకి తీసుకున్న తర్వాత.

## భారత్ టెక్స్ 2025లో భాగస్వామిగా గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్

భారతదేశంలోని అతిపెద్ద వస్త్ర మరియు దుస్తుల తయారీదారులు మరియు ఎగుమతిదారులలో ఒకటైన గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వస్త్ర ఈవెంట్లలో ఒకటైన భారత్ టెక్స్ 2025లో సుస్థిరత భాగస్వామిగా తన అనుబంధాన్ని ప్రకటించింది. గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్, స్థిరత్వం కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, ఒక ప్రధాన వ్యాపార వ్యూహం. భారత్ టెక్స్ 2025లో స్థిరత్వ భాగస్వామిగా, బాధ్యతాయుతమైన మరియు స్థితిస్థాపక వస్త్ర తయారీ భవిష్యత్తును రూపొందించే అంతర్దృష్టులను పంచుకోవడం, ప్రపంచ వాటాదారులతో సహకరించడం మరియు సంభాషణలను నడిపించడం కోసం మేము ఎదురుచూస్తున్నాము అని గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్ వైస్-చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శి వరామకృష్ణన్ గణపతి అన్నారు.

## బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ని ప్రారంభించిన బజాజ్ ఫిన్సర్వ్

ముంబై : బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసి బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్. ఫండ్ సబ్స్క్రిప్షన్ కోసం ఫిబ్రవరి 6, 2025న తెరవబడి ఫిబ్రవరి 20, 2025 న ముగుస్తుంది. బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ మోహన్ మాట్లాడుతూ , బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ ఇన్వెస్టర్లకు పట్టించుకోని ఆస్తులలో దాచిన విలువను అన్లాక్ చేయడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఆకర్షణీయమైన ధరలకు మరియు వాటి అంతర్లీన విలువకు దిగువన అందుబాటులో ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇది విరుద్ధమైన వ్యూహాన్ని ఉపయోగిస్తుంది, అన్ని మార్కెట్ విభాగాలలో వృద్ధిని సంగ్రహించడం లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో వారి వ్యాపార చక్రాల సమయంలో పూర్తిగా కార్యరూపం దాల్చడానికి అవకాశాలను అనుమతిస్తుంది. కేవలం రాబడిని కోరుకోవడం కంటే, మేము వ్యూహాత్మక అంతర్దృష్టి మరియు క్రమశిక్షణతో స్థిరమైన సంపదను నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ 9 వేరియంట్ల బుకింగ్లు

ముంబై : పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా వేరియంట్ల యొక్క దశలవారీ ఉత్పత్తి ని ఆరంభమైందని ప్యాక్ త్రీ కోసం డెలివరీలు మార్చి 2025 మధ్యలో ప్రారంభమవుతాయి; జూన్ మరియు ఆగస్టు 2025 మధ్య అన్ని ఇతర ప్యాక్లు మధ్య డెలివరి చేయనున్నట్టు తెలిపింది. మహీంద్రా యొక్క ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్యువి లు ప్రపంచాన్ని తలపించే ఫీచర్లతో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేశాయి, ఇది అల్టిమేట్ ఇండియా ప్రైడ్ మూమెంట్గా నిలిచింది. బహుళ ధరల వద్ద ఈ వరల్డ్ బీటర్లను యాక్సెస్ చేయాలనుకునే కస్టమర్ల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన కారణంగా, మహీంద్రా ఎక్స్ఈవీ 9 ఈ మరియు బిఈ 6 క్క పూర్తి లైనప్ ఫిబ్రవరి 14, 2025, నుండి బుకింగ్కు అందుబాటులో ఉంది, దని మహేంద్ర ప్రకటించింది.

# లిబియా నుండి 18 మంది భారతీయులు వెనక్కి


లిబియాలోని బెంఘాజీలో చిక్కుకున్న 18 మంది భారతీయ పౌరులను లిబియాలోని భారత రాయబార కార్యాలయం సమిష్టి ప్రయత్నాల ద్వారా విజయవంతంగా స్వదేశానికి తీసుకువచ్చారు. భద్రతా సమస్యల కారణంగా ఈ వ్యక్తులు అనేక వారాలుగా దేశంలోనే చిక్కుకున్నారు.
విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్లో ఈ పరిణామాన్ని ధృవీకరించారు, లిబియాలోని బెంఘాజీ నుండి 18 మంది భారతీయ పౌరులు తిరిగి రావడానికి లిబియాలోని భారత రాయబార కార్యాలయం దోహదపడింది అని పేర్కొన్నారు. కార్మికుల భద్రతను నిర్ధారించడానికి భారత రాయబార కార్యాలయం స్థానిక లిబియా అధికారులతో కలిసి పనిచేసిందని మరియు అవసరమైన ప్రయాణ పత్రాలు మరియు అధికారాలను పొందడంలో వారికి సహాయం చేసిందని ఆయన పేర్కొన్నారు.
ఉపాధి అవకాశాలను హామీ ఇచ్చి చిక్కుకున్న వ్యక్తులు లిబియాకు ప్రయాణించారు, కానీ తరువాత వారు క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్నారు. వారి కేసులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని మరియు సజావుగా స్వదేశానికి తిరిగి పంపే ప్రక్రియను నిర్ధారించడానికి రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది. ముఖ్యంగా, అదే బృందం నుండి ముగ్గురు వ్యక్తులు అక్టోబర్ ప్రారంభంలోనే భారతదేశానికి తిరిగి వచ్చారు. లిబియా అధికారుల వేగవంతమైన ప్రతిస్పందన మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జైస్వాల్, లిబియా అధికారుల మద్దతు మరియు సహకారానికి ధన్యవాదాలు అని అన్నారు. విదేశాలలో ఉన్న భారతీయులందరి భద్రత మరియు సంక్షేమాన్ని నిర్ధారించడంలో భారత ప్రభుత్వం నిబద్ధతను కూడా ఆయన పునరుద్ఘాటించారు.



# మా విధానాలలో స్ఫూర్తి నేషన్ ఫస్ట్

## కాంగ్రెస్ ది ఫ్యామిలీ ఫస్ట్ విధానం

● ప్రజల మధ్య చిచ్చు పెట్టే లా కాంగ్రెస్ ప్రయత్నం ● రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై మాట్లాడిన ప్రధాని మోడీ ● సబ్కా సాథ్, సబ్కా వికాస్ గురించి కాంగ్రెస్ అర్థం చేసుకోలేదని ఎద్దేవా ● ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటుతనాన్ని తొలగించాలన్న అంబేద్కర్ ● గత ప్రభుత్వాలు ఆదిశగా ప్రయత్నాలు చేయలేదని విమర్శలు ● స్కిల్ డెవలప్మెంట్తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం జరుగుతోంది



న్యూఢిల్లీః సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటుతనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు..
కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్తో దారుణంగా వ్యవహరించింది వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేకపోయారు భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని మోడీ సమాధానమిచ్చారు. సబ్ కా సాత్ కాంగ్రెస్కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు.. మేం స్కిల్ డెవలప్మెంట్తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్కా సాత్ సబ్కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్లు నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్జెండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని వెల్లడించారు.

# ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగశాలగా ఉక్రెయిన్..!



ఉక్రెయిన్ : ఉక్రెయిన్పై రష్యా దళాలు మిత్రదేశాల ఆయుధాలకు పదునుపెట్టి మరీ ఎక్కుపెడుతున్నాయి. తాజాగా ఉత్తర కొరియాకు చెందిన క్షిపణులను ప్రయోగించింది. కానీ, ఇవి అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించడం చూసి సైనిక నిపుణులు ఆశ్చర్యపోతున్నారు. వాస్తవానికి 2023 నుంచే ప్యాంగ్యాంగ్ నుంచి దిగుమతి చేసుకొన్న ప్రొజెక్టైల్స్ను వినియోగిస్తోంది. కానీ, ఇటీవల కాలంలో కచ్చితత్వం ఆశ్చర్యకర స్థాయిలో మెరుగుపడిందని ఉక్రెయిన్ మిలటరీ అధికారులు పేర్కొన్నారు. గత కొన్ని వారాల్లో దాదాపు 20 ఉ.కొరియా బాలిస్టిక్ క్షిపణులను రష్యాదళాలు ప్రయోగించాయి. అన్నీ.. 50–100 మీటర్ల లోపు తేడాతో ల్యాండ్ అయ్యాయి. తొలుత ఈ మార్పును గతేడాది డిసెంబర్లో గుర్తించారు. ఈ పరిణామాలు కేవలం మాస్కోకే కాదు.. ప్యాంగ్యాంగ్కు కూడా ప్రయోజనకరమని చెబుతున్నాయి.
కిమ్ సేనలు తమ క్షిపణుల సామర్థ్యాన్ని పరీక్షించుకొని.. మెరుగు పర్చుకోవడానికి ఉక్రెయిన్ను ఓ ప్రయోగశాలగా మార్చుకొన్నాయని నిపుణులు అనుమానిస్తున్నారు. దీనిపై సియోల్కు చెందిన ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ పాలసీ స్టడీస్కు చెందిన యాంగ్ యూకే మాట్లాడుతూ.. ఈ పరిణామాలు దక్షిణ కొరియా, జపాన్, అమెరికాకు ప్రధాన ముప్పుగా పరిణమిస్తాయన్నారు. ఇది కొరియా ద్వీపకల్పం.. ప్రపంచ సుస్థిరతపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది అని హెచ్చరించారు. ఉత్తర కొరియా కొన్నాళ్లుగా శరవేగంగా క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. ముఖ్యంగా ఇంటర్మీడియట్ రేంజి క్షిపణులకు అణు వార్హెడ్లను అమర్చగలమని ఇటీవల ప్రకటించింది. వాస్తవానికి ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాతో జట్టుకట్టక ముందు వరకు ప్యాంగ్యాంగ్ ఒంటరిగా ఉంది. పెద్దగా ఆయుధ పరీక్షలను కూడా నిర్వహించలేకపోయింది. కానీ, రష్యా సౌజన్యంతో ఇప్పుడు క్షిపణుల కచ్చితత్వాన్ని గణనీయంగా మెరుగుపర్చుకొంది.
వోల్గా రీజియన్లో రష్యా రహస్య పరీక్షలు..
మాస్కో యారీ క్షిపణిని రాడార్ల నుంచి తప్పిస్తూ ప్రయోగించేలా సాధన చేస్తోంది. దీనికి వోల్గా రీజియన్ను అది ఎంచుకొన్నట్లు అల్ అరేబియా పత్రిక పేర్కొంది. మంచుతో కప్పేసిన అడవుల్లో వీటిని నిర్వహిస్తోంది. ఈ క్షిపణిని ట్రక్కు పై నుంచి లేదా బొరియల్లో నుంచి ప్రయోగించే అవకాశం ఉంది.

# రాష్ట్రాలపై యుజిసి అతిక్రమణలు

● ఉపకులపతుల నియామకాలలో రాజకీయ సమీకరణలు ● పాలనా అనుభవం ఉన్న వారికి అవకాశం ఇస్తే మెరుగైన ఫలితాలు ● ఒత్తిడి నివారించడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికే నా కొత్త సవరణలు ● రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తిగా పక్కన పెట్టేయటం రాజ్యాంగ విరుద్ధం మన్న పలువురు సీఎంలు ● సవరణలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం, రాష్ట్రాల అధికారాలపై అతిక్రమణలని ఆగ్రహం




( తేజస్వి)

యునివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తాజాగా ఉపకులపతుల(వైస్ ఛాన్సలర్స్ ) నియామకానికి సంబంధించిన నిబంధనలను సవరించింది . ఇంతకుముందు ఉన్న 2010 నిబంధనల ప్రకారం ప్రొఫెసర్ గా పది సంవత్సరాలు అనుభవం ఉన్న విద్యావేత్తలు మాత్రమే ఈ పదవికి అర్హులు. కానీ, ఇప్పుడు తీసుకువచ్చిన సవరణ ఇతర రంగాల్లో పది సంవత్సరాలు అనుభవం ఉన్న వారిని కూడా ఈ వీసిగా నియమించే అధికారం ఉంది.
ఇదివరకు కొన్ని సార్లు విసి నియామక అధికారం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉండటం వల్ల రాజకీయ సమీకరణలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఈ కొత్త నిబంధనల వల్ల ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు లోనవ్వకుండా కేవలం సమర్థత, అనుభవం ఉన్న వారికే పదవులు వస్తాయని; అలాగే ఇప్పటి వరకు కేవలం బోధక రంగంలో అనుభవం ఉన్న వారినే వీసి పదవులు వరించేవి. కానీ ఇప్పుడు పరిశ్రమల నిపుణులు, పాలనా అనుభవం ఉన్న వారికి కూడా అవకాశం ఇవ్వడం వల్ల విశ్వవిద్యాలయాలలో బహుముఖ అభివృద్ధి సంభవిస్తుందన్న ఆశావాద సంకేతాన్ని కూడా యుజిసి ఈ నిబంధనల ద్వారా స్పష్టం చేసింది. అంతే కాకుండా ఇప్పటివరకు ఒక రకమైన ప్రామాణికత లేకుండా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పద్ధతి ఉండటం వల్ల కొంత గందరగోళం ఏర్పడుతూ ఉందని, ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు ఒకే రకమైన ప్రమాణాలు పాటించే లక్ష్యంగా కూడా ఈ కొత్త నిబంధనలు తీసుకువచ్చినట్టు కూడా యుజిసి పేర్కొంది. విద్యా వ్యవస్థపై రాజకీయ ప్రభావం, ఒత్తిడి నివారించడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికే ఈ కొత్త సవరణలు తెచ్చినట్టు యుజిసి ఈ చర్యను సమర్థించుకుంది.
ఈ కొత్త నిబంధన ప్రకారం ఉపకులపతులను నియామకం ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడానికి, ఎంపిక కమిటిని నియమించడానికి అధికారాన్ని చాన్సలర్ లకు అంటే గవర్నర్ లకు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఈ వీసిల నియామకం విషయంలో ఎప్పటినుండో రాష్ట్రాలు,గవర్నర్ ల మధ్య వివాదాలు కూడా జరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర విశ్వ విద్యాలయాల్లో గవర్నర్లను చాన్సలర్ లుగా తొలగించే బిల్లుకి పశ్చిమ బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలు ఆమోదం కూడా తెలిపాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ కొత్త నిబంధనలు ఆగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యాయి.
ఈ విషయం మీద రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్, ఈ కొత్త నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విశ్వవిద్యాలయాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని, ఈ సవరణలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాష్ట్రాల అధికారాలపై ఇది అతిక్రమణ కూడా అని ఘాటుగా విమర్శించారు. ఈ కొత్త నిబంధనలను తెలంగాణ, కేరళ, కర్ణాటక,తమిళనాడు సహా పలు దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిపై స్పందిస్తూ ప్రకటనలు కూడా చేసారు.
కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీని గురించి మాట్లాడుతూ, ఉపకులపతులను నియమించే విషయంలో యుజిసి రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధంఅని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్ర హక్కులకు భంగం కలిగించేలా ఉన్న ఈ నిబంధనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.
ఈ సందర్భంలో వినిపిస్తున్న ఇంకో వాదన ఏమిటంటే ఇంతకుముందు వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్ కావాలంటే ఐదేళ్ళ అనుభవం, ఐదు పరిశోధనా పత్రాలు సమర్పించాలనే నియమం ఉండేది. కానీ కొత్తగా సవరించిన నిబంధనల్లో ఈ అనుభవ కాలాన్ని, పరిశోధనా పత్రాల సంఖ్యను మూడేళ్ళకు,మూడు పత్రాలకు తగ్గించారు. అలాగే గతంలో పేరున్న జర్నల్స్ లోనే ఈ పరిశోధనా పత్రాలు ప్రచురించబడాలన్న నియమం కూడా ఉండేది. అది కూడా ఇప్పుడు సడలించబడింది. దీని వల్ల విద్యా నాణ్యతా ప్రమాణాలు పడిపోయే అవకాశం ఉందని కొందరు విద్యావేత్తల వాదన.
ఈ కొత్త నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా వ్యతిరేకించడానికి ఇంకో కారణం ఏమిటంటే రాష్ట్రాలు విద్య కోసం ఆదాయ వ్యయంలో ఎక్కువ శాతం ఖర్చు భరిస్తూ ఉంటె, ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం అధికారం మాత్రం పరోక్షంగా కేంద్రం చేతుల్లోకి మారుతుంది. గవర్నర్ లకు ఈ కొత్త నిబంధనల ద్వారా నియామక అధికారం ఇవ్వడం ద్వారా, కేంద్రానికి ప్రతినిధులుగా వ్యవహరించే వారి ద్వారా కేంద్రం పూర్తిగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలని నియంత్రించే అవకాశం ఉండటమే. పరోక్షంగా రాష్ట్ర అధికారాల హరింపు కూడా ఇది. ప్రభుత్వమే కాకుండా తెలంగాణ ఉన్నత విద్యామండలి కూడా ఈ తాజా నిబంధనలను వ్యతిరేకించింది. 90 శాతానికి పైగా బడ్జెట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా ఉపకులపతులను కేంద్రం ఎలా నియమిస్తుందని రాష్ట్ర ఉన్నతమండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మొత్తం మీద విద్యాప్రమాణాలు పెంచడానికి, ఉపకులపతుల నియామకంలో పారదర్శకత ఉండేలా చూడటానికే ఇదంతా అని యుజిసి సమర్థించుకుంటున్నా, ఈ సమర్థనకు అనుకూల వాతావరణం మాత్రం ఇప్పుడు రాష్ట్రాల్లో పెద్దగా కనబడటం లేదు. ఇంత ప్రతికూలత మధ్య వస్తున్న ఈ కొత్త నిబంధనలు చివరకు ఏ పరిణామాలకు దారి తీస్తాయో వేచి చూడాల్సిందే!

# ఈసారి విభిన్నంగా పరీక్షా పే చర్చ

● సరికొత్త ఐడియా చేసిన ప్రధాని మోడీ
● త్వరలో ఎగ్జామ్స్ ఉండటంతో వినూత్నంగా నిర్వహించాలని యోచన
● ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొననున్న అతిథులు



న్యూఢిల్లీః పరీక్షలు అనగానే చాలా మంది పిల్లలు భయపడిపోతారు. ఏడాది మొత్తం చదివినా ఎగ్జామ్స్ అనగానే వణికిపోతారు. పరీక్షలు రాయాలంటే టెన్షన్ పడతారు. అన్ని నెలలు కష్టపడి చదివినా ఒత్తిడి, ఆందోళన, భయం కారణంగా సరిగ్గా రాయలేరు. ఆ తర్వాత మార్కులు తగ్గితే మరింత నిరుత్సాహానికి గురవుతారు. విద్యార్థుల్లోని ఈ భయాన్ని తొలగించి.. పరీక్షలు అంటే ఓ పండుగ, దాన్నో వేడుకలా చూడాలి అంటూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రతి ఏటా పిల్లల కోసం పరీక్షా పే చర్చ అనే కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. సక్సెస్ఫుల్గా 7 ఎడిషన్స్ పూర్తి చేసుకున్న ఈ ప్రోగ్రామ్.. నయా ఎడిషన్కు అంతా సిద్ధమవుతోంది. ఈ తరుణంలో మోడీ వినూత్న ఆలోచన చేశారు.
**వాళ్లనూ ప్రశ్నలు అడగొచ్చు!** : విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మిళితం చేస్తూ పరీక్షా పే చర్చ నిర్వహిస్తున్నారు. ఎలా చదవాలి, చదివిన విషయాలను ఎలా ఆకలింపు చేసుకోవాలి, ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎలా రాయాలి లాంటి విషయాలను సోదాహరణతో వివరిస్తూ ప్రధాని మోడీ చేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం. అయితే ఇన్నాళ్లు ఈ కార్యక్రమంలో ఆయన ఒక్కరే పాల్గొంటూ వచ్చారు. కానీ ఈసారి కొత్తగా బాలీవుడ్ స్టార్లు దీపికా పదుకోణ్, విక్రాంత్ మాస్సేతో పాటు ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ను పరీక్షా పే చర్చకు ఆహ్వానించారు.
**లిస్ట్ పెద్దదే! :** బాలీవుడ్ హీరోయిన్ భూమి పెడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్ కూడా పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వీళ్లతో పాటు అవనీ లేఖరా, రుజుతా దివేకర్, సోనాలీ సబర్వాల్, రేవంత్ హిమంత్సింగ్కా, గౌరవ్ చౌదరి, రాధికా గుప్తా లాంటి ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు కూడా అటెండ్ కానున్నారు. జనవరి 10వ తేదీన జరిగే ఈ ప్రోగ్రామ్లో నేరుగా కొంతమంది విద్యార్థులు పాల్గొంటారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేలాది మంది ప్రధానితో కనెక్ట్ అవుతారు. వాళ్లు అడిగే ప్రశ్నలకు మోడీ సమాధానం చెబుతారు. ఈసారి చాలా మంది సెలబ్రిటీలు పాల్గొంటుండటంతో విద్యార్థుల క్వశ్చన్స్కు వాళ్లు కూడా ఆన్సర్స్ ఇవ్వడంతో పాటు జీవితంలో తాము ఎదుర్కొన్న అనుభవాలు, నేర్చుకున్న పాఠాలు పంచుకుంటారని తెలుస్తోంది.

# ఏజెంట్లు, అక్రమ వలసదారుల లెక్కలు తేలుస్తాం

● బహిష్కరణ ప్రక్రియ కొత్తదేమీ కాదని కేంద్రం విస్పష్ట ప్రకటన ● అధికారిక పత్రాలు, వీసాలు.. లేకుండా అసలు వాళ్లు అమెరికాకు ఎలా వెళ్లారని ఆరా ● లోక్ సభలో విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ వెల్లడి ● భారతీయులను తిప్పి పంపిన విధానంపై ఉమ్మడి సంకీర్ణ కూటమి ఇండియా తీవ్ర అభ్యంతరం ● ఈ వ్యవహారంపై చర్చించడానికి సభలో వాయిదా తీర్మానం ఇచ్చిన విపక్షం ● చర్చకు అవకాశమే లేదంటూ స్పీకర్ తిరస్కరణ



న్యూఢిల్లీః అమెరికా నుంచి భారత్కు తిరిగొచ్చిన అక్రమ వలసదారులపై కేంద్ర ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ సుబ్రహ్మణ్యం జైశంకర్ దీనిపై ఓ ప్రకటనను చదివి వినిపించారు. వాళ్లు అక్రమంగా ఎలా తరలి వెళ్లారు? ఏజెంట్లు ఎవరు? అనే విషయాలపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని అన్నారు. విదేశాల్లో తమ పౌరులు చట్టవిరుద్ధంగా నివసిస్తోన్నట్లు తేలితే– వారిని స్వదేశానికి రప్పించుకోవాల్సిన బాధ్యత ఆయా దేశాలపైనే ఉంటుందని జైశంకర్ అన్నారు.
అమెరికాలో బహిష్కరణ వ్యవహారాన్ని ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ అథారిటీ పర్యవేక్షిస్తుందని, ఇది– 2012లో అమలులోకి వచ్చిందని అన్నారు.
ఈ అథారిటీ– కొన్ని స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొటోకాల్స్ను రూపొందించిందని, బహిష్కరణకు గురైన వారిని ఆ దేశమే విమానాల ద్వారా తరలించాలంటూ అక్కడి నిబంధనలు స్పష్టం చేస్తోన్నాయని జైశంకర్ అన్నారు. మహిళలు, పిల్లలను ఇందులో నుంచి మినహాయించినట్లు తెలిపారు. బహిష్కరణ ప్రక్రియ కొత్తదేమీ కాదని స్పష్టం చేశారు. స్వదేశానికి వచ్చిన అక్రమ వలసదారులు అమెరికాకు ఎలా వెళ్లగలిగారనే విషయంపై ఆరా తీయడానికి అమెరికాతో కలిసి పనిచేస్తున్నామని, అక్కడి నుంచి సమగ్ర వివరాలను తెప్పించుకుంటోన్నామని చెప్పారు. చట్టబద్ధంగా ఏ దేశానికైనా వెళ్లే హక్కు అందకీ ఉందన, అక్రమంగా వలస వెళ్లలనుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఎలాంటి డాక్యుమెంట్లు, అధికారిక పత్రాలు, వీసాలు.. లేకుండా అసలు వాళ్లు అమెరికాకు ఎలా వెళ్లారనే విషయంపై ఆరా తీయాలంటూ ఆదేశాలను జారీ చేసినట్లు జైశంకర్ తెలిపారు. వాళ్లను అక్కడికి పంపించిన ఏజెంట్ ఎవరు అనేది ఆరా తీస్తోన్నామని, దీనిపై త్వరలోనే ఓ సమగ్ర నివేదికను రూపొందిస్తామని చెప్పారు. ముస్ముందు భారత పౌరులు అక్రమంగా అమెరికా సహా ఏ ఇతర దేశానికి వెళ్లకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై కసరత్తు మొదలు పెట్టామని జైశంకర్ తెలిపారు. ఏయే దేశాల్లో భారతీయులు అక్రమంగా నివసిస్తోన్నారనేది తెలుసుకుంటోన్నామని అన్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ఆదేశాలను అధికారులకు ఇచ్చామని పేర్కొన్నారు. కాగా ఇదే అంశంపై మెరికాలో నివసించే అక్రమ వలసదారులు, వారిని తరలించిన విధానం దేశ రాజకీయాల్లో చిచ్చుపెట్టింది. దీనిపై కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్షాల ఉమ్మడి సంకీర్ణ కూటమి ఇండియా తీవ్ర అభ్యంతరాన్ని తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన వైఖరేంటో తెలియజేయాలంటూ పట్టుబట్టింది. సమగ్ర చర్చ జరగాలంటూ డిమాండ్ చేస్తోంది ఈ వ్యవహారంపై చర్చించడానికి ఈ ఉదయమే కాంగ్రెస్ విప్ కేసీ వేణుగోపాల్.. వాయిదా తీర్మానాన్ని సైతం అందజేశారు. దీన్ని స్పీకర్ తోసివుచ్చారు. కాంగ్రెస్, సమాజ్వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ.. ఇలా ఇండియా భాగస్వామ్య ఎంపీలందరూ మూకుమ్మడిగా లేచి నిల్చున్నారు. తోటి భారతీయులకు సంకెళ్లు వేసి సైనిక విమానంలో తరలించడం దేశానికి అవమానకరమంటూ కేసీ వేణుగోపాల్ ధ్వజమెత్తారు.

# బీసీ గణనపై నిరసనల వెల్లువ

● బీసీ గణన సర్వే రిపోర్ట్ ను తగలబెట్టిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి ● బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు ఉండరు ● బస్సు యాత్ర నిర్వహిస్తాం బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ● బీసీలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించబోం ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ● సర్వే పునర్ సమీక్షించాలి ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ గణన పై నిరసనలు వెలుగుతున్నాయి. బీసీల జనాభా తగ్గించి ఓసిల జనాభా పెంచి చూపించారని బీసీ సంఘాలు, మేధావులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేలో 61 శాతం తేలగా పదేళ్ల తర్వాత. 46.3 శాతమే చూపడం ఏమిటి అని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్క తక్కువ చూపి ఒడిల లెక్క ఎక్కువగా చూసి బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బిసి గణనలో బీసీలకు లెక్క తక్కువగా చూపి అన్యాయం చేస్తున్నారని బీసీ గణన ప్రతులను తగలబెట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సైతం బిజెపి ప్రభుత్వ తీరును బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ తప్పు పట్టగా ఆయనకు మద్దతు పలికారు బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. చర్చ జరుగుతున్న సమయంలోనే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నెల రోజులకు పైగా చేసి తప్పుడు లెక్కలు చెప్పారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే చేసి 61 శాతం బీసీలను గుర్తించిందని గుర్తుచేస్తూ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వాకౌట్ చేసింది. మరోవైపు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ లు బీసీ గణన తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ గణన తప్పులు తడుకగా ఉందని తెలంగాణ బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆరోపించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లెక్కలను తక్కువగా చూపారనీ, అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారనీ అన్నారు. 2014 లో అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేస్తే బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఎలా ఉంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లలో భాగంగా బీసీ కులగలను చేపడితే తాము సంతోషించామని అయితే కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, బీసీ గణన ప్రభుత్వం పునర్ సమీక్షించాలని కోరారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో కుల సర్వే చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.నిన్న తెలంగాణ ప్రభుత్వం కుల సర్వే డేటాను విడుదల చేసింది, ఇది సమగ్ర కుటుంబ సర్వే నివేదికతో పోల్చినప్పుడు వైరుధ్యాలతో నిండి ఉందన్నారు. కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహించిన బీసీ గణన విషయంలో పునర్ సమీక్షించకపోతే భవిష్యత్తులో బీసీ ఉద్యమం వచ్చే అవకాశం లేకపోలేదు.

# పనామా కెనాల్పై పంతం నెగ్గించుకున్న ట్రంప్..

## యున్హెచ్ఆర్సీ నుంచి ఉపసంహారణ



వాషింగ్ టన్ః పనామా కెనాల్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మొండిపట్టుతో కొంత మేరకు విజయం సాధించారు. ఈ విషయంలో తాజాగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, అమెరికా యుద్ధ నౌకలు పనామా కెనాల్ నుంచి ప్రయాణించేటప్పుడు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పనామా అంగీకరించింది. ఈ విషయాన్ని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సే ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా ప్రభుత్వ నౌకలకు భారీ మొత్తంలో ఖర్చు మిగులుతుందని కూడా తెలిపారు. అదే సమయంలో పనామా నుంచి వచ్చే అక్రమ వలసదారుల విషయంలో తీవ్రంగా చర్యలు తీసుకుంటోందని కూడా అమెరికా మంత్రి ప్రశంసించారు.ఈ ఒప్పందాన్ని అమెరికా విదేశాంగ శాఖ కూడా ధ్రువీకరించింది. అమెరికా ప్రభుత్వ నౌకలు ఇప్పుడు పనామా కెనాల్ నుండి ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రయాణించవచ్చు అని అమెరికా విదేశాంగ శాఖ ట్విట్టర్లో పేర్కొంది. కొన్ని రోజుల క్రితమే పనామా అమెరికాకు కొన్ని రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ మంత్రి (సెక్రటరీ ఆఫ్ స్టేట్) మార్కో రూబియో సూచించారు.
నవంబర్లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత. ట్రంప్ పనామా కెనాల్ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో సైనిక శక్తిని కూడా ఉపయోగించే అవకాశం ఉందని ఆయన సూచించారు. ఈ విషయం పనామాలో ఆందోళనకు కారణమైంది.
అమెరికాకు చెందిన 40 శాతం కంటైనర్లు పనామా కెనాల్ నుంచే ప్రయాణిస్తాయి. ఇక్కడ చైనా సంస్థలు ఓడరేవుల్లో పెట్టుబడులు పెట్టడాన్ని ట్రంప్, అమెరికా విదేశాంగ మంత్రి రూబియో తీవ్రంగా విమర్శించారు. ఈ ఒత్తిడికి లొంగి, పనామా అధ్యక్షుడు జువాన్ కార్లోస్ వరేలా చైనా సంస్థ బీఆర్ఐ ప్రాజెక్టులోని కాంట్రాక్టులను పునరుద్ధరించుకునేలా చేసారు. ట్రంప్ ఇప్పటికీ అసంతృప్తిగా ఉన్నప్పటికీ.. పనామా కొన్ని విషయాల్లో అంగీకరించడంతో ఆయన కొంత మెత్తబడ్డారు.
1914లో అమెరికా అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలను కలిపేందుకు పనామా కెనాల్ను భారీ వ్యయంతో నిర్మించింది. ప్రారంభంలో ఈ కెనాల్ను అమెరికానే నిర్వహించింది. కానీ, పనామాలో ఈ కెనాల్పై తీవ్ర అసంతృప్తి ఉండడంతో, 1977లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ పనామాకు కెనాల్ను పనామా దేశానికే అప్పగించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం, కెనాల్ తటస్థంగా ఉండాలని అమెరికా షరతు విధించింది. ఇక్కడ ఎటువంటి ముప్పు వచ్చినా, దానిని రక్షించుకునే హక్కు అమెరికాకు ఉందని కూడా పేర్కొంది. ఆ తర్వాత పనామా ప్రభుత్వం కూడా ఈ కెనాల్ అభివృద్ధికి భారీ మొత్తంలో ఖర్చు చేసింది.
యూఎన్హెచ్ఆర్సీకి ట్రంప్ గుడ్బై ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి అమెరికా వైదొలగుతున్నట్టు ఇప్పటికే ప్రకటించిన ట్రంప్, ఇప్పుడు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘానికి (యూఎన్హెచ్ఆర్సీ) కూడా గుడ్బై చెప్పారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై మంగళవారం ఆయన సంతకం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యుద్ధాలను నివారించి, అంతర్జాతీయ శాంతి, భద్రతను స్థాపించే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి స్థాపనలో అమెరికా సహాయపడింది. కానీ ఐక్యరాజ్యసమితికి చెందిన అనేక ఏజెన్సీలు సంస్థ లక్ష్యాలకు విరుద్ధంగా పని చేస్తున్నాయి. అమెరికా ప్రయోజనాలకు హాని కలిగిస్తున్నాయి అని ట్రంప్ తన ఆర్డర్లో వివరించారు. పాలస్తీనా శరణార్థులకు యూఎన్హెచ్ఆర్సీ అందించే సహాయానికి అమెరికా నిధులను తక్షణం నిలిపేయాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, యునెస్కో, యూఎన్ఆర్డబ్ల్యూఏ వంటి సంస్థలలో అమెరికా సభ్యత్వం అవసరమా అని పరిశీలించాలని కూడా ఆయన సూచించారు. చైనా, ఇరాన్, క్యూబాలు ఐరాస మానవ హక్కుల కౌన్సిల్ను అడ్డుపెట్టుకుని రక్షణ పొందుతున్నాయని ఆయన ఆరోపించారు.మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడే వ్యక్తులను యూఎన్హెచ్ఆర్సీ రక్షిస్తోంది. అమెరికా విదేశాంగ శాఖ ఇటీవలే ఉగ్రవాద సంస్థలుగా గుర్తించిన కొన్ని సంస్థలు యూఎన్ఆర్డబ్ల్యూఏలో చొరబడ్డాయి. యునెస్కో తనను తాను సంస్కరించుకోవడంలో విఫలమైంది అని ట్రంప్ తన ఆర్డర్లో విమర్శించారు. గాజా యుద్ధం విషయంలో యూఎన్హెచ్ఆర్సీ ఇజ్రాయెల్, అమెరికాపై అనుచితంగా ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఇంతకాలం ఖండిస్తూ.. ఐరాస తీరును తప్పుబట్టింది. కానీ బైడెన్ ప్రభుత్వం మాత్రం మౌనం వహించింది. ఇప్పుడు ట్రంప్ మాత్రం తన ప్రధాన కార్యకాలంలోనే యూఎన్హెచ్ఆర్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. యూఎన్ఆర్డబ్ల్యూఏకు అమెరికా నిధులను కూడా నిలిపేశారు.

# ట్రంప్ చర్యలతో రూపాయి ధమాల్



### వన్ డాలర్ ఈక్వల్ టు హండ్రెడ్ రుపీస్ దిశగా అడుగులు

### ఇప్పటికే ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయిన రూపాయి వాల్యూ

**రూపాయి ధమాల్... డాలర్ జోరు.. గత కొన్ని రోజులుగా ఇదే న్యూస్. లోకల్ గా, ఇంటర్నేషనల్ గా అసలు ఏం జరుగుతోంది? వన్ డాలర్ ఈక్వల్ టు హండ్రెడ్ రుపీస్ అయినా ఆశ్చర్యపోనవసరం లేదా? ఇలాంటి డౌట్లు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. ఒక్క డాలర్ 87 రూపాయలతో సమానమైంది. ఇలా జరగడం వల్ల కొంత వరకు లాభం.. చాలా వరకు నష్టం. మరి రూపాయి వాల్యూ పెంచుకునేదెలా? ఆర్బీఐ యాక్షన్ ప్లాన్ ఏంటి? మరిన్ని వివరాలలోకి**

డాలర్ చుట్టూ ప్రపంచం తిరుగుతోంది. కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే. కొన్ని ఆఫ్రికన్ కంట్రీస్ కి ఎవరైనా ఫారినర్స్ వెళ్తే లోకల్ కరెన్సీ కంటే డాలర్లే కావాలంటారు. అట్లుంటది డాలర్ తోని. ఇంటర్నేషనల్ గా ఏ ప్రాబ్లమ్ వచ్చినా గిరాకీ పెరిగేది డాలర్ కే. యుద్ధాలైనా, రోగాలైనా.. పాండమిక్ అయినా, ఎండమిక్ అయినా.. ఏవైనా సరే అంతా అప్పుడు డాలర్, బంగారాన్నే నమ్ముకుంటారు. డాలర్ కు భద్రమైన, ఎక్కడైనా చెల్లే కరెన్సీగా నమ్మకం ఉండడం వల్లే ఇది జరుగుతోంది. డాలర్‌ను వదిలించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలాంటి దేశాలకు వర్కవుట్ కావడం లేదు. అయితే డాలర్‌పై అతిగా ఆధారపడాల్సిన పరిస్థితిని మాత్రం తగ్గించుకునే రూట్లు వెతుక్కునే పనిలో భారత్ సహా మరికొన్ని దేశాలు ఉన్నాయి. అలా చేసినా ట్రంప్ కు కోపం పెరుగుతోంది. ఆల్టర్నేట్ కరెన్సీ కోసం చూస్తున్న దేశాలను టార్గెట్ చేసి మరీ ఎక్కడ కొట్టాలో అక్కడే గురి చూసి కొడుతున్నారు ట్రంప్. ఇదంతా ఇంట్రొడక్షన్ ఇప్పుడెందుకంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి క్షీణత ఆల్ టైమ్ లో కు పడిపోయింది. ఇది ఎందుకు అన్నది ఇప్పుడు చూద్దాం.

రూపాయి వాల్యూ పెరగాలన్నా, తగ్గాలన్నా కంటికి కనిపించేవి, కనిపించని ఫ్యాక్టర్స్ ఎన్నో బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తూ ఉంటాయి. ప్రెజెంట్ సిచ్యువేషన్ ఎలా ఉందంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్%ొ% తగ్గకపోయినా పరేషాన్ అన్నట్లుగా ఉంది. ఎందుకంటే పడితే ఒకరికి లాభం. పెరిగితే మరొకరి భారం. చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్ల మధ్య రూపాయి నలిగిపోతోంది. అందుకే ఇప్పుడు డాలర్ విలువ 87 రూపాయల 8 పైసలుగా నమోదైంది. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్ టైమ్ లో. ఒక్క డాలర్ 87 రూపాయలు అంటే తేలిగ్గా తీసుకోవడానికి లేదు. రంగంలోకి దిగాల్సిన పరిస్థితే కనిపిస్తోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఇంతలా తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రెజెంట్ అయితే సిచ్యువేషన్ ను అబ్జర్వ్ చేస్తోంది ఆర్బీఐ. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది చివరి నాటికి ఒక డాలర్ వాల్యూ 90 రూపాయలకు చేరుతుందనీ అంటున్నారు. అలాగే సర్దుకుపోవడమా.. చక్రం తిప్పడమా అన్నది ఆర్బీఐ, మార్కెట్లు, ప్రభుత్వం చేతిల్లోనే ఉంటుంది. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఏ పని చేయాలన్నా డాలర్ల రూపంలోనే చేయాలి. సో మన రుపీస్ ను ఎక్కువగా ఖర్చు చేయాలి. దీంతో ఒత్తిడి సహజంగానే పెరుగుతుంది.

రూపాయి బలహీనపడటం వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందా?

రూపాయి బలహీనపడినప్పుడు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులను ఎక్కువ ధరకు కొనాల్సి వస్తుంటుంది. అంటే దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ వంటి ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం ఉంది. దీని వల్ల సామాన్యులపై మరింత భారం పెరుగుతుంది.

## రూపాయి బలహీనత వల్ల విదేశీ తగ్గుతాయా?


రూపాయి బలహీనపడితే దాని ప్రభావం విదేశీ పెట్టుబడులపై పడవచ్చు లేదా ఇన్వెస్టర్లపై ఉండొచ్చు. ఎందుకంటే రూపాయి బలహీనపడితే ఇన్వెస్టర్లు భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడవచ్చు. దీని వెనుక కారణం భవిష్యత్తులో రూపాయి విలువ మరింత తగ్గుతుందని, దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని భావిస్తారు.

## రూపాయి బలహీనత కారణంగా వడ్డీ రేట్లు పెరగవచ్చా?

రూపాయిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇంకా రిజర్వ్ బ్యాంక్ కొన్ని చర్యలు తీసుకోవచ్చు. అలాగే దీనికి సంబంధించి వడ్డీ రేట్లు కూడా పెంచవచ్చు. దీనివల్ల ప్రజలు లోన్లు తీసుకోవడం ఎక్కువ ఖర్చుతో ఉంటుంది. వ్యాపారాలపై కూడా దీని ప్రభావం కనిపించవచ్చు.

## దిగుమతులపైనే ఆధారం

మనదేశం చమురు అవసరాల కోసం చాలా వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అలాగే ఎలక్ట్రానిక్ గూడ్స్, యంత్ర పరికరాలనూ చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సిందే. వాటన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరపాలి. అలా చేయడం వల్ల మన ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపై ఎఫెక్ట్ పడుతుంది. అలాగే దిగుమతి చేసుకునే వంట నూనెలు, సహజవాయువు, బంగారం, లగ్జరీ కార్లు, గడియారాలు కొనాలన్నా చాలా మోతెక్కిపోతాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఫారిన్ కరెన్సీలో లోన్లు తీసుకున్న కంపెనీలకు భారం పెరుగుతుంది. వడ్డీ, అసలు తిరిగి చెల్లించడం చాలా కష్టమవుతుంది. దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే వ్యాపార సంస్థల లాభాల్లో కోత పడుతుంది. ఖర్చులు తడిసి మోపెడవుతాయి. స్టాక్‌మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు తప్పవు.



ఇవే కావు.. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను పంపే తల్లిదండ్రులపై భారం చాలా పెరుగుతుంది. యూనివర్సిటీ ఫీజులు, పిల్లల రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ రూపాయలు పెట్టి వాటిని డాలర్లుగా మార్చి పంపాలంటే తడిసి మోపెడవుతుంది. ఇది భారతీయ తల్లిదండ్రులకు పెను భారమే. లోన్లు, ఇతర అప్పులు ఎక్కువ చేయాల్సి వస్తుందన్న మాట. డాలర్ తో రూపాయి విలువ తగ్గితే మన దేశం నుంచి వస్తువులు, సర్వీసెస్ ఎక్స్ పోర్ట్స్ చేసేవారికి మాత్రం లాభం జరుగుతుంది. మన దేశం నుంచి ఐటీ సేవల ఎగుమతులు చాలా ఎక్కువ. మెడిసిన్స్, వజ్రాభరణాలు, దుస్తులు, ఇంజినీరింగ్ విడిభాగాలు, ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగాల కంపెనీలు మాత్రం ఎక్కువ ఆదాయాలు, లాభాలు నమోదు చేసే వీలుంటుంది. అంటే రూపాయి విలువ తగ్గితే అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చాలా తక్కువ ధరలకు లభించి సరకులకు గిరాకీ పెరుగుతుంది.

## లాభాల కన్నా నష్టాలే ఎక్కువ

ఆ లెక్కన మన వస్తువులు కొనే వారికి చాలా బెనిఫిట్ జరుగుతుంది. అదే సమయంలో మన వాళ్లకు ఆర్డర్స్ కూడా పెరుగుతాయి. మరోవైపు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న మనవారు, మనదేశంలోని వారి కుటుంబీకులకు పంపే నగదు వాల్యూ పెరుగుతుంది. అంటే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మనవాళ్లు 1150 డాలర్లు పంపితే ఇండియాలో అది లక్ష రూపాయల వాల్యూకు సమానం అన్న మాట. చాలా డిఫరెన్స్ ఉంది. సో అక్కడి వాళ్లు పంపితే ఇక్కడి వారి సంబంధీకుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫైనల్‌గా డాలర్ తో రూపాయి వాల్యూ తగ్గితే లాభాల కన్నా నష్టాలే ఎక్కువ. అంటే ఎక్కువ మందిపై సరుకుల ధరలు పెరిగి ఎఫెక్ట్ చూపుతుందన్న మాట. అయితే డాలర్ కు ఆల్టర్నేట్ పేమెంట్స్ చేసేందుకు ఇండియా మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అదే సమయంలో రూపాయి కరెన్సీని ఇంటర్నేషనల్ లెవెల్ లో నిలిపే ప్రయత్నాలు అంతగా వర్కవుట్ కావడం లేదు. అన్ని దేశాల బ్యాంకుల కరెన్సీ నిల్వల్లో 60 శాతం వాటా డాలర్లదే ఉంటుంది. ఆ నిల్వలు ఆయా దేశాల సొంత కరెన్సీల వాల్యూపైనా ఎఫెక్ట్ చూపుతాయి.

## మరి కొన్ని దేశాలతో రూపాయల్లో ట్రేడ్

కేంద్ర ప్రభుత్వం రష్యా, యూఏఈలతో పాటు మరి కొన్ని దేశాలతో రూపాయల్లో ట్రేడ్ మొదలుపెట్టింది. డాలర్‌పై ఆధారపడటం తగ్గితే డాలర్ నిల్వలను భారీగా మెయింటేన్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. రూపాయికి అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపు సాధించడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నా, అది అంతగా వర్కవుట్ కావడం లేదు. డాలర్, యూరోల మాదిరిగా రూపాయి అందరి ఆమోదం పొందకపోవడమే కారణం. భారత్‌కు భారీ వాణిజ్య లోటు కూడా ఉంది. దీంతో మన రూపాయి విలువపై నెగెటివ్ ఇంపాక్ట్ చూపుతోంది. పైగా డాలర్‌ను వదిలేయడం రష్యా, చైనా వంటి వాటితో పోలిస్తే ఇతర దేశాలకు అనుకున్నంత ఈజీ కాదు. రూపాయిని కాపాడుకోవాలంటే కేంద్రం చేయాల్సింది చాలా ఉంది. దేశంలోనే ఇండస్ట్రియల్ ప్రొడక్టివిటీస్ పెంచాలి. స్వదేశంలో పరిశ్రమలకు ఊతమివ్వాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. ఫారిన్ ఇంపోర్ట్స్ పై ఆధారపడడం తగ్గించాలి. దాంతో డాలర్‌కు గిరాకీ తగ్గి వాణిజ్య లోటు దిగి వస్తుంది. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచి చమురు దిగుమతులను భారీగా తగ్గించాలి. ఎందుకంటే మనం డాలర్లలో చెల్లింపులు ఎక్కువగా చేసేది చమురు కోసమే. ఇందుకోసమే ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం ఖర్చు చేయాల్సి వస్తోంది.

## డాలర్‌పై ఆధారపడటం తగ్గాల

యూరో, యెన్, యువాన్ నిల్వలను పెంచుకుని డాలర్‌పై ఆధారపడటం క్రమంగా తగ్గించాలి. రూపాయల్లో వాణిజ్యానికి ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఇప్పటికే కొన్ని దేశాలతో ఈ తరహా ఒప్పందాలు ఉన్నాయి. అది రూపాయికి మంచి పరిణామమే. అయితే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డాలర్‌కు ఆల్టర్నేట్ గా చూసే దేశాలపై 100శాతం టారిఫ్ లు పెంచుతానంటున్నారు. ఇతర దేశాలతో రూపాయితో వాణిజ్యం జరపాలనుకుంటున్న భారత్ ఈ సవాల్ ను ఎలా ఎదుర్కొంటున్నది కీలకం. సో ఫైనల్ గా రూపాయి పతనాన్ని అడ్డుకోవటానికి కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారంగా కనిపిస్తోంది. మరి ఎలాంటి ఎఫర్ట్స్ ఉంటాయో చూడాలి.

## ఎలాంటి టెన్షన్ అవసరం లేదన్న ఆర్థిక శాఖ

ప్రెజెంట్ రుపీ సిచ్యువేషన్ ను కేంద్రం అబ్జర్వ్ చేస్తోంది. అమెరికా డాలర్ విలువ 87ను దాటినా ఎలాంటి టెన్షన్ అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అంటున్నారు. రూపాయి చుట్టూ జరుగుతున్న ఫ్యాక్టర్స్ పై ఆర్బీఐ ఫోకస్ పెంచిందంటున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి ఎందుకు ఇంత క్షీణిస్తోందన్న మ్యాటర్ పై ఫోకస్ పెట్టి కొన్ని విషయాలు గుర్తించారు. ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్ అమ్మేసి, నిధులు తీసుకెళ్లిపోతున్నారు. అందుకే రూపీ మారకపు రేటుపై ఒత్తిడి పెరుగుతోందంటున్నారు ఆర్థిక శాఖ కార్యదర్శి. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్ గా మారి ఉద్యోగ కల్పన పెరిగింది. నిరుద్యోగం తగ్గింది. సో అక్కడి వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నాయి. అందుకే ఫారిన్ ఇన్వెస్టర్లంతా అమెరికా డాలర్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇంట్రెస్ట్ చూపుతుండడంతో మనలాంటి దేశాల నుంచి ఇన్వెస్ట్ మెంట్స్ తీసేసి అక్కడ పెడుతున్నారన్న మాట.



## రూపాయిపైనే ఒత్తిడి

గత నెల జనవరిలో ఏకంగా 48 వేల కోట్లు వెనక్కు పట్టుకెళ్లారు. దీంతో డాలర్ కు డిమాండ్ పెరిగి, రూపాయి డౌన్ అవుతోంది. అటు ముడి చమురు రేట్లు పెరగడం, దాంతో పాటే మన బిల్లు కూడా పెరిగి రూపాయిపైనే ఒత్తిడి పడుతోంది. ఇదే కాదు మనదేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఇది మరో కారణం. అటు రుపీ వాల్యూ తగ్గడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటుకు లేటెస్ట్ గా జవాబు ఇచ్చారు. రూపాయి విలువను మార్కెట్టే నిర్ణయించాలన్నారు. డాలర్‌తో పోలిస్తే, రూపాయి వాల్యూ ఇంతే ఉండాలన్న టార్గెట్ ఏమీ పెట్టుకోలేదన్నారు. సో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండ్ క్లియర్ గా ఉంది. లెట్స్ వెయిట్ అండ్ సీ అని చూస్తున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ 87 రూపాయలకు చేరింది. అంటే ఇది ఆల్ టైమ్ రికార్డు. అంటే రూపాయి మరింతగా పతనం అవుతుందనడానికి సిగ్నల్స్ పంపింది. మరి ఇప్పుడు చేయాల్సింది చాలానే ఉంది. అలా వెయిట్ అండ్ సీ ఫార్ములా వర్కవుట్ కాదంటున్నారు

## అరంగేట్రం మ్యాచ్‌లోనే అద్భుత క్యాచ్




భారత జట్టు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఇంగ్లాండ్తో జరుగుతున్న తొలి వన్డే మ్యాచ్లో అరంగేట్రం చేశాడు. యశస్వి అరంగేట్రంలోనే అద్భుతమైన ఫీల్డింగ్ చేశాడు. బెన్ డకెట్ క్యాచ్ను వెనక్కి పరిగెడుతూ స్టన్నింగ్ క్యాచ్ పట్టుకున్నాడు. హర్షిత్ రాణా బౌలింగ్లో బెన్ డకెట్ను క్యాచ్ను పట్టుకున్న తీరుపై యశస్విని అందరూ ప్రశంసిస్తున్నారు. 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ పట్టుకున్న క్యాచ్తో పోలుస్తున్నారు. ఏదేమైనాప్పటికీ.. ఈ క్యాచ్కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. మరోవైపు.. ఇంగ్లాండ్ పై వన్డే అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా కూడా తన అరంగేట్రంలో విశేషంగా రాణించాడు. ఒకే ఓవర్లోనే 26 పరుగులు సమర్పించుకున్న హర్షిత్ రాణా.. ఆ తర్వాత అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇది వన్డే అరంగేట్రంలో ఒక భారత బౌలర్ వేసిన అత్యంత ఖరీదైన ఓవర్. అనంతరం.. హర్షిత్ కెప్టెన్ రోహిత్ శర్మ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఆ తర్వాతి ఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టాడు. ముందుగా డకెట్ను యశస్వి క్యాచ్తో ఔట్ చేశాడు. ఆ తర్వాత.. అదే ఓవర్ చివరి బంతికి హ్యారీ బ్రూక్ను అవుట్ చేసి ఇంగ్లీష్ జట్టుకు డబుల్ దెబ్బ కొట్టాడు. మొత్తం 7 ఓవర్లు వేసిన హర్షిత్ రాణా.. ఒక ఓవర్ మెయిడిన్ చేసి 53 పరుగులిచ్చి మూడు వికెట్లు తీశాడు.

## మళ్లీ ఇండియన్స్‌ను రెచ్చగొట్టిన హెడ్




బోర్డర్ గవాస్కర్ 2024 – 25లో భాగంగా మెల్ బోర్న్ వేదికగా ఇండియా – ఆస్ట్రేలియా మధ్య జరిగిన నాలుగోవ టెస్ట్‌లో ఓ సంఘటన వివాదాస్పదంగా మారింది. ఈ టెస్ట్ మ్యాచ్ లోని రెండవ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ %–% రిషబ్ పంత్ మంచి భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. అయితే ఆస్ట్రేలియా ప్లేయర్ ట్రావిస్ హెడ్ తన బౌలింగ్ తో ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టాడు. బాక్సింగ్ డే టెస్ట్ చివరి రోజున రిషబ్ పంత్ వికెట్ పడగొట్టాడు హెడ్. అతడి బౌలింగ్ లో పంత్ భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. వికెట్ పడగొట్టిన సందర్భంగా ట్రావిస్ హెడ్ చేసుకున్న సంబరాలు ఆ సందర్భంలో వివాదాస్పదంగా మారాయి. అసభ్యకరమైన సిగ్నల్స్ ఇస్తూ సెలబ్రే షన్ చేసుకున్నాడు హెడ్. పాయింట్ అవుట్ ఫింగర్ ని తన లెఫ్ట్ హ్యాండ్ లో పెట్టుకుని రచ్చ చేశాడు. అలా చేతి వేలిని మరో చేతిలో పెట్టి తిప్పుతూ సెలబ్రేట్ చేసుకోవడంతో.. అతడు ఏ ఉద్దేశంతో అలా సెలబ్రేట్ చేసుకున్నాడో కానీ.. చూసేవారికి మాత్రం ఇది డబుల్ మీనింగ్ లోనే కనిపించింది.

దీనిపై టీమిండియా మాజీ క్రికెటర్లు సీరియస్ అయ్యారు. అంతేకాదు అతనిపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐకి ఫిర్యాదులు కూడా చేశారు. దీంతో అతడు ఈ వివాదంపై స్పందిస్తూ.. తను అలా సెలబ్రేట్ చేసుకుంది ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని.. అది తనకు సంబంధించిన సెలబ్రేషన్ అంటూ బదులిచ్చాడు. ఐస్ లో వేలు పెట్టడం అనే సెలబ్రేషన్ చేసుకున్నానని.. ఇది ఎప్పటినుంచో చేసుకుంటున్నానని అన్నాడు.

కానీ పంత్ ని ఇబ్బంది పెట్టడానికి కాదని తెలిపాడు. అంతేకాదు అలా సిగ్నల్ ఇస్తున్నానంటే మరో వికెట్ తీయ–ంబోతున్నట్లు అని చెప్పుకొచ్చాడు ట్రావిస్ హెడ్. అయితే తాజాగా మరోసారి ఇలాంటి సెలబ్రేషన్ చేసి మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అయితే ఈసారి అలా సెలబ్రేషన్ చేసుకోకుండా.. కొత్తగా చేతికి షాక్ షాక్ కొట్టినట్లు బిహేవ్ చేస్తూ వికెట్ తీసిన సంబరాలు చేసుకున్నాడు. శ్రీలంక – ఆస్ట్రేలియా మధ్య నేటి నుండి మొదటి టెస్ట్ ప్రారంభమైన విషయం తెలిసిందే. గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో శ్రీలంక ఆటగాడు కమిందు మెండీస్ వికెట్ పడగొట్టిన సందర్భంగా చేతికి షాక్ కొట్టినట్లుగా బిహేవ్ చేస్తూ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు హెడ్. దీంతో హెడ్ చేసిన ఈ పర్ఫార్మెన్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ నేపథ్యంలో ఇండియా ఫ్యాన్స్ కి భయపడే అతడు పాత తరహాలో వేలు చూపించలేదని కామెంట్స్ చేస్తున్నారు నెటిజెన్లు. ఇక మరికొందరు మాత్రం ఇతడికి కొవ్వు ఇంకా తగ్గలేదని కామెంట్స్ చేస్తున్నారు.

## రవీంద్ర జడేజా @ 600 వికెట్స్..!



ఇంగ్లాండ్తో జరిగిన తొలి వన్డేలో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియా తరఫున అంతర్జాతీయ క్రికెట్లో 600 వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు. ఓవరాల్గా ఈ ఘనత సాధించిన ఐదో భారత బౌలర్ జడేజా. జడ్డూ 80 టెస్టు మ్యాచుల్లో 323 వికెట్లు, వన్డేల్లో 233 వికెట్లు, 72టీ20 మ్యాచ్లో 54 వికెట్లు తీశాడు. టీమిండియా వెటరన్ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 401 మ్యాచుల్లో 953 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత రవిచంద్రన్ అశ్విన్ 287 మ్యాచుల్లో 765, ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ 365 మ్యాచుల్లో 707 వికెట్లు పడగొట్టాడు. కపిల్ దేవ్ 356 మ్యాచుల్లో 687 వికెట్లు తీశారు. జడేజా 600 వికెట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. జహీర్ ఖాన్ (597), జవగల్ శ్రీనాథ్ (551), మహ్మద్ షమీ (452) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

## తెలుగు వాళ్ల కోసం పేరు మార్చుకున్న కేన్..!




కేన్ విలియమ్ సన్.. న్యూజిలాండ్ జట్టులో అత్యంత విశ్వసనీయ బ్యాటర్లలో ఒకరు. ఈ న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కి ఆ దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉంది. ముఖ్యంగా కేన్ విలియమ్ సన్ కి భారత్ లో చాలామంది ఫ్యాన్స్ ఉన్నారు. ఇతడిని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తేస్తారు. ఏదైనా మ్యాచ్ లో ఓటమి ఎదురైనా చెరిగిపోని చిరునవ్వుతో కనిపించే కేన్ విలియమ్ సన్ ని సూపర్ హీరోగా అభివర్ణిస్తారు అభిమానులు. ముఖ్యంగా తెలుగు క్రీడాభిమానులకు ఎవ్వరూ అంత ఈజీగా నచ్చరు. కానీ ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. అలా తెలుగు క్రీడాభిమానుల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ ముందు వరుసలో ఉంటారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టఐపీఎల్ఈ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన ఈ ఇద్దరు.. తెలుగు క్రీడాభిమానులకు ఎంతగానో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్మెంట్ తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్ హైదరాబాద్ జట్టుకి దూరం కాగా.. ఫామ్ కోల్పోయిన కేన్ విలియమ్ సన్ ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.

దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలో కేన్ విలియమ్స్ ని కొనడానికి ఏ జట్టు మేనేజ్మెంట్ ముందుకు రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. అటు ఐపిఎల్ 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్, జానీ బెయిర్ స్టో కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరారు. కానీ ప్రస్తుతం సౌత్ ఆఫ్రికా 2025 సీజన్ లో తన అద్భుత ప్రదర్శనను కనబరుచుతూ దక్షిణాఫ్రికా ప్రేక్షకుల హృదయాల్లో మాత్రమే కాకుండా ప్రపంచ క్రికెట్ అభిమానులలో మంచి స్థానాన్ని సంపాదించుకున్నాడు విలియమ్ సన్.సౌత్ ఆఫ్రికా 20 లీగ్ లో డర్బన్ సూపర్ జెయింట్స్ జట్టు తరపున ఆడుతున్న విలియమ్ సన్ ని తాజాగా ఆ జట్టు సభ్యుడు అయిన హెన్రిచ్ క్లాసెన్ ఇంటర్వ్యూ చేశాడు. ఈ సందర్భంగా క్లాసెన్.. విలియమ్ సన్ కి ఓ ఆసక్తికరమైన ప్రశ్న వేశాడు. నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి..? అని కేన్ విలియమ్ సన్ ని ప్రశ్నించాడు క్లాసెన్. దీనికి కేన్ విలియమ్ సన్ సమాధానమిస్తూ.. " నేను ఇండియాలో ఐపీఎల్ ఆడే సందర్భంలో అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవారు. అప్పుడు నాకు దానికి అర్థం ఏమిటో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది.కానీ ఓ ప్లేయర్ అని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు చాలా బాగా నచ్చింది. నాకు ఇష్టమైన ముద్దు పేరు అదే" అని తెలిపాడు కేన్ విలియమ్ సన్. దీంతో ఈ వీడియోని సన్ రైజర్స్ అభిమానులు వైరల్ చేస్తున్నారు. 2025 మెగా వేలంలో కేన్ విలియమ్సన్ అమ్ముడు పోలేదు. ఐపీఎల్ లో అతని సేవలు ఉపయోగించుకున్న జట్లు ఇప్పుడు అతడిని గాలికి వదిలేసాయి. కేన్ విలియంసన్ కెప్టెన్సీలో సన్రైజర్స్ హైదరాబాద్ రన్నరప్ గా నిలిచింది. అయితే సన్రైజర్స్ విడుదల చేయడంతో గత రెండు సీజన్లుగా గుజరాత్ తరపున ఆడాడు.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్- ఆల్ రౌండర్ గుడ్ బై




ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్లో ఆతిథ్య దేశం పాకిస్తాన్ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి

గ్రూప్–ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ముమ్మరంగా కసరత్తు కొనసాగిస్తోన్నాయి. ఈ పరిస్థితుల మధ్య టైటిల్ హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియాకు బిగ్ షాక్ తగిలింది. ఆల్ రౌండర్ మార్కస్ స్టొయినిస్ రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల నుంచి వైదొలిగాడు. వన్డే ఇంటర్నేషనల్స్ నుంచి తప్పుకొంటోన్నాడు. ఈ రిటైర్మెంట్ తక్షణమే అమలులోకి వస్తుందని కూడా వెల్లడించాడు. దీనికి సంబంధించిన సమాచారాన్ని తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్ఫామ్పై పోస్ట్ చేశాడు. ఆస్ట్రేలియా తరఫున వన్డే క్రికెట్ ఆడటం ఒక అద్భుతమైన ప్రయాణంగా అభివర్ణించాడు. గ్రీన్ జెర్సీ ధరించిన ప్రతి నిమిషం కూడా తనకు చిరస్మరణీయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించాడు.

ఆ అవకాశం కల్పించిన క్రికెట్ ఆస్ట్రేలియాకు మార్కస్ స్టొయినిస్ కృతజ్ఞతలు తెలిపాడు. రిటైర్మెంట్ అనేది అంత సులువుగా తీసుకున్న నిర్ణయం కాదని వ్యాఖ్యనించాడు. వన్డేల నుండి వైదొలిగి తన కెరీర్పై పూర్తిగా దృష్టి పెట్టడానికి ఇదే సరైన సమయం అని భావిస్తున్నట్లు చెప్పాడు. హెడ్ కోచ్ ఆండ్రూ మెక్డొనాల్డ్తో తనకు ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నాడు. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్కు ఇప్పటికే కేప్టెన్ పాట్ కమ్మిన్స్ దూరం అయ్యే అవకాశం ఉంది. గాయం కారణంగా అతను ట్రోఫీ ఆడకపోవచ్చు. అదే జరిగితే- డాషింగ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ లేదా టాప్ ఆర్డర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్లల్లో ఒకరికి కేప్టెన్సీ క్యాప్ దక్కవచ్చనే అంచనాలు ఉన్నాయి. కాలి మడమ గాయంతో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఆస్ట్రేలియా గడ్డపై భారత్తో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ నుంచీ అతను ఇబ్బంది పడుతోన్నాడు. ఆ ట్రోఫీ తరువాత మరే సిరీస్కు అందుబాటులో లేడు. రెండో బిడ్డ జన్మించిన కారణంగా శ్రీలంకతో సిరీస్ నుంచీ తప్పుకొన్నాడు కమ్మిన్స్. తొలి రెండు వన్డేలకూ స్కిప్ అయ్యాడు.

అదే సమయంలో మడమ నొప్పి తిరగబెట్టిన నేపథ్యంలో సిరీస్ మొత్తానికీ దూరం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నెల 19 వ తేదీ నుంచి ఆరంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడకపోవచ్చని ఆస్ట్రేలియా హెడ్ కోచ్ ఆండ్రూ మెక్డొనాల్డ్ తెలిపారు. ప్రస్తుతం అతను మెడికల్ టీమ్ పర్యవేక్షణలో ఉన్నాడని, ఇంకో రెండు రోజుల్లో స్పష్టత రావొచ్చని చెప్పారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే ఆస్ట్రేలియా జట్టులో- పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఎంపికయ్యారు. ఇప్పుడు స్టొయినిస్ స్థానంలో మరో కొత్త ముఖాన్ని తీసుకోవాల్సి వచ్చింది క్రికెట్ ఆస్ట్రేలియాకు.

# ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. టీమిండియా ఘన విజయం

నాగ్పూర్ వేదికగా ఇంగ్లండ్తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మిడిలార్డర్ బ్యాటర్లు శుభ్మన్ గిల్ (87), శ్రేయస్ అయ్యర్ (59), అక్షర్ పటేల్ (52) అర్ధ సెంచరీలు సాధించి టీమిండియాను గెలిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో మహమూద్, రషీద్కు చెరో 2 వికెట్లు, ఆర్చర్, బెతెల్కు తలో వికెట్ తీసారు. ఈ గెలుపుతో భారత్ మూడు మ్యాచ్ల సిరీస్లో 1–0 ఆధిక్యంలోకి వెళ్లింది.

**రెండో ఇన్నింగ్స్లో..**

జోస్ బట్లర్ (52), జాకబ్ బెథెల్ (51) అర్ధ సెంచరీలతో పోరాడినప్పటికీ, భారత్ మరోసారి తమ బౌలింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఇంగ్లాండ్ స్కోరును కట్టడి చేసింది. కెప్టెన్ బట్లర్ ముందుగా బ్యాటింగ్కు దిగిన తర్వాత ఇంగ్లాండ్కు మంచి ఆరంభం లభించింది. కానీ వారు మిడిల్ ఓవర్లలో వెనుదిరిగి చిన్న స్కోరుకే ఆలౌట్ అయ్యారు. రెండో ఇన్నింగ్స్లో మంచు కురిసే అవకాశం ఉంది. మంచి పేస్, బౌన్స్ ఉన్న పిచ్పై బౌలింగ్ చేయడం కొంచెం కష్టంగా ఉంటుంది. కాబట్టి భారత ఆటగాళ్లు తమ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నారు.

**ఆరంభంలోనే తడబడిన భారత్..**

ఈ క్రమంలోనే భారత్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ మొదట క్రీజులోకి వచ్చారు. 22 బంతుల్లో 15 పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ ఔట్ అయ్యాడు. ఆ తర్వాత శుభ్మాన్ గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్కు వచ్చాడు. ఇదే సమయంలో రోహిత్ శర్మ కూడా 7 బంతుల్లో రెండు రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీంతో నాలుగో ఆటగాడిగా శ్రేయర్ క్రీజులోకి వచ్చాడు. ప్రస్తుతం శుభ్మాన్ గిల్, శ్రేయస్ ఉండగా భారత్ స్కోర్ 7 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేశారు.

**విరాట్ మాత్రం..**

గత 40 ఏళ్లలో ఇంగ్లండ్ భారత్లో ఒక్క వన్డే సిరీస్ను కూడా గెలవలేదు. 2023 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి స్వదేశీ వన్డే సిరీస్ ఇది. ప్రపంచ కప్, ఇంగ్లండ్ సిరీస్ మధ్య, భారత్ శ్రీలంకతో వన్డే సిరీస్ ఆడింది.







గత ఏడాది ఆగస్టులో శ్రీలంక చేతిలో భారత్ 0–2 తేడాతో ఓటమి పాలైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చివరిసారిగా బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సమయంలో ఆస్ట్రేలియాలో భారత్ తరపున ఆడారు. ఇప్పుడు మళ్లీ తిరిగి వచ్చారు. కానీ కుడి మోకాలి సమస్య కారణంగా విరాట్ కోహ్లీ అందుబాటులో లేరు.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ జట్టు 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బట్లర్ (52బీ 67 బంతుల్లో 4ఐ4), బెతెల్ (51బీ 64 బంతుల్లో 3ఐ4, 1ఐ6 )అర్ధశతకంతో ఆకట్టుకున్నారు. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (43బీ 26 బంతుల్లో 5ఐ4బీ 3ఐ6) మెరుపు వేగంతో ఇన్నింగ్స్ ప్రారంభించినప్పటికీ.. సమన్వయ లోపంతో రనౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ డకెట్ (32బీ 29 బంతుల్లో 6ఐ4) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిగతా వారెవరూ పెద్దగా రాణించలేదు. అరంగేట్ర బౌలర్ హర్షిత్ రాణా తొలి మ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శన చేశాడు. కీలకమైన 3 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. జడేజా మూడు వికెట్లు తీయగా అక్షర్ పటేల్, మహ్మద్ షమీ, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ప్రారంభంలో టీమ్ ఇండియాను కాస్త భయపెట్టింది. ఓ వైపు సాల్ట్ వరుస ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతుండగా.. అతడికి డకెట్ చక్కని సహకారం అందించాడు. హర్షిత్ రాణా వేసిన ఆరో ఓవర్లో మూడు సిక్సులు, రెండు ఫోర్ల సాయంతో ఏకంగా 26 పరుగులు బాదేశారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని హార్దిక్ పాండ్య విడగొట్టాడు. ఎనిమిదో ఓవర్ చివరి బంతికి సాల్ట్ భారీ షాట్ ఆడగా.. బౌండరీ లైన్ వద్ద శ్రేయస్ అయ్యర్ అద్భుత ఫీల్డింగ్ చేశాడు. మూడో రన్ కోసం ప్రయత్నించిన సాల్ట్‌ను వద్దని డకెట్ వారించడంతో.. వెనక్కి వెళ్లే క్రమంలో సాల్ట్ రనౌటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లోనే డకెట్, హ్యారీ బ్రూక్ (0) వికెట్లను హర్షిత్‌రాణా పడగొట్టాడు. దీంతో ఇంగ్లండ్ వేగం అనూహ్యంగా తగ్గిపోయింది.

**బట్లర్, బెతెల్ అర్ధశతకాలు**

మిడిలార్డర్‌లో వచ్చిన బట్లర్, బెతెల్ క్రీజులో నిలదొక్కుకుంటూ ఆడారు. అనవసర పరుగుల కోసం ప్రయత్నించకుండా జాగ్రత్తపడ్డారు. ఒక్కో ఓవర్లో 2, 3 పరుగులు వస్తున్నా సహనంతో ఆడారు. ఈ జోడీని అక్షర్ పటేల్ విడగొట్టాడు. అర్ధశతకం పూర్తి చేసుకున్న బట్లర్ 33వ ఓవర్ చివరి బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించి.. స్లిప్‌లో ఉన్న హార్దిక్ పాండ్య చేతికి చిక్కిపోయాడు. అక్కడికి 10 ఓవర్ల వ్యవధిలో రవీంద్ర జడేజా బౌలింగ్‌లో బెతెల్ ఎల్బీగా వెనుదిరిగాడు. చివర్లో వచ్చిన జోఫ్రా ఆర్చర్ (21లిబీ 18 బంతుల్లో 3ఐ4, 1ఐ6) కాస్త దూకుడు ప్రదర్శించడంతో ఇంగ్లండ్ మంచి స్కోరే చేసింది.


సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
శుక్రవారం
7 ఫిబ్రవరి 2025


# ఓటీటీల రాజ్యం



ఓటీటీలు.. ఒకప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రాజ్యమేలుతున్నాయా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఓటీటీల నిర్వాహకులు పెట్టిన కండీషన్లకు సినిమాలు రిలీజ్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందా అంటే.. అలాంటి సీనే కనిపిస్తోంది. దీంతో ఇప్పుడు చిత్రసీమను ఓటీటీలు శాసిస్తున్నాయనే చెప్పాలి. ఒకప్పుడు ఇండస్ట్రీకి కల్పతరువుల్లా ఓటీటీలు ఉండేవి. భారీ స్థాయిలో సినిమాలు కొనుగోలు చేసేవి. పోటీపడి మరీ దక్కించుకుని స్ట్రీమింగ్ చేసేవి. కొన్ని మూవీల షూటింగ్ మొదలవ్వగానే డీల్స్ కుదుర్చుకుని.. అడ్వాన్సులు కూడా ఇచ్చేసేవి. దీంతో అనేక మంది టాలీవుడ్ కు చెందిన నిర్మాతలు.. ఓ రేంజ్ లో సినిమాలను రూపొందించేశారు. ఓటీటీల నమ్ముకుని ఎక్కువ సినిమాలు తీసేశారు. ఓటీటీ డీల్స్ ద్వారా పెద్ద మొత్తంలో లాభాలు కూడా అందుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం చేంజ్ అయిపోయింది. పెద్ద.. చిన్న తేడా లేకుండా అన్ని సినిమాలను ఒకే విధంగా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. వెంటనే కొనేందుకు ముందుకు రావడం లేదు. ఒకప్పుడు షూటింగ్ కు ముందు అడ్వాన్సులు ఇచ్చిన ఓటీటీలు.. ఇప్పుడు కంటెంట్ నచ్చితే గాని కొనుగోలు చేయడం లేదు. ఆడియన్స్ లో ఉన్న బజ్ బట్టి డిసైడ్ అవుతున్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్.. అన్నీ రివీల్ అయ్యాక అప్పుడు నిర్ణయించుకుంటున్నాయి. కొన్ని సార్లు సినిమాను చూసిన తర్వాత కొనుగోలు చేస్తున్నాయి. ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ అందుకు ముఖ్య కారణమేంటంటే.. ఓటీటీల దగ్గర కూడా మంచి కంటెంట్ ఉంటుంది. కాబట్టి మూవీ కంటెంట్ చూసి తీసుకుంటే డబ్బులు వృధా అవ్వవని ఆలోచిస్తున్నాయి. ఆ డబ్బులతో కొన్ని మూవీలు తీయొచ్చు కదా అని అనుకుంటున్నాయేమో. ఒకవేళ మూవీ కొనుగోలు చేసినా.. తాము చెప్పిన డేట్ కే రిలీజ్ చేయాలని చెబుతున్నాయి. రీసెంట్ గా కొన్ని సినిమాల విషయంలో అదే జరిగిందని ఇండస్ట్రీలో వినిపిస్తోంది. దీని బట్టి పరిస్థితి ఎలా మారిందో క్లియర్ గా తెలుస్తోంది. దీంతో ఓటీటీలు ఉన్నాయి కదా సినిమాలు రూపొందించేస్తే నిర్మాతల సంగతి అంతే. ఇటీవల ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కూడా అలాంటి స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఓటీటీలను నమ్ముకొని మూవీలు చేసే రోజులు పోయాయని, బడ్జెట్ లో సగం ఓటీటీల నుంచే వచ్చేస్తుందని ధైర్యంగా సినిమాలు తీసి, ఇప్పుడు కొందరు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

# రాజాసాబ్ సంగతేంటి?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ది రాజా సాబ్. హార్రర్ కామెడీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను ముందుగా ఏప్రిల్ 10న రిలీజ్ చేయాలని మేకర్స్ భావించి రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేశారు. కానీ షూటింగ్ లేటవడం వల్ల సినిమా ఇప్పుడు చెప్పిన డేట్ కు రావడం కుదరనేది అందరికీ అర్థమైపోయింది. అయినా ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి క్లారిటీ లేకుండా రాజా సాబ్ టీమ్ ఫ్యాన్స్ ను కంగారు పెడుతుంది. వాయిదా తప్పదు కాబట్టి అదేదో చెప్పేసి కొత్త రిలీజ్ డేట్ ను త్వరగా అనౌన్స్ చేయమని ఫ్యాన్స్ నిర్మాణ సంస్థను కోరుతున్నారు. దీంతో నిర్మాతలు రాజా సాబ్ కోసం మంచి రిలీజ్ డేట్ ను వెతికే పనిలో పడినట్టు తెలుస్తోంది. పోటీ లేకుండా సోలో డేట్ అయితే బావుంటుందని భావిస్తున్నారు. పుష్ప2, కల్కి లాగా మంచి రిలీజ్ డేట్ కోసం వెతుకుతున్నారు. ఏప్రిల్ 10కి సినిమా రెడీ అవడం లేదంటే సమ్మర్ కు కూడా వచ్చే అవకాశాలు తక్కువే. దీంతో రాజా సాబ్ మేకర్స్ దసరా వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. కానీ ఇప్పటికే దసరా కానుకగా సెప్టెంబర్ 25న అఖండ2, సంబరాల ఏటిగట్టు సినిమాలు షెడ్యూల్ అయిపోయాయి. దసరాకు సెప్టెంబర్ 25కి పెద్ద గ్యాప్ కూడా లేదు. కేవలం వారం రోజులే. ఆ రెండు సినిమాల్లో ఏ సినిమాకు మంచి టాక్ వచ్చిన రాజా సాబ్ కు అనుకున్నన్ని థియేటర్లు దొరకవు. అంతేకాదు, అక్టోబర్ 2న కాంతార చాప్టర్1 రిలీజ్ కానుంది. వీటన్నింటినీ వద్దనుకుంటే ఇక నెక్స్ట్ దీపావళినే. కానీ ఆ సీజన్ ఎక్కువగా వర్కవుట్ అవదేమోనని ఆలోచిస్తున్నారట. పోనీ ఆగస్ట్ లో వద్దామంటే వార్2 వస్తుంది. వీటన్నింటినీ చూస్తుంటే రాజా సాబ్ రిలీజ్ డేట్ విషయంలో మేకర్స్ ఏదొక నిర్ణయాన్ని త్వరగా తీసుకుని అనౌన్స్ చేయడం వీలైనంత మంచిది.

# భారీ వార్ లొకేషన్ ఎక్కడంటే?

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో పాన్ ఇండియాలో 'కాంతార' కి ప్రీక్వెల్ గా 'కాంతార-2' తెరకె క్కుతోన్న సంగతి తె లిసిందే. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. షూటింగ్ మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ సన్నివేశాల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఓవైపు డైరెక్ట్ చేస్తూ మరోవైపు నటించడం అన్నది చిన్న విషయం కాదు. ఎంతో అనుభవం ఉంటే తప్ప సాధ్యం కానిది. 'కాంతార-2' కోసం ఇప్పుడలాగే శ్రమిస్తున్నాడు రిషబ్. ఓ యాక్షన్ సీక్వెన్స్ కోసం ఆఫ్ ది స్క్రీన్ లో రిషబ్ కఠోరమైన శిక్షణ సైతం తీసుకున్నాడు. ఒకేసారి కలరియపట్టు, గుర్రపుస్వారి, కత్తి యుద్ధంపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ప్రత్యేక ట్రైనర్ల ఆధ్వర్యంలో ఈ శిక్షణ ముగించాడు.



తాజాగా ఈ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణకు రిషబ్ సిద్దమ వుతున్నాడు. ఇది భారీ వార్ సీక్వెన్స్ అని తెలుస్తోంది. ఈ సన్నివేశ 500 మంది ఫైటర్లతో చిత్రీకరించడానికి రెడీ అవుతున్నారు. వీరంతా నైపుణ్యం గల ఫైటర్లు. అందరికీ యాక్షన్ కొరియోగ్రఫీలో అపార అనుభవం ఉంది. ఓభారీ లోకేషన్ లో ఈ వార్ సన్నివేశాన్ని తెరకెక్కించనున్నారు. అయితే ఆ లోకేషన్ వివరాలు ఇంకా బయటకు రాలేదు. 500 మందితో వార్ సన్నివేశం అంటే? బాహుబలి లో కాలకేయ- బాహుబలి బృందానికి మధ్య జరిగే భారీ వార్ సీన్ లాగే ఉంటుం దేమో ఈ సన్నివేశం. సినిమా మొత్తానికి ఈ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ప్రస్తుతం టీమ్ ఈ వార్ సీక్వెన్స్ చిత్రీకరణ కోసం సర్వం సిద్ధం చేస్తోంది. అవసరమైన ఆయుధాలు, భారీ ఎక్విప్ మెంట్స్ అన్నింటిని రెడీ చేస్తోంది. ఈ వార్ సీక్వెన్స్ పూర్తి చేస్తే సగ భాగం షూటింగ్ పూర్తయినట్లే అంటున్నారు. ఈ సినిమా రిలీజ్ తేదీని ఇప్పటికే ప్రకటించారు. అక్టోబర్ 2న విడుదల చేస్తున్నట్లు రివీల్ చేసారు.

# 3 BHK

## బ్యూటీఫుల్ ఫస్ట్ లుక్

సిద్దార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు- తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ టైటిల్ టీజర్ ని రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి3 %దీఎఖ% అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. సిద్దార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన



ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. "ఇది మన ఇంటి కథ ..ఈ ఇంట్లోనే చిన్న చిన్నగా చాలా కథలు వున్నాయి. ఇది మసాల డబ్బా కాదు.. అమ్మ గారి చిన్న బ్యాంక్. ఇది నాన్న గారి సెంటిమెంటు బీరువా' అంటూ సిద్దార్థ్ వాయిస్ తో మొదలైన టైటిల్ టీజర్ ఫీల్ గుడ్ మూమెంట్స్ తో చాలా క్యూరియాసిటీని పెంచింది. సిద్దార్థ్ కూల్ అండ్ చార్మ్ లుక్ తో ఆకట్టుకున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు ప్రజెన్స్ కూడా అలరించింది. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈసినిమా రూపొందుతొందని టీజర్ చూస్తే అర్థమౌతోంది.

# అందాల ప్రగ్యా



ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్దకాలం అయినా ప్రగ్యా జైస్వాల్ సాలిడ్ స్టార్‌డంను దక్కించుకోవడంలో మాత్రం సఫలం కాలేదు. కొన్ని సినిమాలు సక్సెస్ అయినా ఈమెకి మాత్రం ఆ క్రెడిట్ దక్కలేదు. అఖండ, డాకు మహారాజ్ సినిమాల్లో నటించి సక్సెస్ దక్కించుకున్నా ప్రగ్యా జైస్వాల్ వెంట వెంటనే ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు ఆఫర్ల కోసం ఈ అమ్మడు ఎదురు చూడాల్సి వస్తుంది. ఈ పదేళ్ల కాలంలో ఈ అమ్మడు చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి, కొన్ని హిట్ అయితే ఎక్కువ శాతం నిరాశ పరిచాయి. అయినా ఇండస్ట్రీలో కొనసాగడానికి కారణం అందం అనడంలో సందేహం లేదు. 'లైలా' ట్రైలర్ అదిరింది ప్రగ్యా జైస్వాల్ తన అందమైన ఫోటో షూట్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా మూడు మిలియన్ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రగ్యా జైస్వాల్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. ఇంతటి అందమైన ప్రగ్యా జైస్వాల్‌కి ఎందుకు వరుసగా ఆఫర్లు రావడం లేదు, ఎందుకు ఇప్పటి వరకు సరైన బ్రేక్ దక్కలేదు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు ప్రగ్యా తన అందంతో ఆఫర్లు దక్కించుకోవాల్సి వస్తుంది. నటన పరంగా కొన్ని సినిమాల్లో అవకాశం దక్కడంతో మెప్పించింది. అయినా నటిగా ఛాన్స్ దక్కడం లేదు. తాజాగా మరోసారి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అంటూ తన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ ఔట్ ఫిట్‌లో మెడలో ఆభరణాలు ఏమీ లేకుండా క్లీవేజ్ షో చేస్తూ చూపు తిప్పుకోనివ్వకుండా అందంగా ఉన్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఇలాంటి ఫోటోలను షేర్ చేయడంతో ఫిల్మ్ మేకర్స్ పిలిచి ఆఫర్లు ఇస్తున్నారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమాలు ఆకట్టుకోవడం లేదు, ఒక వేళ హిట్ అయినా ఈమెకు పెద్దగా గుర్తింపు రావడం లేదు. ముందు ముందు అయినా ప్రగ్యా జైస్వాల్‌కి హీరోయిన్‌గా మంచి ఆఫర్లు వస్తాయా అంటూ ఆమె ఫాలోవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాదిలో డాకు మహారాజ్‌తో మొదలు పెట్టింది.

# తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా చాంబర్ కీలక నిర్ణయాలు

తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేస కుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసి డెంట్ భరత్ భూషణ్ ఆధ్వ ర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాల కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ.. "తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరపున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరపు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్ గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు " అన్నారు.



# కోబలితో మరో విజయం అందుకున్న

## నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు నిర్మించిన కొబలి వెబ్ సిరీస్ ఈ నెల 4 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్ కు ఇంత మంచి రెస్పాన్స్ రావడం పట్ల నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు టిఎస్ఆర్ అనే బ్యానర్ ను స్థాపించి ఇంతకు ముందు



'తికమకతాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది.మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్ , మలయాళం , కన్నడ , బెంగాలీ , మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు. 'కోబలి' సిరీస్ లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్ లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్ లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్ లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ రివెంజ్ డ్రామాలోని ఇంటెన్స్ కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.